# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

ఆదిలాబాద్, హైదరాబాద్ శుక్రవారం 12 డిసెంబర్ 2025 సంపుటి: 16 సంచిక: 290 పేజీలు: 12 వెల: రూ.5 RNI No : TELTEL/2008/24799

ముహూర్తం: శ్రీ శుభకృతు నామ సంవత్సరం, శ్రావణమాసం - శుక్లపక్షం, తిథి : తదియ తె.4:17+వరకు, వర్జ్యం: రా.10:55 నుండి రా.12:38 వరకు, దుర్ముహూర్తం: సా.5:03 నుండి సా.5:54 వరకు, రాహుకాలం: సా.5:10 నుండి సా.6:46 వరకు, అమృత ఘడియలు: ఉ.11:43 నుండి మ.1.28 వరకు

Published from ADILABAD, RANGAREDDY (HYDERABAD), NIZAMABAD http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com


## ట్రంప్‌కు ప్రధాని మోడీ ఫోన్

### వాణిజ్య సంబంధాలపై చర్చించినట్లు సమాచారం

న్యూఢిల్లీ,డిసెంబర్11(ప్రజాజ్యోతి): అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌నకు భారత ప్రధాని మోదీ ఫోన్ చేశారు. ఇరు దేశాల మధ్య వాణిజ్య సంబంధాలపై ఇరువురు నేతలూ చర్చించినట్టు తెలుస్తోంది. రష్యా అధ్యక్షుడు పుతిన్ భారత పర్యటన తర్వాత.. ట్రంప్‌నకు మోదీ ఫోన్ చేయడంపై సర్వత్రా

మిగతా 2లో..

## ఫోన్ ట్యాపింగ్ కేసులో ప్రభాకర్ రావుకు షాక్

### సిట్ ఎదుట లొంగిపోవాలని సుప్రీం ఆదేశం

న్యూఢిల్లీ,డిసెంబర్11(ప్రజాజ్యోతి): ఫోన్ అక్రమ ట్యాపింగ్ కేసులో నిందితుడిగా ఉన్న మాజీ ఐపీఎస్ అధికారి ప్రభాకర్‌రావుకు సుప్రీంకోర్టులో ఎదురుదెబ్బ తగిలింది. ఆయన వెంటనే సిట్ ముందు లొంగిపోవాలని ఆదేశించింది. ఆయన దాఖలు చేసిన ముందస్తు బెయిల్ పిటిషన్‌పై విచారణ చేపట్టిన జస్టిస్

మిగతా 2లో..

# హస్తం జోరు

## తొలివిడతలో కాంగ్రెస్ హవా

### 90శాతం సర్పంచ్ స్థానాల్లో పాగా

### అత్యధిక సీట్లు గెల్చుకున్న కాంగ్రెస్ మద్దతుదారులు



హైదరాబాద్,డిసెంబర్11(ప్రజాజ్యోతి): స్థానిక ఎన్నికల తొలి విడతలో కాంగ్రెస్ సత్తా చాటింది. అనేక గ్రామాల్లో కాంగ్రెస్ అభ్యర్థులు విజయం సాదించారు. దాదాపు 90శాతం స్థానాల్లో విజయ ఢంకా ఎగురేశారు. తెలంగాణలో తొలి విడత పంచాయతీ ఎన్నికల కౌంటింగ్ పక్రియ కొనసాగుతుండగా, కాంగ్రెస్ బలపరిచిన అభ్యర్థులు అద్భుతమైన విజయాన్ని నమోదు చేసి తమ హవాను చాటారు. మొత్తం 4,231 సర్పంచ్ స్థానాలకు పోలింగ్ జరగ్గా, వెలువడుతున్న తొలి ఫలితాల్లో కాంగ్రెస్ స్పష్టమైన ఆధిక్యాన్ని ప్రదర్శించింది. ఇదిలా ఉండగా.. గురువారం సాయంత్రం సమయానికి వెలువడిన ఫలితాలు ఇలా ఉన్నాయి... కాంగ్రెస్: 1733, బీఆర్‌ఎస్ 721, బీజేపీ 133

మిగతా 2లో..

## ముగిసిన తొలివిడత పంచాయతీ పోలింగ్

- భారీగా తరలి వచ్చి ఓటేసిన గ్రామీణం
- తొలి విడతలో 84.28 పోలింగ్ నమోదు
- యాదాద్రి జిల్లాలో అత్యధికంగా 92.88 ఓటింగ్
- మూడుచోట్ల లాటరీలో సర్పంచ్ల ఎన్నిక
- బ్యాలెట్‌లో కనిపించని గుర్తు. ఎన్నిక నిలిపివేత
- షాద్‌నగర్‌లో టాస్ గెలిచిన సర్పంచ్
- లగచర్లలో బిఆర్ఎస్ మద్దతుదారుల గెలుపు



హైదరాబాద్,డిసెంబర్11(ప్రజాజ్యోతి): రాష్ట్రవ్యాప్తంగా తొలి విడుత ఎన్నికల పోలింగ్ ముగిసింది. బుధవారం ఉదయం 7 గంటలకు మొదలైన పోలింగ్.. మధ్యాహ్నం ఒంటిగంటతో పూర్తయ్యింది. పలుచోట్ల ఒంటిగంట వరకు క్యూలో ఉన్న ఓటర్లకు అధికారులు ఓటు వేసే అవకాశం కల్పించారు. మధ్యాహ్నం 2 గంటల నుంచి కౌంటింగ్ ప్రారంభం అయ్యింది.

మిగతా 2లో..



## తొలి విడతలో 90శాతంపైగా కాంగ్రెస్ సర్పంచ్‌లు

- ప్రజల మద్దతు అనూహ్యంగా ఉంది
- కాంగ్రెస్ ఘన విజయంపై టీపీసీసీ చీఫ్ హర్షం

హైదరాబాద్,డిసెంబర్11(ప్రజాజ్యోతి): రాష్ట్ర వ్యాప్తంగా సర్పంచి ఎన్నికల్లో కాంగ్రెస్ మద్దతుదారుల విజయం.. ప్రజల విశ్వాసానికి నిదర్శనమని తెలంగాణ పీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ అన్నారు.ప్రజాప్రభుత్వం పట్ల ప్రజలు మరోమారు విశ్వాసం ప్రకటించారని అన్నారు. ఇది తమకు ఎంతో స్ఫూర్తిని ఇచ్చిందని అన్నారు. ఇందుకు ప్రజలకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. పంచాయతీ ఎన్నికల తొలి విడతలో.. కాంగ్రెస్ మద్దతుదారులైన అభ్యర్థులు ఘన విజయం సాధించడంపై హర్షం వ్యక్తం చేశారు. స్థానిక ఎన్నికల్లో సామాజిక న్యాయం స్పష్టంగా

మిగతా 2లో..

## చైనా సరిహద్దు వెంట ఘోర రోడ్డు ప్రమాదం

- లోయలో పడ్డ ట్రక్కు..22మంది దుర్మరణం
- ఆలస్యంగా వెలుగు చూసిన ఘటన



న్యూఢిల్లీ,డిసెంబర్11(ప్రజాజ్యోతి): దేశంలో ప్రతిరోజు రోడ్డు ప్రమాదాలు ఆందోళన కలిగిస్తున్నాయి. తాజాగా అరుణాచల్‌ప్రదేశ్‌లో ఘోర రోడ్డు ప్రమాదం చోటు చేసుకుంది. ఇండో - చైనా సరిహద్దు వెంబడి ఉన్న

మిగతా 12లో..

## కృత్రిమమేధకు మైక్రోసాఫ్ట్ భారీ పెట్టుబడులు

### మైక్రోసాఫ్ట్ చైర్మెన్, సీఈవో సత్యా నాదెళ్ల వెల్లడి



బెంగుళూరు,డిసెంబర్11(ప్రజాజ్యోతి): భారత్‌లోని కృత్రిమమేధ వ్యవస్థకు తగిన రీతిలో మైక్రోసాఫ్ట్ సంస్థ భారీ పెట్టుబడులు పెడుతున్నట్లు మైక్రోసాఫ్ట్ చైర్మెన్, సీఈవో సత్యా నాదెళ్ల తెలిపారు. క్లోడ్ కంప్యూటింగ్ వ్యవస్థను కూడా మైక్రోసాఫ్ట్ మరింత పటిష్టం చేసేందుకు పనిచేస్తున్నట్లు చెప్పారు. మైక్రోసాఫ్ట్ చైర్మెన్, సీఈవో సత్యా నాదెళ్ల ఇవాళ బెంగుళూరులో జరిగిన కార్యక్రమంలో మాట్లాడారు.లక్షలాది మంది భారతీయులకు కృత్రిమ మేధపై శిక్షణ ఇవ్వనున్నట్లు తెలిపారు. భారత్‌లో పెట్టుబడి పెట్టడం ఉత్సాహాన్ని ఇస్తోందన్నారు.

మిగతా 12లో..

## కాంగ్రెస్ అగ్రనేతలతో సిఎం రేవంత్ భేటీ

### ఇటీవలి తెలంగాణ రైజింగ్ సమ్మిట్‌పై వివరణ

### మెస్సీ కార్యక్రమానికి రావాల్సిందిగా ఆహ్వానం

న్యూఢిల్లీ,డిసెంబర్11(ప్రజాజ్యోతి): 'మెస్సీ గోట్ ఇండియా టూర్' కార్యక్రమానికి కాంగ్రెస్ అగ్రనేతలు రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీలను ఆహ్వానించినట్టు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తెలిపారు. దిల్లీ పర్యటన ముగించుకొని హైదరాబాద్ బయలుదేరే ముందు పార్లమెంట్ ఆవరణలో సీఎం మీడియాతో మాట్లాడారు. ఈనెల 13న ప్రముఖ ఫుట్‌బాల్ క్రీడాకారుడు మెస్సీ హైదరాబాద్ వస్తున్నారు. ఒక ప్రముఖ సంస్థ ఏర్పాటు చేసిన కార్యక్రమంలో హాజరు అవుతున్నారు. ముఖ్యమంత్రిగా ఉన్నా కాబట్టి నన్ను కూడా ఒక అతిథిగా పిలిచారు. రాష్ట్ర ప్రభుత్వానికి ఈ కార్యక్రమానికి ఎలాంటి సంబంధం లేదు. ప్రముఖ క్రీడాకారుడు వస్తున్నారు కాబట్టి ప్రభుత్వం నుంచి

మిగతా 12లో..




## మీ పాత బ్యాంక్ అకౌంట్స్‌లో ఉన్న డబ్బుని మర్చిపోయారా?



మీ సొమ్మును తిరిగి పొందడానికి ఆర్‌బిఐ మీకు సహాయపడుతుంది.

మీ బ్యాంకులో ఉన్న (2 సంవత్సరాలకు పైగా మరియు 10 సంవత్సరాల వరకు నిష్క్రియంగా ఉన్న) ఉపయోగంలో లేని ఖాతాలలోని డబ్బు / క్లెయిమ్ చేయని డిపాజిట్లు (10 సంవత్సరాలకు పైగా) ఆర్‌బిఐ యొక్క డిఇఎ ఫండ్‌కి బదిలీ చేయబడుతుంది. మీరు లేదా మీ చట్టపరమైన వారసులు ఎప్పుడైనా దాన్ని క్లెయిమ్ చేసుకోవచ్చు.

### మీ డబ్బును క్లెయిమ్ చేసుకోవడానికి 3 సులభమైన విధానాలు

1. మీ రెగ్యులర్ బ్రాంచ్ కాకపోయినా, ఏదైనా మీ బ్యాంక్ బ్రాంచ్‌ని సంప్రదించండి.
2. కెవైసి పత్రాలతో (ఆధార్, పాస్‌పోర్ట్, ఓటరు ఐడి లేదా డ్రైవింగ్ లైసెన్స్) ఫారమ్‌ను సమర్పించండి.
3. ధృవీకరణ తర్వాత మీ డబ్బును వడ్డీతో సహా స్వీకరించండి.

### మీ క్లెయిమ్ చేయని డిపాజిట్లను కనుగొనడానికి

మీ బ్యాంక్ వెబ్‌సైట్‌లో వెతకండి లేదా ప్రస్తుతం 30 బ్యాంకులను కలిగి ఉన్న ఆర్‌బిఐ యొక్క UDGAM పోర్టల్ (https://udgam.rbi.org.in) లో చూడండి.

అక్టోబర్ నుండి డిసెంబర్ 2025 వరకు దేశవ్యాప్తంగా అన్ని జిల్లాల్లో నిర్వహించబడుతున్న అన్‌క్లెయిమ్డ్ ఆస్తులపై ప్రత్యేక శిబిరాలను సందర్శించండి.




మరిన్ని వివరాల కోసం, https://rbikehtahai.rbi.org.inని సందర్శించండి
అభిప్రాయం కోసం, rbikehtahai@rbi.org.inకు వ్రాయండి.
క్యూఆర్ కోడ్‌ని స్కాన్ చేయండి
అధికారిక వాట్సాప్ నం. 9999041935

ప్రజా హితార్థం జారీ చేయబడింది
भारतीय रिज़र्व बैंक
RESERVE BANK OF INDIA
www.rbi.org.in

# సంపాదకీయం

## ఎన్నికల సంస్కరణలపై చిత్తశుద్ధిలేని చర్చ !

పార్లమెంటులో ఎన్నికల సంస్కరణలపై చర్చ కాస్తా అసలు విషయాలను పక్కదారి పట్టించేలా ఉంది. అధికార బిజెపి లేదా ఎన్‌డిఎ కూడా పక్కాగా ఎన్నికల సంస్కరణల ప్రతిపాదనలు ప్రకటించడంలేదు. విపక్షనేత రాహుల్ కేవలం సర్‌ను వ్యతిరేకించడం మాత్రమే అలవాటు చేసుకున్నారు. ఇంటాబయటా ఆయన అదే పాట పాడుతున్నారు. రాజ్యాంగ పుస్తకాన్ని చేతిలో పట్టుకుని ఊరేగుతున్న రాహుల్‌కు రాజ్యాంగంలో ఏముందో తెలుసుకునే ప్రయత్నం చేయడం లేదు. ఎందుకంటే ఎన్నికల ప్రక్రియ విఫలం అవుతోంది. డబ్బున్న వారే ఎన్నికవుతున్నారు. ఒక్కరే పదేపదే చట్టసభల్లో ఉంటున్నారు. వీలయితే జీవితాంతం చట్టసభ సభ్యులుగా ఉంటున్నారు. ఇక దొంగ ఓట్లను చేర్పించి, ఓట్లను చోరీ చేస్తున్నారు. పదేపదే ఎన్నికల నిర్వహణతో దేశ ఖజానాపై భారం మోపుతున్నారు. ఒకేదేశం, ఒకే ఎన్నిక అంటున్న బిజెపి కూడా దీనిపై సమగ్ర విధానం ప్రకటించడం లేదు. ఎన్నికల సంస్కరణలపై చరచ అంటూ తమ అనుకూలంగా లేని విషయాలపై పార్లమెంటులో చర్చిస్తున్నారు. మన ఎన్నికల వ్యవస్థలో ఉన్న లోపాలను చర్చించాలి. ప్రధానంగా దేశానికి భారంగా మారిన పదేపదే ఎన్నికల నిర్వహణ విధానం మారాలి. అన్ని రాష్ట్రాల్లో ఒకే తడవలో ఎన్నికలు జరిగేలా చూడాలి. రాజకీయ పార్టీలు నిరంతరం ఎన్నికలు ఉండాలని కోరుకుంటున్నాయి. అలాగే తామే నిరంతరం ప్రజాప్రతినిధులుగా చట్టసభల్లో తిష్టవేయాలని చూసుకుం టున్నారు. ఇదే వీరి ఎన్నికల సంస్కరణగా ఉంది. దీనికోసమే అందరి ఆరాటంగా ఉంది. ఇందులో ఏ పార్టీ కూడా మినహాయింపు కాదు. ఎందుకంటే ప్రజాస్వామ్యం ముసుగులో నియంతలుగా మారుతున్నారు. అసలు అధికారాలే తక్కువగా ఉంటే సమస్య రాదు. చట్టసభలకు ఎన్నికైన సభ్యులకు అలవిమాలిన సౌకర్యాలను కూడా తగ్గించాలి. పెన్షన్లు తక్షణం ఎత్తేయాలి. 2026 జనాభా గణన ఆధారంగా పార్లమెంటరీ నియోజకవర్గాల పునర్విభజన జరగాల్సి ఉంది. ఒకే దేశం, ఒకేఎన్నిక అంటే పార్లమెంటు, రాష్ట్ర శాసనసభల కు ఒకేసారి ఎన్నికల నిర్వహణ జరగాలి. ఓటర్ జాబితాల ప్రత్యేక సమగ్ర సవరణ జరగాల్సిందే. అలాగే దొంగ ఓట్లు లేకుండా పక్కాగా ఓటరు కార్డు ఉండాలి. నిరంతరం ఓటరు జాబితాను సమీక్షించే అవకాశం రావాలి. ఎక్కడ నివాసం ఉంటే అక్కడే ఓటేసేలా చట్టబద్ధత ఉండాలి. నేతలు రెండు పర్యాయాలకు మించి పోటీ చేసే అవకాశం లేకుండా చూడాలి. ఈ క్రమంలో కేంద్ర ఎన్నికల సంఘం చేపట్టిన సర్ ప్రక్రియపై రాజీవ్ గాంధీ, మమతా బెనర్జీ, అఖిలేశ్ యాదవ్, లెఫ్ట్ పార్టీలు ఎందుకు అభ్యంతరం చెబుతున్నాయో చెప్పాలి. నిజమైన ఓటర్లే జాబితాలో ఉండాలనే దానిని ఎందుకు వ్యతిరేకిస్తున్నారో జాతికి తెలియ చేయాలి. ఒక దేశం, ఒక ఎన్నిక అనేది బీజేపీకి ప్రయోజనాలను సమకూరుస్తుందనే వాదనలో పసలేదు. పార్లమెంటు, రాష్ట్ర శాసనసభకు ఒకేసారి ఎన్నికలు జరపడం వల్ల అధికారంలో ఉన్న పార్టీకి పరిస్థితులు అనుకూలమవుతాయని చెబుతున్న మాటల్లో కూడా నిజం లేదు. ప్రజలు తక్కువ అంచనా వేయడం సరికాదు. ఓటుహక్కు నిరాకరణకు గురైనవారిలో ఎవరున్నా వారి పేర్లు బయటపెట్టి చూపగలగాలి. అలా చేయకుండా సర్ ప్రక్రియను వ్యతిరేకించడం సరికాదు. పార్లమెంటులో 'ఎన్నికల సంస్కరణల'పై చర్చ తలాతోకా లేకుండా సాగింది. ఎన్నికల సంస్కరణ అనేది ఓటర్లకు సంబంధించినది మాత్రమే కాదు. యావత్తు భారత జాతికి సంబంధించినది. ఇది పార్లమెంటులో ప్రస్తుతం ఉన్న ఎంపిల వ్యవహారం అస్సలు కానేకాదు. తమను అత్యున్నత చట్టసభకు తీసుకువచ్చి, తద్వారా అధికారాన్ని అప్పగించిన ఓటర్లు తమ ఓటు దుర్వినియోగం కాకుండా చూసుకోవాల్సి ఉంది. పటిష్టమైన ప్రజాస్వామ్య వ్యవస్థ కోసం నియమ నిబంధనలను మార్చాల్సిన ఆవశ్యకత విషయమై పార్లమెంటేరియన్లంతా చర్చించాలి. అత్యధిక ఓట్లు పొందిన అభ్యర్థి విజేత అవుతాడు. అలాంటి సమయంలో దొంగ ఓటర్లంతా ఓటేస్తే..తద్వారా ఎన్నికైన వారంతా ప్రజా ప్రతినిధులు ఎలా అవుతార్నదే ప్రశ్న. అలాగే ఎన్నికలలో ధనబలం, కండబలం ప్రభావాన్ని తగ్గించేందుకు తీసుకురావాల్సిన చట్టాల గురించీ ప్రధానంగా చర్చించాలి. ఎన్నికల సమగ్రత, నిష్పాక్షికత చాలా ముఖ్యం అన్న విషయం ఇక్కడ గుర్తించాలి. నిజానికి ఎన్నికల 'సంస్కరణల' గురించి కాకుండా ప్రస్తుత పాలకులు, విపక్షాలు కలసి తమకు అనుకూలంగా ఉండే విషయాలనే ప్రస్తావిస్తున్నారు. దానిపైనే చర్చిస్తున్నారు. ఎన్నికల వ్యవస్థలో ఉన్న లోపాల కారణంగా రాజకీయ నేతలు అనుసరిస్తున్న వికృతాలను నిరోధించేందుకు పార్లమెంటు చర్చించడం కూడా ముఖ్యం. ఎన్నికలలో అక్రమాలు భారత్‌కే పరిమితం కాలేదు. ఎన్నికల నిర్వహణ అమలు చేస్తున్న అన్ని దేశాల్లో ఈ జాడ్యం ఉంది. ఉన్న నియమాలను నిరంకుశ పాలకులు తమకు అనుకూలంగా మార్చుకోవడమనేది ఇప్పుడు ప్రపంచవ్యాప్తంగా కనిపిస్తున్నది. నియంతలు తమ ఇష్టారాజ్యంగా ఎన్నికల వ్యవస్థను భ్రష్టు పట్టిస్తూనే వస్తున్నారు. తమకు ప్రజల మద్దతు పూర్తిగా ఉన్నదని చూపడానికి దొంగ ఓట్లతో సాయం పొందుతున్నారు. రాజ్యాంగ సంస్థను తమకు అనుకూలంగా మార్చు కుంటున్నారు. ఎన్నికల నియమాలు పూర్తిగా తమకు అనుకూలంగా ఉండేలా చేస్తున్నారు. అందువల్ల మొదట నియమ నిబంధనలు మార్చాల్సి ఉంది. ప్రధానంగా ప్రజల భాగస్వామ్యం పెరగాలి. పేదలైన ప్రజలకు చట్టసభలో ప్రవేశించే అవకాశం రావాలి. అవసరమైతే ఇందుకు నిబంధనలు లేదా రిజర్వేషన్లు పెట్టాలి. చట్టసభల్లో నిరంతరం కొత్తవాళ్లు ఎన్నికలైతేనే అవినీతి, మోనోపలి తగ్గుతుంది. జాస్వామ్య వ్యవస్థను క్రమంగా నిరంకుశత్వం వైపు మళ్లించకుండా అడ్డుకోగలుగుతాం. ప్రజాస్వామ్య బద్ధంగా ఎన్నికైన నాయకులకు కాల పరిమితి ఉంటే అవినీతికి అంతగా ఆస్కారం ఉండదు. అందువల్ల ఎన్నికల సంస్కరణల ఆవశ్యకతను గుర్తించాలి. ప్రజాస్వామ్య వ్యవస్థను పటిష్టం చేయాలి. అంతేగాకుండా ఓటు వేయమన్నది బాధ్యత కూడా కావాలి. కావాలని ఓటేయని వారినిశిక్షించే పరిస్థితి కూడా ఉండాలి. ఇవన్నీ సాధ్యమైతేనే భారత ప్రజాస్వామ్యం మరింత బలపడగలదు.

# హస్తం జోరు

మొదటిపేజీ తరువాయి..

ఇతరులు 311 స్థానాల్లో గెలుపొందారు. 90 శాతం స్థానాల్లో కాంగ్రెస్ బలపర్చిన అభ్యర్థులు విజయం సాధించారు. కాంగ్రెస్ నాయకులు దీనిని ప్రజాపాలనకు ప్రజలు ఇచ్చిన ఆమోదంగా అభివర్ణించారు. పంచాయతీ ఎన్నికలలో భాగంగా తొలి విడత పోలింగ్ గురువారం ప్రశాంతంగా ముగిసింది. తొలి విడతలో 3,834 సర్పంచ్, 27,628 వార్డ్ మెంబర్ స్థానాలకు పోలింగ్ జరిగింది. సాధారణ ఎన్నికలతో పోల్చితే సర్పంచ్ ఎన్నికల్లో ఓటర్ల నుంచి భారీ స్పందన వచ్చింది. ఒక్కో జిల్లాల్లో రికార్డు స్థాయిలో పోలింగ్ జరిగినట్లు అధికారులు తెలిపారు. పోలింగ్ జరిగిన స్థానాలతో పాటు, ఎన్నికలు ఏకగ్రీవమైన ప్రాంతాల్లోనూ కాంగ్రెస్ బలపరిచిన అభ్యర్థులదే పైచేయిగా ఉంది. ముఖ్యంగా ఉమ్మడి నల్గొండ జిల్లాలో ఏకగ్రీవమైన 45 సర్పంచ్ స్థానాల్లో కాంగ్రెస్ ఏకంగా 32 స్థానాలను దక్కించుకుంది. నల్గొండ జిల్లాలో 17, సూర్యాపేట జిల్లాలో 5, యాదాద్రి జిల్లాలో 10 ఏకగ్రీవ స్థానాల్లో కాంగ్రెస్ బలపరిచిన అభ్యర్థులు విజయ డంకా మోగించారు. మొదటి విడతలో 3,834 గ్రామ పంచాయతీలకు పోలింగ్ జరగ్గా, కౌంటింగ్ పక్రియ మధ్యాహ్నం 2 గంటలకు ప్రారంభమైంది. బ్యాలెట్ పత్రాల లెక్కింపు మ్యాన్యువల్‌గా జరుగుతున్నందున, మేజర్ గ్రామ పంచాయతీల్లో ఫలితాలు వెల్లడికావడానికి కొంత ఆలస్యం అవుతోంది. ఎంత ఆలస్యమైనా ఈరోజే ఉప సర్పంచ్ ఎన్నికను కూడా పూర్తి చేయాలని ఎన్నికల కమిషన్ స్పష్టం చేసింది. ఈ ఎన్నికల్లో దాదాపు 79.15శాతం పోలింగ్ నమోదైంది. కౌంటింగ్ కేంద్రాల వద్ద ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా భారీ భద్రత ఏర్పాట్లు చేశారు. గెలుపొందిన అభ్యర్థులు విజయోత్సవాలు నిర్వహించకుండా పోలీసులు ఆదేశాలు జారీ చేశారు. మొదటి విడత పంచాయతీ ఎన్నికల పోలింగ్ దాదాపు ప్రశాంతంగా ముగిసింది.. క్యూ లైన్ లో ఉన్న వారికి ఓటు వేసే అవకాశం కల్పిస్తున్నారు అధికారులు.. పోలింగ్ కేంద్రం ఆవరణలో మధ్యాహ్నం 1 గంటలోపు ఉన్న వారికి టోకెన్లు జారీ చేసి ఓటు హక్కు వినియోగించుకునేలా అవకాశం కల్పించారు. పోలింగ్ ముగిసిన వెంటనే బ్యాలెట్ బ్యాక్స్ లను సీల్ చేశారు.. మధ్యాహ్నం 2 గంటలకు కౌంటింగ్ పక్రియ ప్రారంభం అయ్యింది. మొదట పోస్టల్ బ్యాలెట్స్ లెక్కింపు చేపట్టారు.. సర్పంచ్, వార్డు మెంబర్ల బ్యాలెట్ పత్రాలు వేరు చేసి, కట్టలు కట్టే పక్రియ కొనసాగించారు.. అత్యధికంగా యాదాద్రి జిల్లాలో 87.93 శాతం పోలింగ్. మెదక్ జిల్లాలో 86 శాతం పోలింగ్ నమోదు. వరంగల్ జిల్లాలో 81.2 శాతం పోలింగ్ నమోదు. ములుగు జిల్లాలో 73.57 శాతం, హన్మకొండలో 75.6 శాతం, జనగాంలో 71.96 శాతం పోలింగ్ నమోదు. సూర్యాపేట జిల్లాలో 87.77 శాతం పోలింగ్ నమోదు. నల్గొండ జిల్లాలో 81.63 శాతం పోలింగ్ నమోదు. నిర్మల్ జిల్లాలో 79.81 శాతం పోలింగ్ నమోదు. ఆదిలాబాద్‌లో 69.10 శాతం పోలింగ్ నమోదు అయ్యింది. మంచిర్యాల జిల్లాలో 77.34 శాతం పోలింగ్ నమోదు అయ్యింది. వరంగల్ జిల్లాలో 81.2? ఓటింగ్ నమోదు.. 1గంటకు పోలింగ్ కేంద్రాల ప్రధాన గేట్లకు తాళాలు.. పోలింగ్ బూత్ ల వద్ద బారులు తీరిన ఓటర్లు.. ఉమ్మడి వరంగల్ వ్యాప్తంగా మధ్యాహ్నం 1గంట వరకు 84.2 శాతం పోలింగ్ నమోదు.. 10 నుంచి 12 శాతం ఓటర్లు క్యూ లైనల్లోనే.. 1గంట వరకు పోలింగ్ కేంద్రానికి చేరుకున్న ఓటర్లకు ఓటు వేసేందుకు అవకాశం కల్పించారు.. భద్రాచలం, సారపాక మేజర్ పంచాయతీలో ఇంకా బారులు తీరిన ఓటర్లు.. గేట్లు వేసి లోపల ఉన్న వారికి ఓటింగ్‌కు అవకాశం ఇచ్చారు. ఖమ్మం జిల్లా మంచుకొండ పోలింగ్ కేంద్రాన్ని సందర్శించిన పోలీస్ కమిషనర్ సునీల్ దత్, ఏసీపీ రమణమూర్తిని పోలింగ్ ఎలా జరుగుతుందని అడిగి తెలుసుకున్నారు.

సిద్దిపేట జిల్లా ములుగు (మం) బహిలంపూర్ గ్రామంలో పోలీసులకు, గ్రామస్థుల మధ్య వాగ్వాదం.. జరిగింది. పోలింగ్ కేంద్రం వద్దకి గుంపులు గుంపులుగా రావొద్దన్న పోలీసులు.. ప్రశాంతంగా నడుస్తున్న పోలింగ్ సరళిని పోలీసులు చెడగొడుతున్నారని గ్రామస్థుల ఆగ్రహం. వ్యక్తం చేశారు.

పెద్దపల్లి జిల్లా మంథని మండలం తోటగోపాయ్యపల్లి గ్రామ మాజీ సర్పంచ్ మదరవేన పర్వతాలు యాదవ్ ను మంథని సీఐ రాజు ఇంటి లోపల నుంచి బయటకు ఈడ్చుకుంటూ వచ్చి లాఠీతో తీవ్రంగా దాడి చేసినట్లు గ్రామ ప్రజలు ఆరోపించారు. ఈ సందర్భంగా బాధితుడు పర్వతాలు యాదవ్ మాట్లాడుతూ తాను నిన్న రాత్రి మంథని నుంచి ఇంటికి వస్తుండగా లక్కేపూర్ గ్రామానికి చెందిన కొంతమంది తన ద్విచక్ర వాహనానికి అడ్డు వచ్చి నాతో గొడవ పడి దాడి చేశారని తెలిపారు. తొలి విడత గ్రామపంచాయతీ ఎన్నికల్లో రుద్రంగి మండల కేంద్రంలో ఓటు హక్కు వినియోగించుకున్న ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్.. ప్రజల స్పందన చూస్తే మొదటి విడత జరుగుతున్న ఎన్నికల్లో తమ పార్టీ బలపరిచిన అభ్యర్థులు గెలుస్తారన్న ధీమా.. రెండేళ్ల క్రితం అధికారంలోకి వచ్చిన తమ ప్రభుత్వం రేవంత్ రెడ్డి నాయకత్వంలో అన్ని రంగాల్లో అభివృద్ధి సాధిస్తున్నాం.. పదేళ్లపాటు పాలించిన బిఆర్‌ఎస్ ప్రభుత్వం రాష్టాన్ని అప్పుల కుప్పగా మార్చింది.. ఇటీవల జరిగిన గ్లోబల్ సమ్మిట్ పై హరీష్ రావు కేటీఆర్ తెలంగాణకు పేరు వస్తే ఎందుకు ఇంత కడుపు మంట.. తెలంగాణ సబ్బండ వర్గాలు అభివృద్ధి కోరుకుంటే, దుబాయ్ వాట్సప్ గ్రూపుల ద్వారా విష ప్రచారం చేయడం, ప్రజలకు తప్పుడు సమాచారం ఇవ్వడం సరైనది కాదన్నారు. శంషాబాద్‌లో బ్యాలెట్ పత్రాన్న చింపేసిన వ్యక్తిపై కేసు నమోదు అయ్యింది. శంషాబాద్ మండలం పెద్ద షాపూర్ పరిధిలోని బురుజు గడ్డ తండాలో పోలింగ్ కేంద్రంలో ఉదయం ఓటు వేసేందుకు వచ్చిన వ్యక్తి బ్యాలెట్ పత్రాన్ని చించి వేశారు. ఈ ఘటనలో ఎలక్షన్ అధికారులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు సదరు వ్యక్తిని అదుపులోకి తీసుకున్న పోలీసులు కేసు నమోదు చేశారు. రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ నియోజకవర్గం ఫరూక్ నగర్ మండలం లింగారెడ్డి గూడ గ్రామంలో ఎన్నికల సరళిని రంగారెడ్డి జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డి పరిశీలించారు. ప్రజలు ప్రతి ఒక్కరూ ప్రశాంత వాతావరణం లో తమ ఓటు హక్కుని వినియోగించుకోవాలని అన్నారు. ఐఐటీ గౌహతిలో థర్డ్ ఇయర్ చదువుతున్న అశ్విత.. ఓటు వేయడానికి ఐఐటీ గౌహతి నుంచి కంది గ్రామానికి వచ్చి ఓటు వేసింది. తొలి విడత పంచాయతీ ఎన్నికలు వేములవాడ నియోజకవర్గంలో ప్రశాంతంగా ప్రారంభమయ్యాయి. వేములవాడ అర్బన్ మండలం అనుపురంలో తన తల్లిని గెలిపించాలని ఓటర్లను వేడుకుంటున్న యువతి పలువురిని ఆకర్షిస్తుంది. మందకొడిగా ప్రారంభమైన పోలింగ్ ప్రస్తుతం ఊపందుకుంది. అనుపురం గ్రామంలో ఎస్సీ మహిళ స్థానానికి ముగ్గురి మధ్యలో తీవ్ర పోటీ ఉంది. ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించు కోవడానికి బారులు తీరారు. గజ్వేల్ మండలం అక్కారంలో ప్రలోభాల పర్వం.. కారులో తరలిస్తున్న రూ. 2.25 లక్షలు పట్టుకున్న పోలీసులు.. జగదేవ్ పూర్ సర్పంచ్ అభ్యర్థి డబ్బుగా పోలీసుల అనుమానం.. జనకం పెట్ గ్రామాంలో పోలింగ్ కేంద్రాన్ని పర్యవేక్షించిన కలెక్టర్ వినయ్ కృష్ణ రెడ్డి.. పోలింగ్ ప్రశాంతంగా జరుగుతుంది.. ఒంటి గంటగంటకు క్యూలైన్లో ఉన్న వారందరికీ ఓటు వేసే అవకాశం కల్పిస్తాం.. అన్నారు.

## ట్రంప్‌కు ప్రధాని మోడీ ఫోన్

మొదటిపేజీ తరువాయి..

ఆసక్తి రేపుతోంది. భారత్-అమెరికాల మధ్య వాణిజ్య సంబంధాలు, ప్రపంచ పరిణామాలపై ట్రంప్‌తో మోదీ మాట్లాడినట్టు సమాచారం. అలాగే ఇరుదేశాల వ్యూహాత్మక భాగస్వామ్యంపై కూడా ఇరు నేతలూ చర్చించినట్టు తెలుస్తోంది. వ్యాపారం, సాంకేతికత, రక్షణ, భద్రత రంగాల్లో సహకారంపై సంభాషణ జరిగినట్టు విశ్వసనీయ వర్గాలు వెల్లడించాయి. అయితే.. రష్యా అధ్యక్షుడు పుతిన్ భారత పర్యటన ముగిసిన రోజుల వ్యవధిలోనే మోదీ ట్రంప్‌తో ఫోన్ చేసి మాట్లాడటంపై సర్వత్రా చర్చనీయాంశమైంది.

## ఫోన్ ట్యాపింగ్ కేసులో ప్రభాకర్ రావుకు షాక్

మొదటిపేజీ తరువాయి..

బీవీ నాగరత్న, జస్టిస్ ఆర్.మహాదేవన్‌లతో కూడిన ధర్మాసనం.. శుక్రవారం ఉదయం 11 గంటలకు జూబ్లీహిల్స్ పీఎస్‌లో సిట్ అధికారి ఎదుట లొంగిపోవాలని ఆదేశించింది. కస్టోడియల్ దర్యాప్తునకు సిట్‌కు అనుమతిచ్చిన ధర్మాసనం.. ప్రభాకర్‌రావుకు భౌతికంగా ఎలాంటి హాని లేకుండా చూడాలని స్పష్టం చేసింది. పిటిషనర్‌కు మధ్యంతర రక్షణ కల్పిస్తూ విచారణకు సహకరించాలని కోర్టు చెప్పినా.. ఆయన దర్యాప్తునకు సహకరించడం లేదని రాష్ట్ర ప్రభుత్వం తరఫున హాజరైన సీనియర్ న్యాయవాది సిద్ధార్థ లూథ్రా ధర్మాసనం దృష్టికి తెచ్చారు. ఐక్లౌడ్ పాస్‌వర్డ్లను రీసెట్ చేసి అందులోని వివరాలను దర్యాప్తు అధికారులకు



చూపించాలని కోర్టు ఆయనకు చెప్పినప్పటికీ కేవలం రెండు పాస్‌వర్డ్లను మాత్రమే రీసెట్ చేశారని.. రీసెట్ చేసిన రెండు అకౌంట్లలోని సమాచారాన్ని ముందే డిలీట్ చేశారని చెప్పారు. జస్టిస్ బీవీ నాగరత్న స్పందిస్తూ.. 'కోర్టు పిటిషనర్‌కు మధ్యంతర రక్షణ కల్పించడం వల్ల దర్యాప్తునకు సహకరించట్లేదని రాష్ట్ర ప్రభుత్వం చెబుతోంది. దీనిపై మీరేమంటారు' అని ప్రభాకర్‌రావు తరఫున న్యాయవాది రంజిత్‌కుమార్‌ను ప్రశ్నించారు. పిటిషనర్ దర్యాప్తునకు సహకరిస్తున్న విషయాలను వివరిస్తూ అఫిడవిట్ దాఖలు చేసినట్లు ఆయన చెప్పారు. ఆ అఫిడవిట్‌ను మంగళవారం సాయంత్రం 4 గంటలకు దాఖలు చేయడంతో పరిశీలించలేదని రాష్ట్ర ప్రభుత్వ న్యాయవాది సిద్ధార్థ లూథ్రా బుధవారం జరిగిన విచారణ సందర్భంగా చెప్పారు. ఇరువైపులా వాదనల అనంతరం సిట్ అధికారి ఎదుట ప్రభాకర్‌రావు లొంగిపోవాలని ధర్మాసనం గురువారం ఆదేశాలు జారీ చేసింది.

# ముగిసిన తొలివిడత పంచాయతీ పోలింగ్

మొదటిపేజీ తరువాయి..

రాత్రి వరకు పోలింగ్ ఫలితాలు ప్రకటించి.. ఉప సర్పంచ్ ఎన్నికలను నిర్వహించనున్నారు. చెదురుమదురు ఘటనలు మినహా పోలింగ్ ప్రశాంతంగా సాగింది. కలెక్టర్లు, పోలీస్ ఉన్నతాధికారులు పోలింగ్‌ను పర్యవేక్షించారు. తొలి విడుతలో 4,236 సర్పంచ్ స్థానాలకు నోటిఫికేషన్ విడుదల కాగా.. ఇందులో 396 సర్పంచ్ స్థానాలు, 9,633 వార్డు స్థానాలు చేస్తుండగా.. 12, 960 మంది అభ్యర్థులు బరిలో నిలిచారు. అలాగే, ఒక గ్రామ పంచాయతీ, పది వార్డుల్లో ఎన్నికలను నిలిపివేసినట్లు ఎన్నికల సంఘం తెలిపింది. 56,19,430 మంది ఓటుహక్కు వినియోగించుకోనున్నారు. ఇందులో పురుషులు 27,41,070, మహిళలు 28,78,159, ఇతరులు 201 మంది ఉన్నారు. మూడు విడుతల్లో జరుగనున్న పంచాయతీ ఎన్నికల కోసం 93,905 మంది



ఏకగ్రీవమయ్యాయి. మిగతా 3,834 సర్పంచ్ స్థానాలకు పోలింగ్ నిర్వహించారు. 12,960 మంది అభ్యర్థులు బరిలో ఉన్నారు. మూడు విడుతల్లో జరుగనున్న పంచాయతీ ఎన్నికల కోసం 93,905 మంది సిబ్బందిని నియమించినట్టు ఎస్‌ఈసీ కమిషనర్ పేర్కొన్నారు. మూడు విడుతల్లో జరుగనున్న పంచాయతీ ఎన్నికల కోసం 93,905 మంది సిబ్బందిని నియమించినట్టు ఎన్నికల అధికారులు తెలిపారు. 3,591 మంది రిటర్నింగ్ అధికారులను, 2,489 మంది మైక్రో అబ్జర్వర్లను నియమించినట్లు చెప్పారు. వెబ్‌కాస్టింగ్ ద్వారా 3,461 పోలింగ్ కేంద్రాలను.. 45,086 బ్యాలెట్ బాక్సులను వినియోగిస్తున్నట్లు చెప్పారు. ఇకపోతే పెద్ద సంఖ్యలో ఓటర్లు క్యూలలో బారులు తీరి తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. తొలి విడుతలో 4,236 సర్పంచ్ స్థానాలకు నోటిఫికేషన్ విడుదల కాగా.. ఇందులో 396 సర్పంచ్ స్థానాలు, 9,633 వార్డు స్థానాలు ఏకగ్రీవమయ్యాయి. ఇక మిగతా 3,834 సర్పంచ్ స్థానాలకు పోటీ సిబ్బందిని నియమించినట్టు ఎస్‌ఈసీ కమిషనర్ పేర్కొన్నారు. 3,591 మంది రిటర్నింగ్ అధికారుల ను, 2,489 మంది మైక్రో అబ్జర్వర్లను నియమించినట్టు చెప్పారు. వెబ్‌కాస్టింగ్ ద్వారా 3,461 పోలింగ్ కేంద్రాలను పరిశీలించనున్నట్లు చెప్పారు. 45,086 బ్యాలెట్ బాక్సులను వినియోగించిట్టు చెప్పారు. 45,15,141 మంది తమ ఓటు హక్కు వినియోగించుకున్నారు. ఫలితంగా మొదటి దఫా ఎలక్షన్లలో 84.28 పోలింగ్ నమోదైంది. యాదాద్రి జిల్లాలో అత్యధికంగా 92.88 ఓటింగ్ నమోదైంది. భద్రాద్దరి జల్లా కొత్తగూడెంలో అత్యల్పంగా 71.79 శాతం ఓటింగ్ రిజిష్టరైంది. ఆశ్చర్యంగా.. తొలి విడతలో మూడు సర్పంచి స్థానాలు లాటరీ ద్వారా తేలాయి. యాదాద్రి జిల్లా లక్ష్మక్కపల్లిలో కాంగ్రెస్, బీఆర్‌ఎస్ మద్దతిచ్చిన అభ్యర్థులకు 148 ఓట్లు వచ్చాయి. దాంతో, విజేతను తేల్చడం కోసం అధికారులు లాటరీ తీశారు. లాటరీలో బీఆర్‌ఎస్ అభ్యర్థి ఇంద్ల రాజయ్య సర్పంచ్‌గా ఎంపికయ్యారు. మెదక్ జిల్లా టేక్మాల్ మండలం సూరంపల్లిలోనూ లాటరీ తప్పలేదు. కాంగ్రెస్, బీఆర్‌ఎస్ అభ్యర్థులకు సమానంగా 276 ఓట్లు వచ్చాయి. లాటరీ తీయగా బీఆర్‌ఎస్ బలపరిచిన మైలారం పోచయ్య సర్పంచ్ అయ్యారు. రంగారెడ్డి జిల్లా కొందుర్గ్ మండలం చిన్న ఎల్క చెర్లలో బీఆర్‌ఎస్, కాంగ్రెస్ అభ్యర్థులకు 212 ఓట్లు వచ్చాయి. రీకౌంటింగ్ లోనూ ఇద్దరికీ సమాన ఓట్లు రావడంతో అధికారులు.. టాస్ వేశారు. టాస్‌లో.. కాంగ్రెస్ అభ్యర్తి మరాఠి రాజ్‌కుమార్‌ను అదృష్టం వరించింది. ఇక రేగోడ్ మండలం కొండాపూర్‌లో ఒక్క ఓటు తేడాతో కాంగ్రెస్ అభ్యర్థి బేగరి పాండరి గెలుపొందారు. వెల్దండలో ఓ వార్డులో ఓటింగ్ నిలిచిపోయింది. మండలం కుప్పగండ్ల గ్రామ పంచాయతీలోని పదో వార్డులో అభ్యర్థికి గుర్తు కేటాయించ లేదు. వార్డు సభ్యుడి ఎన్నికకు ముగ్గురు అభ్యర్థులు పోటీ చేశారు. అయితే, ఎన్నికల సంఘం తరఫున వచ్చిన బ్యాలెట్ పత్రాలత్లో యాదయ్య అనే అభ్యర్థికి కేటాయించిన గుర్తు కనిపించలేదు. దాంతో ఓటర్లంతా షాక్ అయ్యారు. ఒక అభ్యర్థికి గుర్తు కేటాయించపోవడంతో సదరు అభ్యర్థి ఎన్నికల అధికారులకు ఫిర్యాదు చేశారు. దాంతో పోలింగ్‌ను అధికారులు తాత్కాలికంగా నిలిపివేశారు. పలుచోట్ల ఒకటి రెండు ఓట్లతో గెలవడం, టాస్‌తో గెలవడం వంటి విచిత్రాలు జరిగాయి. . పోటీ చేసిన ఇద్దరు అభ్యర్థులకు సమానంగా ఓట్లు రావడంతో టాస్ వేసి సర్పంచ్ ఎవరన్నది డిసైడ్ చేయాల్సి వచింది. రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ నియోజకవర్గంలో ఇలాంటి ఘటనే చోటు చేసుకుంది. ఇందుకు సంబంధించి వివరాలిలా ఉన్నాయి.. షాద్ నగర్ నియోజకవర్గ పరిధిలోని కొందూరు మండలం చిన్న ఎలికిచర్ల చిన్న ఎలికిచర్ల గ్రామపంచాయతీ ఎన్నికల్లో పోటీ చేసిన ఇద్దరు అభ్యర్థులకు సమానంగా ఓట్లు పోల్ అవ్వడంతో టాస్ వేసి సర్పంచ్ ను నిర్ణయించారు ఎన్నికల అధికారులు. ఎలికిచర్ల గ్రామపంచాయితీ బరిలో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి మరాటి రాజు, అదే పార్టీకి చెందిన మరో అభ్యర్థి మరాటి రాము పోటీ చేశారు. ఇద్దరికీ 212 ఓట్లు వచ్చాయి. ఓట్లు సమానం రావడంతో అధికారులు రికౌంటింగ్ జరిపారు. ఓట్లు మళ్లీ సమానంగా ఉండడంతో ఈసారి అధికారులు టాస్ వేశారు. టాస్ ఎవరిని వరిస్తుందోనని ఇద్దరు అభ్యర్థులతో పాటు మొత్తం గ్రామం వేచి చూసింది. నరాలు తెగే ఉత్కంఠ మధ్య సాగిన ఈ ఎపిసోడ్ లో చివరకు టాస్ మరాఠీ రాజును వరించడంతో సర్పంచ్ అభ్యర్థిగా ప్రకటించారు. సీఎం సొంత నియోజకవర్గం కొడంగల్ లో భూమి కోసం పోరాటం చేసిన లగచర్ల బీఆర్‌ఎస్ కు జై కొట్టింది. అధికార పార్టీ ఎన్ని ప్రలోభాలు పెట్టిన అక్కడి గిరిజనులు తమకు ఆపదగా నిలిచిన బీఆర్‌ఎస్‌కు జేజేలు పలికారు. దుద్యాల మండలంలోని సత్తారుకుంట తండాలో మూడవత్ పూజ, రోటిబండ తండాలో రుక్కమ్మ బీఆర్‌ఎస్ మద్దతుతో విజయం సాధించారు. లగచర్ల, హకీంపేట గ్రామపంచాయతీల్లో కాంగ్రెస్ ఎదురీదుతుంది. సీఎం రేవంత్ రెడ్డి కొడంగల్ నియోజకవర్గం నుంచి ప్రాతినిధ్యం వహిస్తూ ఫార్మ క్లస్టర్‌కు బీజం వేసిన దానిపై లగచర్లలో పోరాటం జరిగింది. ఇక్కడి గ్రామ పంచాయతీ ఎన్నికల్లో వార్డు సభ్యుల స్థానాలను బీఆర్‌ఎస్ మద్దతుదారులే గెలుపొందారు. బీఆర్‌ఎస్‌కు గిరిజన తండాలు జై కొట్టాయి. ఇప్పటికే రెండు చోట్ల సర్పంచ్ స్థానాలను బీఆర్‌ఎస్ మద్దతుదారులు గెలుపొందగా మరో రెండుచోట్ల విజయం వైపు దూసుకెళు తున్నారు. కొడంగల్ మండలంలోని కాజా అహ్మద్‌పల్లిలో లో సర్పంచ్ అభ్యర్థిగా (కాంగ్రెస్)పోటీ చేసిన తెలుగు లక్ష్మి ఆత్మహత్యాయత్నం చేసుకోవడం సంచలనంగా మారింది.

## తొలి విడతలో 90శాతంపైగా కాంగ్రెస్ సర్పంచ్‌లు

మొదటిపేజీ తరువాయి..

కనిపించిందన్నారు. మొదటి విడత ఎన్నికల్లో 90 శాతం కంటే ఎక్కువ స్థానాల్లో కాంగ్రెస్ అనుబంధ అభ్యర్థులే గెలుపొందడం.. కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రజల నమ్మకానికి నిదర్శనమని పేర్కొన్నారు. ప్రజల ఆశయాలకు అద్దం పట్టే ఈ ఫలితాలు, ప్రభుత్వంపై వారి అపార నమ్మకాన్ని తిరిగి చాటుతున్నాయని టీపీసీసీ అధ్యక్షుడు విడుదల చేసిన ప్రకటనలో అభిప్రాయ పడ్డారు. పంచాయతీ ఎన్నికలను కాంగ్రెస్ అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకున్న నేపథ్యంలో, పార్టీ తరఫున ఎన్నికల పర్యవేక్షణలో కీలక పాత్ర పోషించినట్లు తెలిపారు. నిరంతరం మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, స్థానిక నాయకులను సమన్వయం చేస్తూ గ్రామ స్థాయి వరకు ప్రచార వ్యూహాలు రూపొందించి అమలు చేసిన విధానమే ఈ విజయానికి ప్రధాన కారణమన్నారు. గ్రామీణ స్థాయిలో పార్టీని బలోపేతం చేసే క్రమంలో, ప్రజలను నేరుగా కలిసే పద్ధతి కాంగ్రెస్‌కు మరింత అనుకూలంగా మారిందని అన్నారు. సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో రెండు సంవత్సరాల ప్రజాపాలన సంక్షేమం- అభివృద్ధి పథకాలతో ప్రజలకు చేరువైందని, ప్రజా పాలన పట్ల ప్రజల సంతృప్తి పంచాయతీ ఎన్నికల్లో స్పష్టంగా ప్రతిఫలించిందని మహేశ్‌గౌడ్ అన్నారు. సీఎం రేవంత్ రెడ్డి, మంత్రులు.. గ్రామస్థాయి సమస్యలను అర్థం చేసుకుని వాటి పరిష్కారానికి కట్టుబడి పనిచేయడం, గ్రామీణ ఓటర్లలో కాంగ్రెస్‌పై విశ్వాసం పెరిగేందుకు కారణమైందని పేర్కొన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా మైనారిటీలు, దళితులు, గిరిజనులు, మహిళలు, రైతులు, యువత విస్తృతంగా కాంగ్రెస్‌కు మద్దతు తెలపడం, గ్రామ పాలనా వ్యవస్థలో నూతన దిశకు సంకేతం అని వ్యాఖ్యానించారు. ఈ విజయం పార్టీకి మరింత బాధ్యతను పెంచిందని.. గ్రామీణ అభివృద్ధిని మరింత వేగవంతం చేయడానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని హామీ ఇచ్చారు. పంచాయతీ రాజ్ వ్యవస్థను బలోపేతం చేస్తూ ప్రతి గ్రామాన్ని అభివృద్ధి ప్రాధాన్యత కేంద్రంగా మార్చే దిశగా కాంగ్రెస్ ప్రభుత్వం ముందుకు సాగుతుందని తెలిపారు.

# ఖానాపూర్ పాత తాలూకాలో పగడ్బందీగా నిర్వహణ

- ప్రశాంతంగా ముగిసిన ఎన్నికలు - ఏఎస్పి ఉపేందర్ రెడ్డి
- అబ్జర్వర్ అయేషా నస్రత్ ఖానంల పర్యవేక్షణ - 80% పోలింగ్



**ఖానాపూర్ డిసెంబర్ 11 (ప్రజాజ్యోతి) :** మొదటి విడత గురువారం జరిగిన ఖానాపూర్ పాత తాలూకాలోని ఖానాపూర్ పెంబి దస్తురాబాద్ కడెం మండలాలలోని గ్రామాల్లో జరిగినఎన్నిక లను పగడ్బందీగా జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ డాక్టర్ జి జానకి షర్మిల ల ఆధ్వర్యంలో ఏఎస్‌పి దేశి రెడ్డి ఉపేంద్ర రెడ్డి ఎన్నికల జిల్లా అబ్జర్వర్ అయేషా నస్రత్ ఖానం పర్యవేక్షణలో పగడ్బందీగా ఎన్నికల పోలింగ్ జరిగింది ఉదయం 7 గంటల నుంచి ప్రారంభమైన ఎన్నికల ఓటింగ్లో ప్రజలు ఉత్సాహంగా పాల్గొని తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు 7 గంటల నుంచి 9 గంటల వరకు 23 శాతం 9 గంటల నుండి 11 గంటల వరకు 52.77%తో పాటు చివరి 11 నుండి 1:00 వరకు పోలింగ్ శాతం పెరిగి 79. 1 16 శాతానికి పెరిగింది ఎన్నికల పర్యవేక్షణ లో తమదైన శైలిలో ఏఎస్పి ఉపేంద్ర రెడ్డి అబ్జర్వర్అయేషా నస్రత్ ఖానం మారుమూల పో గ్రామంలో సైతం పర్యటించి ఎన్నికలమారుమూల పో గ్రామంలో సైతం పర్యటించి ఎన్నికల సరళిని సమీక్షించారు పెంబి మండలంలోని దొందరి అటవీ గ్రామాన్ని స్వయంగా సందర్శించిన ఆయేషాఖానం కడెం మండ లంలోని అటవి ప్రాంత గ్రామాలతో పాటు ఖానాపూర్ మండలం లోని సూర్జపూర్ గ్రామాన్ని ఎ ఎస్పీ ఉపేంద్ర సమీక్షించారు ఎన్నికలు శాంతియుతంగా జరిగేందుకు ఖానాపూర్ సర్కిల్ ఇన్స్పెక్టర్ సిహెచ్ అజయ్ కుమార్ తో పాటు సర్కిల్లోని ఎస్సైలు రాహుల్ గైక్వాడ్ హనుమాన్లు సాయికిరణ్ సాయికుమార్ లతో పాటు సిబ్బంది జిల్లాలోని ఇతర పోలింగ్ స్టేషన్లో వద్ద విధులు నిర్వహించిన పోలీసు సిబ్బందితో పాటు రెవెన్యూ శాఖ పంచాయత్ శాఖ అధికారులు పాల్గొని ప్రశాంతతకు కారకులయ్యారు.

# చలిని లెక్క చేయకుండా ఓటింగ్‌లో పాల్గొన్న ప్రజలు

- వృద్ధులు, అంగ వికలాంగుల సైతం ఉత్సాహంగా పాల్గొని ఓటు హక్కు వినియోగించుకున్నారు





**ఖానాపూర్ డిసెంబర్ 11( ప్రజాజ్యోతి) :** గురువారం జరిగిన సర్పంచ్ వార్డు సభ్యుల ఎన్నికలకు గాను వాతావరణం చల్లబడి అత్యంత చలి ఉన్నప్పటికీ ప్రజలు లెక్కచేయకుండా ఓటింగ్లో పాల్గొ నగా వృద్ధులు అంగవైకల్యా వికలాంగులు సైతం ఉత్సా హంగా తమ ఓటు హక్కును మొదటి విడత జరిగిన ఖానాపూర్ పాత తాలూకాలోని ఖానాపూర్ పెంబి దస్తురాబాద్ కడెం మండలాల్లోని గ్రామాల్లో వినియోగిం చుకున్నారు. వికలాంగులకు విల్చ ర్లతో పాటు వృద్ధులను పోలింగ్ కేంద్రం వరకు తీసుకెళ్లడానికి ఆటో లను ఏర్పాటు చేసి ఓటు హక్కు వినియోగించుకునే విధంగా ఎన్నికల అధికారులతో పాటు పోటీలో ఉన్న అభ్యర్థులు సైతం పోటీపడి వారికి సహకారం అందించడం గమనారం ఉదయం 7 గంటల నుంచి చలిలో ప్రారంభమైన ఓటింగ్ సరళి 9 గంటల వరకు మందకొడిగా నడవగా ఉదయం 10 గంటల నుంచి ఒంటిగంట వరకు ఆయా పోలింగ్ కేంద్రాల వద్ద ఓటర్లు బారులు తిరి మరి లైన్లో నిలబడి ఓటు హక్కును వినియోగించుకున్నారు కొన్ని గ్రామాల్లో ఒంటిగంట సమయం వరకు వరుసలో ఉన్నా ఓటర్లను సమయం వెచ్చించి ఓటింగ్ పూర్తి చేశారు ఏది ఏమైనా ప్రశాంతంగా పోలింగ్ ముగిసింది.

**ఉత్కంఠగా ఓట్ల లెక్కింపు అభ్యర్థుల ఆత్రుత :** ఒంటిగంట వరకు ముగిసిన పోలింగ్ అనంతరం సంబంధిత ఎన్నికల రిటర్నింగ్ అధికారులతో పాటు సిబ్బంది భోజనాలు చేసి కొన్నిచోట్ల 2 గంటల నుంచి కొన్నిచోట్ల 3 గంటల నుంచి ఓట్ల లెక్కింపును ప్రారంభించారు మొదట4 వార్డులకు సంబంధించిన సభ్యులను వరుసగా ఉంచుకొని గెలిచిన అభ్యర్థిని ప్రకటించి లోపలే ఉంచుకొని మిగతా ఓటమిపాలైన అభ్యర్థులు బయటకు పంపిస్తూ ఇలా వరుస క్రమంలో వార్డు సభ్యులు గెలుపు అనంతరం సర్పంచ్ ఓట్ల లెక్కింపును ప్రారంభించారు దీంతో పోటీలో నిలిచిన అభ్యర్థులతో పాటు వారికి మద్దతుగా ఉన్న పలు పార్టీలు ప్రజలు కుటుంబ సభ్యులు శ్రేయోభిలాషులు ఉత్కంఠతో ఎదురు చూశారు పోలింగ్ కేంద్రాల వద్ద ఎలాంటి అల్లర్లు జరగకుండా పోలీస్ శాఖ పగడ్బందీగా పోలీసులను మోహరించారు చిన్న గ్రామపంచాయ తీలో సర్పంచ్ సహా వార్డు సభ్యుల గెలుపులను సాయంత్రం 5వరకు వెలుపడగా వెయ్యికి పైగా ఉన్న పంచాయతీల్లో ఫలితాలు వెల్లడించడంలో సమయం రాత్రి వరకు పట్టింది.

# ఆదిల్‌పేట్ అభివృద్ధి దిశగా.. గుర్రం శ్రీనివాస్ గౌడ్ సేవలు చిరస్మరణీయం




**మందమర్రి టౌన్ డిసెంబర్ 11 ప్రజాజ్యోతి :** మంచిర్యాల జిల్లా మందమర్రి మండలానికి చెందిన ఆదిల్‌పేట్ గ్రామ అభివృద్ధి ప్రయాణం చెప్పుకోగానే గుర్తుకు వచ్చే పేరు గుర్రం శ్రీనివాస్ గౌడ్. రాజకీయాల్లో స్వచ్ఛతకు, సేవలంటే అంకితభావానికి ప్రతీకగా నిలిచిన ఆయన ప్రజల ఆశీర్వాదంతో రెండు దఫాలుగా ఎంపీటీసీగా గెలిచి, ఒకసారి మండలం ఎంపీపీగా తన సతీమణి గుర్రం మంగ కీలక బాధ్యతలు నిర్వర్తించారు.

**ఇండిపెండెంట్ ఎంపీటీసీగా విజయంతో ప్రారంభమైన సేవా యాత్ర :** 2006లో పార్టీ రాజకీయాలకు దూరంగా ఇండిపెండెంట్ అభ్యర్థిగా ఎంపీటీసీగా గెలవడం సాదారణ విషయం కాదు. ప్రజల నమ్మకం, తన పాత్రికేయ శైలిలో ఉన్న ప్రజాసేవ ధోరణి ఆయన్ను ఆ స్థాయికి చేర్చాయి. రాజకీయ పార్టీల మద్దతు లేకపోయినా అభివృద్ధి పై చూపిన తపన, గ్రామస్తులతో కలిసిమెలిసి పనిచేసే ధోరణి ఆయనకు ప్రజాదరణ తీసుకువచ్చింది.

**2019లో ఎంపీటీసీగా తన సతీమణి గుర్రం మంగ గెలవడం ప్రజానమ్మకానికి నిదర్శనం :** కాలం మారినా ప్రజల విశ్వాసం మారలేదు. 2019లో మరోసారి ఎంపీటీసీగా తన సతీమణి గుర్రం మంగ గెలవడం ఆయన సేవలపై ప్రజల నమ్మకం ఎంత బలంగా ఉందో రుజువైంది. గ్రామ సమస్యలను ప్రత్యక్షంగా పరిశీలించడం, ప్రజల వద్దే పరిష్కారాలు కనుగొనడం ఆయన పనితీరుకు ప్రత్యేకత.

**మందమర్రి మండలం ఎంపీపీగా గుర్రం మంగ ప్రజా సేవ :** ఎంపీపీగా పనిచేసిన కాలంలో మండలంలోని అనేక అభివృద్ధి పనులకు శ్రీనివాస్ గౌడ్ మార్గదర్శకుడయ్యారు. గ్రామీణ అభివృద్ధి నిధులను పారదర్శకంగా వినియోగించి విద్య, రహదారులు, త్రాగునీరు, పారిశుద్ధ్యం వంటి రంగాల్లో పురోగతికి కృషి చేశారు. ఆదిల్‌పేట్ గ్రామంలో చేసిన ప్రధాన అభివృద్ధి పనులు గ్రామ అంతర్గత రహదారి మరమ్మతులు, కొత్త రహదారుల ఏర్పాటు పంచాయతీ నీటి సౌకర్యాల విస్తరణ వీధి విద్యుత్ దీపాల ఏర్పాటు, పాడైన లైన్ల మార్పు సంక్షేమ పథకాల చేరవేత పాఠశాలల అభివృద్ధికి నిధుల సమీకరణ, మౌలిక వసతుల ఏర్పాటు సీసీ రోడ్లు, డ్రైనేజీ నిర్మాణం గ్రామంలోని సమాజ భవనాలు, శ్మశానం అభివృద్ధి సంఘ పరిష్కారాల్లో న్యాయంగా, వర్గాలన్నింటిని కలుపుకొని పనిచేసిన తీరు సర్పంచి బరిలో అధిక మెజార్టీతో గెలిపించాలన్న గ్రామస్థుల ఆకాంక్ష గ్రామ పునర్నిర్మాణంలో కీలక పాత్ర పోషించిన శ్రీనివాస్ గౌడ్ ను సర్పంచిగా చూడాలని ఆదిల్‌పేట్ ప్రజలు భారీ మెజార్టీతో గెలిపించాలని సంకల్పించారు. ఆయన పనితీరు, సేవాభావం, పారదర్శకత ఆయనకు గ్రామంలో అతి పెద్ద బలం.

**....సేవే లక్ష్యం - ప్రజలే శక్తి :** ఏ పదవిలో ఉన్నా ప్రజల సమస్యలే తనకు ప్రాధాన్యం అని ఎప్పుడూ చెబుతూ, "అభివృద్ధి కోసం పని చేసే మనిషిని ప్రజలు ఎప్పుడూ మరచిపోరు" అనే నమ్మకంతో ముందుకు సాగుతున్న నాయకుడు గుర్రం శ్రీనివాస్ గౌడ్, చేసిన సేవలు నిరంతరం గుర్తుండిపోయేలా ఉన్నాయి.

# సింగరేణి ఉద్యోగుల ఎన్నికల విధులను ఆన్ డ్యూటీ (ఓ.డి)గా పరిగణించాలి

- గుర్తింపు సంఘం ఏఐటియుసి శ్రీరాంపూర్ బ్రాంచ్ కార్యదర్శి ఎస్.కె బాజీ సైదా



**మంచిర్యాల, 11, డిసెంబర్, (ప్రజాజ్యోతి) :** స్థానిక్ ఎన్నికల సందర్భంగా సర్పంచ్ ఎన్నికల విధులలో పాల్గొంటున్న సింగరేణి ఉద్యోగుల ఎన్నికల విధులను ఆన్ డ్యూటీ (ఓ.డి)గా పరిగణించాలని గుర్తింపు సంఘం ఏఐటియుసి శ్రీరాంపూర్ బ్రాంచ్ కార్యదర్శి ఎస్.కె బాజీ సైదా డిమాండ్ చేశారు. ఈ అంశం పై గురువారం జనరల్ మేనేజర్ కార్యాలయం శ్రీరాంపూర్‌లో జనరల్ మేనేజర్ ఎం.శ్రీనివాస్‌కు గుర్తింపు సంఘం తరపున మెమోరాండం ఇచ్చారు. ఈ సందర్భంగా యన మాట్లాడుతూ, శ్రీరాంపూర్ ఏరియా నుండి ఎన్నికల విధులలో పాల్గొనే ఉద్యోగుల ఎన్నికల విధులను ఆన్ డ్యూటీ గా పరిగణించాలని అలాగే వారికి వచ్చే టి.ఏ, డిఏ చెల్లింపులపై యాజమాన్యానికి వినతిపత్రం ఇచ్చినట్లు తెలిపారు శ్రీరాంపూర్ ఏరియా జనరల్ మేనేజర్ కు స్థానిక సంస్థల ఎన్నికలు-2025లో విధులు నిర్వహించిన మినిస్టీరియల్ మరియు ఇతర ఉద్యోగుల సమస్యలపై సమగ్రమైన రిప్రెజెంటేషన్ సమర్పించడం జరిగిందని అన్నారు. డిసెంబర్ (10-11), (13--14), (16-17) మూడు దఫాలలో జరిగిన ఎన్నికల్లో సింగరేణి ఉద్యోగులు ఒక రోజు ట్రైనింగ్ , రెండు రోజుల ఎన్నికల విధులు నిర్వర్తించడం రాజ్యాంగపరమైన బాధ్యతగా ఎన్నికల విధులు ప్రాముఖ్యమైనవే అయినప్పటికీ, ఈ విధులను యాజమాన్యం "స్పెషల్ ఎలక్షన్ లీవ్ - కోడ్ 8021"గా పరిగణించడం వల్ల ఉద్యోగులు ఆర్థికంగా మరియు ప్రమోషన్ పరంగా నష్టపోతున్నారన్నారు. గత అసెంబ్లీ ఎన్నికలు (2023) మరియు పార్లమెంట్ ఎన్నికలు (2024) సమయంలో కూడా ఇలాంటి సమస్యలు ఎదురయ్యాయిన్నారు .ఉద్యోగులకు జరిగిన నష్టాలను వివరిన్ చారు .ఆనువల్ మస్టర్ నష్టం - విధులు ఫిజికల్ అటెండెన్స్‌గా పరిగణించబడలేదు,ప్లే డే అల్లోవన్స్ నష్టం - ఆదివారాల్లో పనిచేసినా అలవెన్స్ రాలేదు, ఎర్నేడ్ లీవుల లెక్కింపులో నష్టం - ఎన్నికల విధులు ఈ.ఎల్ లెక్కల్లో చేరలేదు. ప్రాఫిట్ షేర్ ఇన్సెంటివ్ నష్టం -ఈ కాలం లెక్కలోకి తీసుకోలేదు. కెరీర్ ప్రోగ్రేషన్ నష్టం - మస్టర్ లెక్కలు తగ్గిపోవడం వల్ల అంతర్గత పరీక్షల్లో ఇంటర్నల్ అబ్యార్తులకు మార్కులు కోల్పోయి, ప్రమోషన్ అవకాశాలు జూనియర్‌లకు వెళ్లిపోయాయని తెలిపారు. ఈ అన్యాయాలు పునరావృతం కాకుండా ఉండేందుకు క్రింది చర్యలు తీసుకోవాలని తాము యాజమాన్యాన్ని మనవి చేసుకుంటు న్నారు. ఈ సందర్భంగా ప్రధాన డిమాండ్లను వివరించారు. ఎన్నికల విధులను ఆన్ డ్యూటీగా పరిగణించాలని, స్పెషల్ ఎలక్షన్ లీవ్ (8021) బదులుగా ఓ.డిగా లెక్కిస్తే ఉద్యోగుల ఆర్థిక ప్రయో జనాలు ఇన్సెంటివ్‌లు, అటెండెన్స్, అంతర్గత పరీక్షల మార్కులు సురక్షిత మవుతాయన్నారు టి.ఎ,డి.ఎ. చెల్లింపులు తక్షణం చేయా లని, ఉద్యోగులు ట్రైనింగ్ సెంటర్లు, డిస్ట్రిబ్యూషన్ సెంటర్లకు స్వంత ఖర్చులతో వెళ్లి విధులు నిర్వర్తించారు. నియమాల ప్రకారం, ఎన్నికల విధుల కోసం పెట్టే టి.ఎ,డి.ఎ.ను డ్యూటీ ముగిసిన 24 గంటల్లో చెల్లించాలని, మూడవ రోజు (తర్వాతి రోజు) ఓ.డి /రెస్ట్ డే ఇవ్వాలన్నారు . ఎన్నికల విధుల అనంతరం ఉద్యోగులు రాత్రి చాలా ఆలస్యంగా తిరిగి వస్తున్నారని, అలసట, ఒత్తిడి నుంచి కోలుకోవడానికి పోస్ట్-డ్యూటీ విశ్రాంతి అవసరమని, ఒకే ఉద్యోగులను వరుసగా ఎన్నికల విధులకు పంపడం మానుకుని రోటేషన్ పద్ధతి అమలు చేయాలన్నారు. ట్రైనింగ్, ఎన్నికల విధులను ఆన్ డ్యూటీగా పరిగణించాలని, ఉద్యోగులకు తక్షణ టి.ఎ,డి.ఎ. చెల్లించాలని, రోటేషన్ విధానం అమలు చేసి ఉద్యోగు లపై అనవసర భారం తగ్గించాలన్నారు. ఈ అంశాలపై యాజమా న్యం తక్షణం సానుకూల నిర్ణయం తీసుకుంటారని, ఉద్యోగుల హక్కులను కాపాడుతారని ఆశిస్తున్నామన్నారు .ఈ కార్యక్రమంలో గుర్తింపు సంఘం బ్రాంచ్ కార్యదర్శి ఎస్కే బాజీ సైదా, జి ఎం కమిటీ చర్చల ప్రతినిధి బద్రి బుచ్చయ్య, జిఎం ఆఫీస్ పిట్ కార్య దర్శి సందీప్, ఇంటర్నల్ ఆడిట్ పిట్ కార్యదర్శి రాజు, రాజశేఖర్, మరియు రామ్ చందర్, రాజేష్, కోతి శ్రీధర్, రాఘవేంద్ర... తది తర ఉద్యోగులు పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# జనవరి ఒకటి నుంచి బోరంపల్లిలో బహుజన జ్ఞాన జాతర

- గోడ ప్రతులను ఆవిష్కరించిన బహుజన సంఘాల నాయకులు



**మంచిర్యాల, 11, డిసెంబర్, (ప్రజాజ్యోతి) :** దేశంలోని మెజార్టీ వర్గాల విద్యాభివృద్ధికి పాటుపడిన మాతా సావిత్రిబాయి పూలే జన్మదినం సందర్భంగా జనవరి ఒకటి నుంచి మూడు వరకు మంచిర్యాల జిల్లా బోరంపల్లి గ్రామంలో బహుజన జ్ఞాన జాతర జరగనున్నదని నిర్వాహకులు ప్రకటించారు. జాతరకు సంబంధించిన గోడప్రతులను గురువారం మంచిర్యాల పూలే భవన్‌లో వారు ఆవిష్కరించారు. గత 5 యేళ్లుగా కొనసాగిస్తున్న సంప్రదాయం మేరకు ఈ ఏడాది సైతం జనవరి నెల మొదటి వారంలో బహుజన జ్ఞాన జాతర ఏర్పాటు చేశామని తెలిపారు. జ్ఞాన జాతరలో భాగంగా, జనవరి 1న భీమా కోరేగాం అమరుల దినం, జనవరి రెండున పిల్లలకు పోటీలు, జనవరి మూడున సావిత్రిబాయి పూలే జన్మదిన సంబరాలు ఏర్పాటు చేశామన్నారు. నాడు మనువాదులను ఎదిరించి పోరాడిన సావిత్రిబాయి పూలే చూపిన ధీరత్వం కారణంగానే బీసీ, ఎస్సీ, ఎస్టీ బిడ్డలకు విద్యావకాశాలు దక్కాయని అన్నారు . ఈ దేశంలో అందరికీ సమాన అవకాశాలు కల్పించే పూలే ఎజెండా అమలయితేనే దేశాభివృద్ధి సాధ్యమని, ఆధిపత్య వర్గాల స్వార్ధ ప్రయోజనాలకు ఉపకరించే మనువాదం నేడు దేశంలో ఇంకా సాగుతున్నదన్నారు. బహుజన వర్గాల ప్రజలు పూలే దంపతుల స్ఫూర్తితో ఐక్యంగా ఉద్యమించాలని తెలిపారు. మంచిర్యాల జిల్లా వ్యాప్తంగా ఉన్న బహుజన బిడ్డలు ఈ జ్ఞాన జాతరలో పాల్గొని పూలే దంపతులు అందించిన బహుజన సంస్కృతిని విస్తరించడానికి పూనుకోవాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బహుజన జ్ఞాన జాతర నిర్వాహకులు దుర్గం తిరుమల రాజ్, గోమాస రాజసమ్ములు, బహుజన ఐక్య వేదిక నాయకులు కామిల్ల జయరావు, సామాజిక న్యాయ వేదిక కన్వీనర్ రంగు రాజేశం, బీసీ మేధావుల ఫోరం జిల్లా చీఫ్ కోఆర్డినేటర్ శ్రీరామోజు కొండయ్య, సామాజిక ఉద్యమకారులు తాడూరి పోచన్న, కైలాసం, అన్నం రమేష్, వేముల అశోక్, ఆవునూరి రవి, వేముల వీరస్వామి, బుస్సా యాదగిరి, జెట్టి చరణ్ దాస్, ఆసాది చిట్టిబాబు, వివిధ ప్రజాస్వామిక సంఘాల నాయకులు పాల్గొన్నారు.

# మొదటి విడత పంచాయతీ ఎన్నికల వేళాయే

- సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల పరిశీలన
- పటిష్ట బందోబస్తుకు సూచనలు చేస్తున్న జిల్లా ఎస్పీ





**నిర్మల్, డిసెంబర్ 11 (ప్రజాజ్యోతి) :** నిర్మల్ జిల్లాలో మొదటి విడత పంచాయతీ ఎన్నికలు ప్రారంభమైన నేపథ్యంలో, సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలను జిల్లా ఎస్పీ డా. జి.జానకి షర్మిల స్వయంగా పరిశీలించారు. పోలింగ్ కేంద్రాల వద్ద భద్రతా ఏర్పాట్లు, పోలీసులు అమలు చేస్తున్న నిఘా చర్యలు, ఓటర్ల రాకపోకల పరిస్థితిపై ఎస్పీ వివరంగా సమీక్ష నిర్వహించారు. అవసరమైన చోట అదనపు బందోబస్తు, స్ట్రైకింగ్‌ఫోర్స్ మోహరింపు, సీసీ కెమెరాల పనితీరును కూడా పరిశీలించారు. ప్రజలు నిర్భయంగా, శాంతియుత వాతావరణంలో ఓటు హక్కును వినియోగించుకోవాలని ఎస్పీ సూచించారు. ఈ సందర్భనలో జిల్లా ఎస్పీ డా. జి.జానకి షర్మిల తో పాటు అడిషనల్ ఎస్పీ ఉపేందర్ రెడ్డి భైంసా ఏ ఎస్పీ రాజేష్ మీన, పోలీసు అధికారులు, సిబ్బంది ఉన్నారు.

# ప్రశాంతంగా ముగిసిన మొదటి విడత పంచాయతీ ఎన్నికలు

- ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా పటిష్ఠ పోలీస్ బందోస్తు
- విజయోత్సవ ర్యాలీలు పూర్తిగా నిషేధం - జిల్లా ఎస్పీ డా. జి.జానకి షర్మిల



**నిర్మల్, డిసెంబర్ 11 (ప్రజాజ్యోతి) :** నిర్మల్ జిల్లా పరిధిలో మొదటి విడత పంచాయతీ ఎన్నికల పోలింగ్ పూర్తిగా ప్రశాంత వాతావరణంలో సాగిందని జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల వెల్లడించారు.ఎన్నికల పోలింగ్ సమయంలో ఎలాంటి అవాంఛ నీయ సంఘటనలు చోటుచేసుకోకుండా ముందస్తు చర్యల్లో భాగంగా పటిష్ఠ భద్రతా ఏర్పాట్లు చేపట్టామని తెలిపారు. ప్రస్తుతం జరుగుతున్న ఓట్ల లెక్కింపు ప్రక్రియను దృష్టిలో ఉంచుకుని గ్రామాలలో అదనపు పోలీసు బలగాలను మోహరించామని, లెక్కింపు కేంద్రాల పరిసరాలలో పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేసినట్లు చెప్పారు. ఎన్నికల ఫలితాల అనంతరం ఎలాంటి విజయోత్సవాల ర్యాలీలకు అనుమతి లేదని, శాంతి భద్రతలకు భంగం కలిగించే కార్యకలాపాలు జరిపితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని జిల్లా ఎస్పీ స్పష్టం చేశారు. నియమావళి ఉల్లంఘనకు ఎవరూ ప్రయత్నించకూడదని, ప్రజలు మరియు అభ్యర్థులు పోలీసు శాఖకు సహకరించాలని కోరారు.

# మానవ హక్కుల పరిరక్షణతోనే మానవ వికాసం

- వాగ్దేవి కళాశాల కరస్పాండెంట్ ఎలుకూచి రాజశేఖర్
- వాగ్దేవి కళాశాలలో ఘనంగా మానవ హక్కుల దినోత్సవం




**బోథ్, డిసెంబర్ 11 (ప్రజాజ్యోతి) :** బోథ్ మండల కేంద్రంలో గల వాగ్దేవి జూనియర్ డిగ్రీ కళాశాలలో గురువారం రోజున మానవ హక్కుల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని కళాశాల జాతీయ సేవా పథకం ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. మానవ హక్కుల దినోత్సవాన్ని పురస్కరించుకుని జరిగిన ఈ కార్యక్రమంలో కళాశాల కరస్పాండెంట్ ఎల్కూచి రాజశేఖర్, ప్రిన్సిపాల్ శ్రీనివాస్ లు ముఖ్య అతిథులుగా పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... మానవ హక్కులు ప్రతి పౌరుడికి రాజ్యాంగం కల్పిం చిన ప్రాథమిక హక్కులను ప్రతి ఒక్కరూ తెలుసుకోవడం, గౌరవించడం, వినియోగిం చుకోవడం అవసరమని అన్నారు. వివక్ష లేని సమాజాన్ని నిర్మించడంలో ప్రతి విద్యార్థి కీలక పాత్ర పోషించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ అధ్యాపకులు ప్రవీణ్ రెడ్డి, ముత్యం, జాతీయ సేవా పథకం ప్రోగ్రాం అధికారులు కార్తీక్, సతీష్, సురేష్ పాల్గొన్నారు. కళాశాలలోని అధ్యాపకులు, సిబ్బంది, మరియు పెద్ద సంఖ్యలో విద్యార్థులు పాల్గొన్నారు.

# జిల్లాలో ప్రశాంతంగా కొనసాగిన మొదటి విడత పంచాయితీ ఎన్నికలు


- జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కుమార్ దీపక్






**మంచిర్యాల ప్రతినిధి డిసెంబర్ 11 ప్రజాజ్యోతి :** 2వ సాధారణ పంచా యతీ ఎన్నికల నేపథ్యంలో గురువారం మొదటి విడత సర్పంచ్, వార్డు సభ్యుల ఎన్నికలు ప్రశాంత వాతావర ణంలో కొనసాగాయని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. గురువారం జిల్లాలోని నస్పూర్‌లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలో ఏర్పాటు చేసిన సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల వెబ్ కాస్టింగ్ ద్వారా పోలింగ్ సరళి, కౌంటింగ్ ప్రక్రియను అదనపు ఎన్నికల అధికారి, జిల్లా పంచాయతీ అధికారి వెంకటేశ్వర్ రావు తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ 2వ సాధారణ పంచాయతీ ఎన్నికలు- 2025 మొదటి విడతలో జిల్లాలోని జన్నారం, దండేపల్లి, లక్షెట్టిపేట, హాజీపూర్ మండలాలలో సర్పంచ్, వార్డు సభ్యుల స్థానాలకు పోలింగ్, కౌంటింగ్ ప్రక్రియ ప్రశాంతంగా జరిగిందని తెలిపారు. జిల్లాలో గుర్తించిన 24 సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలపై ప్రత్యేక దృష్టి సారించి వెబ్ కాస్టింగ్ ద్వారా పర్యవేక్షించడం జరిగిందని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎన్నికల విభాగం అధికారులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# మంచిర్యాల జిల్లాలో మొదటి విడత గ్రామ పంచాయితి ఎన్నికల్లో సేవలు అందించిన వైద్య సిబ్బంది





**మంచిర్యాల, 11, డిసెంబర్, (ప్రజాజ్యోతి) :** మంచిర్యాల జిల్లాలో గురువారం జరిగిన మొదటి విడత గ్రామ పంచాయితి ఎన్నికల్లో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ సేవలు తమ సేవలను అందించారు .జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిని డాక్టర్ ఎస్ అనిత హాజీపూర్ మండలంలోని హాజీపూర్ గ్రామపంచాయతీ సంబంధించిన ఎలక్షన్ గ్రామపంచాయతీ ఎన్నికల్లో ఏర్పాటు చేసిన వైద్య శిబిరాన్ని సందర్శించి సంతృప్తి వ్యక్తం చేశారు . అదేవిధంగా జిల్లాలో జరిగిన మొదటి విడతలో జరిగిన గ్రామపంచాయతీ ఎన్నికల్లో అన్ని పోలింగ్ స్టేషన్లలో వైద్యులు వైద్య సిబ్బంది పాల్గొన్నట్టు దీనిని ప్రోగ్రాం ఆఫీసర్లు డాక్టర్ అప్పల ప్రసాద్, డాక్టర్ సుధాకర్ నాయక్ లు తెలిపారు .ఈ కార్యక్రమాల్లో సిహెచ్ఓ వెంకటేశ్వర్లు, నాందేవ్ లింగారెడ్డి, లక్ష్మి నారాయణ, బుక్క వెంకటేశ్వర్ జిల్లా మాస్ మీడియా అధికారి,వైద్య సిబ్బంది పాల్గొన్నారు . అన్ని పోలింగ్ స్టేషన్లలో వైద్యులు వైద్య సిబ్బంది అందుబాటులో ఉండి శిబిరములను విజయవంతం చేసినట్లు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిని డాక్టర్ ఎస్ అనిత తెలిపారు.

## మొదటి విడత జరిగే పోలింగ్ కేంద్రాల్లో భద్రతా ఏర్పాట్లు పరిశీలించిన జిల్లా ఎస్పీ టి.శ్రీనివాసరావు

గద్వాల డిసెంబర్ 11(ప్రజా జ్యోతి ప్రతినిధి): మొదటి విడత స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో జోగులాంబ గద్వాల్ జిల్లా ఎస్పీ టి శ్రీనివాసరావు గురువారం ధరూర్, గోనుపాడు గ్రామాల్లో పోలింగ్ కేంద్రాలను పరిశీలించడ%శీ% జరిగింది.జోగులాంబ గద్వాల్ జిల్లా ధరూర్ మండలంలో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాలను జిల్లా ఎస్పీ శ్రీ టి. శ్రీనివాసరావు





గురువారం పరిశీలించారు.ధరూర్ మండలంలోని జిల్లా పరిషత్ హై స్కూల్ లో ఉన్న పోలింగ్ కేంద్రాన్ని సందర్శించి,భద్రతా ఏర్పాట్లు మరియు పోలింగ్ రోజున సిబ్బంది తీసుకోవలసిన జాగ్రత్తలపై సమీక్ష నిర్వహించారు.ధరూర్ మండలంలో మొత్తం14 పోలింగ్ కేంద్రాలు,సుమారు 4700 మంది ఓటర్లు ఉండగా,ఈ గ్రామాన్ని ఎన్నికల దృష్ట్యా క్రిటికల్ గ్రామంగా గుర్తించబడింది.ఈ నేపథ్యంలో ఎస్పీ స్థానిక పోలీసు అధికారులకు శాంతిభద్రతలను కట్టుదిట్టంగా నిర్వహించాలని ఆదేశించారు. తరువాత,జిల్లా ఎస్పీ గోనుపాడు గ్రామాన్ని కూడా సందర్శించారు.ఇక్కడ మొత్తం 1,400 మంది ఓటర్లు ఉండగా,3 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేయబడ్డాయి.ఎస్పీ ప్రతి కేంద్రంలోని ఏర్పాట్లు,సిబ్బంది సిద్ధత,భద్రతా చర్యలను ప్రత్యక్షంగా పరిశీలించి తగిన సూచనలు ఇచ్చారు.

## ప్రశాంత వాతావరణంలో పోలింగ్ నిర్వహణ:జిల్లా కలెక్టర్ బి.ఎం.సంతోష్

గద్వాల డిసెంబర్ 11(ప్రజా జ్యోతి ప్రతినిధి): మొదటి విడత గ్రామపంచాయతీ ఎన్నికల పోలింగ్ ను ప్రశాంత వాతావరణంలో సజావుగా నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ బి.ఎం.సంతోష్ తెలిపారు.గురువారం గద్వాల మండలం అనంతపురం గ్రామ ప్రభుత్వ పాఠశాలలో నిర్వహిస్తున్న పోలింగ్ కేంద్రాలను కలెక్టర్ పరిశీలించారు.ఓటరు జాబితాలో ఓటర్ల క్రమ సంఖ్య సరిచూసుకొని ఓటింగ్ ప్రక్రియను నిర్వహించాలని





ప్రిసైడింగ్ అధికారులకు సూచించారు.పోలింగ్ నిర్వహణను,ఏర్పాట్లను పరిశీలించి సిబ్బందికి తగు సూచనలు చేశారు.పోలింగ్ స్టేషన్ ఆవరణలో పోటీ చేయు సర్పంచి,వార్డు సభ్యుల జాబితాను పరిశీలించారు.అనంతపురం గ్రామ పంచాయతీలో మొత్తం 3505 మంది ఓటర్లు ఉన్నారని అక్కడి అధికారులు కలెక్టర్ కు తెలియజేశారు.ఆయా పోలింగ్ కేంద్రాల్లో ఓటింగ్ శాతం ఎప్పటికప్పుడు నిర్దేశిత ఫార్మాట్లో నమోదు చేయాలనీ స్టేజ్ 2 రిటర్నింగ్ అధికారిని ఆదేశించారు.మధ్యాహ్నం ఒంటి గంటలోపు పోలింగ్ కేంద్రం ఆవరణలో ఓటు వేసేందుకు క్యూలో ఉన్న వారందరికీ ఓటు సద్వినియోగం చేసుకునేందుకు అవకాశం కల్పించాలన్నారు.ఒకటి తర్వాత ఎట్టి పరిస్థితుల్లో పోలింగ్ కేంద్రం గేటు లోపలికి అనుమతించకూడదనీ కలెక్టర్ అక్కడి ఎన్నికల అధికారులను ఆదేశించారు.

## మొదటి విడత ఎన్నికలలో 86.77శాతం పోలింగ్ నమోదు

గద్వాల డిసెంబర్ 11(ప్రజా జ్యోతి ప్రతినిధి): జోగులాంబ గద్వాల జిల్లాలోని నాలుగు మండలాల్లో మొదటి విడత గ్రామ పంచాయతీ ఎన్నికలలో మొత్తం 86.77 శాతం పోలింగ్ నమోదైనట్లు జిల్లా కలెక్టర్ బి.ఎం.సంతోష్ తెలిపారు.నాలుగు మండలాల్లోని 14 గ్రామ పంచాయతీలు ఏకగ్రీవం కాగా మిగిలిన 92 గ్రామ పంచాయతీలలో ఉదయం 7:00 గంటలకు పోలింగ్ ప్రారంభమవగా ప్రతి రెండు గంటలకు ఓసారి పోలింగ్ శాతాన్ని పరిశీలించినట్లు చెప్పారు.ధరూర్ మండలంలో ఉదయం 9:00 గంటలకు 25.28 శాతం,11:00 గంటలకు 56.74 శాతం,మధ్యాహ్నం ఒంటి గంటకు మొత్తం 85.89 శాతం పోలింగ్ నమోదైనట్లు చెప్పారు.గద్వాల మండలంలో నిర్దేశిత సమయం ప్రకారం వరసగా 20.06,47.93,88.71 శాతం నమోదు కాగా,గట్టు మండలంలో 19.66, 51.61,84.36 శాతం,కేటీ దొడ్డి మండలంలో 24.97,65.88,87.99 శాతం పోలింగ్ నమోదైనట్లు పేర్కొన్నారు.నాలుగు మండలాల్లో కలిపి మొత్తం 57,476 మంది మహిళలు,56,786 మంది పురుషులు,ఇతరులు ఒకరు ఓటు హక్కును వినియోగించుకున్నట్లు కలెక్టర్ తెలిపారు.



## వెబ్ కాస్టింగ్ ద్వారా పోలింగ్ కేంద్రాల పరిశీలన:జిల్లా కలెక్టర్ బి.ఎం.సంతోష్

గద్వాల డిసెంబర్ 11(ప్రజా జ్యోతి ప్రతినిధి): జోగులాంబ గద్వాల జిల్లాలో మొదటి విడత





గ్రామ పంచాయతీ ఎన్నికలు నిర్వహించే పోలింగ్ స్టేషన్లలో పోలింగ్ నిర్వహణను జిల్లా కలెక్టర్ బి.ఎం.సంతోష్ వెబ్ కాస్టింగ్ ద్వారా పర్యవేక్షించారు.గురువారం ఉదయం ఐడిఓసి సమావేశపు మందిరంలో వెబ్ కాస్టింగ్ జరుగుతున్న పోలింగ్ కేంద్రాలను పర్యవేక్షిస్తూ గద్వాల,ధరూర్,గట్టు,కేటీ దొడ్డి మండలాల్లో పోలింగ్ సందర్భంగా ప్రిసైడింగ్ అధికారులు,ఇతర సిబ్బంది విధులను పరిశీలించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ,జిల్లా ఎన్నికల యంత్రాంగం పోలింగ్ నిర్వహణకు పకడ్బందీ ఏర్పాట్లు చేసినట్లు చెప్పారు.మొదటి విడత ఎన్నికలు జరిగే నాలుగు మండలాల్లో మొత్తం 106 గ్రామ పంచాయతీలలో 14 జీపీలు ఏకగ్రీవం కాగా మిగిలిన 92 గ్రామ పంచాయతీలలో సర్పంచ్ తో పాటు 839 వార్డు సభ్యుల ఎన్నికకు పోలింగ్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఆయా పోలింగ్ స్టేషన్లలో మొత్తం 839 మంది ప్రిసైడింగ్ అధికారులు,1077 మంది ఓపిఓ లు విధులు నిర్వహిస్తున్నట్లు చెప్పారు.92 గ్రామ పంచాయతీలలో మొత్తం 1,31,679 మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకోనున్నట్లు తెలిపారు.ఇందులో 66,994 మంది మహిళలు,64,684 మంది పురుషులు,ఒకరు ఇతరులు ఉన్నట్లు పేర్కొన్నారు.ప్రతి గ్రామ పంచాయతీలో ఒక స్టేజ్ 2 అధికారి పోలింగ్ సజావుగా జరిగేందుకు పర్యవేక్షణ చేస్తారన్నారు.జోనల్,స్థానిక మండల స్థాయి అధికారులు, పోలీస్ యంత్రాంగం,ఇతర సిబ్బంది పోలింగ్ ను పకడ్బందీగా నిర్వహించేందుకు విధులు నిర్వర్తిస్తున్నట్లు కలెక్టర్ పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ నర్సింగరావు, జడ్పీ డిప్యూటీ సీఈవో నాగేంద్రం,డిపిఓ శ్రీకాంత్,ఇతర అధికారులు,కలెక్టరేట్ సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.

## డబుల్ బెడ్రూం డమ్మీ పథకం ప్రజలను మభ్యపెట్టిన గత ప్రభుత్వం

**- ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి**

**- సర్పంచ్ అభ్యర్థి రామేశ్వర్ రెడ్డికి భారీ మెజారిటీతో గెలుపునందించాలంటూ పిలుపు**

మహబూబ్ నగర్ డిసెంబర్ 11 ( ప్రజా జ్యోతి బ్యూరో ) ముని మోక్షం గ్రామంలో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి రామేశ్వర్ రెడ్డి గెలుపు కోసం నిర్వహించిన ప్రచార సమావేశంలో ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ, డబుల్ బెడ్రూం ఇండ్ల పథకం పేదలను మభ్యపెట్టేందుకు మాత్రమే ఉపయోగించారని, ఇది పూర్తిగా డమ్మీ పథకమని ఆరోపించారు. గత పదేళ్లలో ఒక్క డబుల్ బెడ్రూం ఇల్లు కూడా పేదలకు ఇవ్వలేదని విమర్శించారు. ప్రచారంలో మాజీ సైనికుడు రామేశ్వర్ రెడ్డి ప్రజలకు నిస్వార్థంగా సేవ చేసే నాయకుడు అని, గ్రామ అభివృద్ధికి కావలసిన నిబద్ధత ఆయనలో ఉందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. అందుకే అతన్ని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని గ్రామ ప్రజలను కోరారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత ప్రజా క్షేమమే లక్ష్యంగా ఎన్నో సంక్షేమ పథకాలు ప్రారంభమయ్యాయని ఎమ్మెల్యే గుర్తు చేశారు. మహిళలను ఆర్థికంగా శక్తివంతం చేసే దిశగా బస్సుల ఓనర్లుగా నిలబెట్టే పథకాలు, వడ్డీరహిత రుణాలు, పారిశ్రామిక రంగానికి ప్రోత్సాహక కార్యక్రమాలు వేగంగా అమలవుతున్నాయని చెప్పారు. గత పదేళ్లలో బిఆర్ఎస్ ప్రభుత్వం ఒక్క రేషన్ కార్డు కూడా ఇవ్వలేదని విమర్శించిన ఆయన, కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన వెంటనే అర్హులందరికీ రేషన్ కార్డులు జారీ చేసి రేషన్ షాపుల్లో సన్న బియ్యం పంపిణీ ప్రారంభించామని తెలిపారు. ఇల్లు లేని వారికి ఇందిరమ్మ ఇండ్ల మంజూరుతో ఆత్మగౌరవం పెరిగిందని చెప్పారు. ప్రతి సంవత్సరం మహబూబ్ నగర్ నియోజకవర్గానికి 3,500 ఇందిరమ్మ ఇండ్లు కేటాయిస్తున్నామని, రాబోయే ఏప్రిల్‌లో





మరో 3,500 ఇండ్లు మంజూరు కానున్నాయని వెల్లడించారు. అలాగే 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్, గ్యాస్ సిలిండర్లను రూ.500కే అందజేస్తున్నామని గుర్తు చేశారు. ముని మోక్షం గ్రామ అభివృద్ధి మరింత వేగవంతం కావాలంటే యువకుడు, మాజీ సైనికుడు, కాంగ్రెస్ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి రామేశ్వర్ రెడ్డిని గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ముడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్, వినోద్ కుమార్, మారేపల్లి సురేందర్ రెడ్డి, డిసిసి ప్రధాన కార్యదర్శి సిరాజ్ ఖాద్రీ, యువజన అధ్యక్షుడు అవేజ్, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు మహేందర్, నాయకులు నవనీత, మైత్రి యాదయ్య, జె.వెంకటయ్య, శారద, అజ్మత్ అలి, కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

## రెండవ విడత పంచాయతీ ఎన్నికలు నిష్పాక్షికంగా – సమర్థవంతంగా జరగాలి

**: పి.ఓ. శిక్షణలో కలెక్టర్ విజయేందిర బోయి దిశానిర్దేశం**

మహబూబ్ నగర్ డిసెంబర్ 11 ( ప్రజా జ్యోతి బ్యూరో ) జిల్లాలో రెండవ విడత గ్రామ పంచాయతీ ఎన్నికలను పారదర్శకంగా, ప్రశాంతంగా మరియు సమర్థవంతంగా నిర్వహించాలని కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి విజయేందిర బోయి సూచించారు. గురువారం కలెక్టర్ కార్యాలయంలో ప్రిసైడింగ్ అధికారుల కోసం నిర్వహించిన





శిక్షణ కార్యక్రమంలో ఆమె పి.ఓ.లకు స్పష్టమైన మార్గదర్శకాలు వెల్లడించారు. ఈ నెల 14న హన్వాడ, దేవరకద్ర, కోయిల్ కొండ, సిసి కుంట, కౌకుంట్ల, మిడ్జిల్ మండలాలకు చెందిన గ్రామ పంచాయతీలు మరియు వార్డ్ సభ్యుల ఎన్నికలకు ఉదయం 7 గంటల నుండి మధ్యాహ్నం 1 గంట వరకు పోలింగ్ జరగనున్నట్లు కలెక్టర్ తెలిపారు. పోల్ డ్యూటీపై కీలక సూచనలు చేశారు. పి.ఓ.లు పోలింగ్‌కు ముందురోజే డిస్ట్రిబ్యూషన్ సెంటర్లకు చేరుకుని ఎన్నికల సామాగ్రి పూర్తిగా స్వీకరించాలి. సామాగ్రిని రెండుసార్లు సరిచూసుకుని, ఏ లోపం లేకుండా డ్యూటీకి సిద్ధం కావాలి. బ్యాలెట్ బాక్సులు సరిగా పనిచేస్తున్నాయా అనేది ప్రత్యేకంగా పరిశీలించాలి. కేటాయించిన పోలింగ్ కేంద్రానికి సంబంధించిన బ్యాలెట్ పేపర్లు సరిగా ఉన్నాయో లేదో ధృవీకరించాలి. పోలింగ్‌కు ముందురోజే కేటాయించిన బూత్ వద్దకు వెళ్లి ఎన్నికల నియమావళి ప్రకారం బూత్ ఏర్పాట్లను పూర్తిచేయాలని ఆమె సూచించారు. ఎన్నికల నిర్వహణలో పి.ఓ.లు ప్రశాంతత, పారదర్శకత, బాధ్యతను పాటించాలని కలెక్టర్ తెలిపారు. ఎన్నడైనా సందేహాలు వచ్చిన వెంటనే పి.ఓ. రూల్‌బుక్‌ను అనుసరించాలనీ, లేదా పై అధికారులను సంప్రదించాలని సూచించారు. వెంటనే లెక్కింపు అదేరోజు ఉపసర్పంచ్ ఎన్నిక, పోలింగ్ పూర్తైన వెంటనే బ్యాలెట్ బాక్స్ సీలింగ్, పి.ఓ. డైరీ, బ్యాలెట్ పేపర్ అకౌంటింగ్‌ను తప్పులేమీ లేకుండా నిర్వహించాలన్నారు. మధ్యాహ్నం 2 గంటలకు ఓట్ల లెక్కింపు ప్రారంభించి, సాయంత్రానికి ఫలితాలను ప్రకటించాలని, అదేరోజు ఉపసర్పంచ్ ఎన్నిక కూడా పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి, శిక్షణ నోడల్ అధికారి ప్రవీణ్ కుమార్, డివిజనల్ పంచాయతీ అధికారి రామ్మోహన్, మాస్టర్ ట్రైనర్లు శ్రీకాంత్, నాగరాజు, దుంకుడు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులను గెలిపించండి

**మాజీ జెడ్పిటిసి రాజశేఖర్ రెడ్డి**

అడ్డాకుల డిసెంబర్ 11 (ప్రజా జ్యోతి ) బి.ఆర్.ఎస్ పార్టీ బలపరిచిన అడ్డాకుల సర్పంచ్ అభ్యర్థి తిరుపతిరెడ్డితో 12 వార్డులలో నిలబడిన పార్టీ అభ్యర్థులను గెలిపించాలని అడ్డాకుల మాజీ జెడ్పిటిసి రాజశేఖర్ రెడ్డి కోరారు. గ్రామపంచాయతీ ఎన్నికల ప్రచారంలో భాగంగా గురువారం అడ్డాకుల మండల కేంద్రంలోని పలు వార్డులలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత బి. ఆర్. ఎస్ ప్రభుత్వంలో సాగునీరు, మంచినీటి కొరత తీర్చి శాశ్వత పరిష్కారం అందించామని, అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమ పథకాలు అందించామని, గ్రామ అభివృద్ధికి తోడ్పాటు అందిస్తూ ప్రజల మనిషిగా, గ్రామానికి భవిష్యత్తు ప్రణాళికలు వేయగలిగి అభివృద్ధిపై



స్పష్టమైన ఆలోచన కలిగిన వ్యక్తిగా, అందరిని కలుపుకొని పోయామని గుర్తు చేశారు. మహిళలు, బలహీన వర్గాల భాగస్వామ్యం ఉండేలా పాటుపడుతూ, గ్రామస్తులతో కలిసికట్టుగా పనిచేసేలా ప్రోత్సహిస్తూ, సంక్షేమం, అభివృద్ధి, స్థానిక సమస్యలపై అవగాహన వ్యక్తిగా పేరుపొందిన సర్పంచ్ అభ్యర్థి బొక్కల పల్లి తిరుపతి రెడ్డిని సర్పంచ్ గా ఆశీర్వదించి బ్యాలెట్ నమూనా పేపర్ లో క్రమసంఖ్య 5 వ నెంబర్ (లేడీస్ పర్సు) హ్యాండ్ బ్యాగ్ గుర్తుకు ఓటు వేసి, వేయించి, 12 వార్డులలో వార్డు మెంబర్ అభ్యర్థులకు కేటాయించిన గుర్తులకు ఓటు వేయాలని కోరారు.

ఈ కార్యక్రమంలో సింగిల్ విండో చైర్మన్ మద్దూరి జితేందర్ రెడ్డి, మాజీ ఎంపిటిసి రంగన్న గౌడ్, మండల మాజీ కోఆప్షన్ ఖాజా గోరి, సీనియర్ నాయకులు దేవేందర్ రెడ్డి, ఆశన్న, దానియేలు, లక్ష్మయ్య, వార్డు మెంబర్ అభ్యర్థి, అడ్డాకుల మండల బారాస మహిళా అధ్యక్షురాలు ఆవుల సుజాత, గ్రామ అధ్యక్షులు బొడ్డు రమేష్, యువ నాయకులు ఏలుసరి బాలరాజు, మహేష్ యాదవ్ బాబు, వెంకటేష్ యాదవ్, కృష్ణయ్య యాదవ్, బీఆర్ఎస్ పార్టీ నాయకులు, మహిళలు, యువకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## బీజేపీ నుండి బిఆర్ఎస్ పార్టీలో చేరికలు

అడ్డాకుల. డిసెంబర్ 11( ప్రజా జ్యోతి) మండల పరిధిలోని కందూరు గ్రామానికి చెందిన పలువురు బీజేపీ కార్యకర్తలు తిమ్మాపురం రాఘవేందర్, కుమ్మరి శ్రీనివాసులు, జంగ%శీ% శ్రీను, బలిజవినోద్ గురువారం



బిజెపి నుండి బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు మున్నూరు రమేష్ ఆధ్వర్యంలో బి.ఆర్.ఎస్ పార్టీలో చేరారు, ఈ కార్యక్రమంలో మండల ప్రెసిడెంట్ తోకల శ్రీనివాసరెడ్డి, కదా కందూరు మాజీ సర్పంచ్ విప్పల శ్రీకాంత్, రమేష్ గౌడ్, సర్పంచ్ అభ్యర్థి లక్ష్మీనాగరాజు, బోయ లక్ష్మయ్య, విలేజ్ ప్రెసిడెంట్ కదిరే శ్రీనివాసులు, చంద్రమౌళి, కదిరి తిరుపతయ్య, నాగయ్య, మల్లేష్, ఓంకార్, పాల్గొన్నారు.

## బీ.సీ బిడ్డను ఆదరించండి.

**ఇండిపెండెంట్ అభ్యర్థి నవీన్ చారి**

అడ్డాకుల. డిసెంబర్ 11 ( ప్రజా జ్యోతి ) బీ.సీ, బహుజన బిడ్డను, సర్పంచ్ ఎన్నికలలో ఆదరించి గెలిపించాలని అడ్డాకుల ఇండిపెండెంట్ అభ్యర్థి నవీన్ చారి కోరారు. గ్రామ పంచాయతీ ఎన్నికలలో భాగంగా గురువారం అడ్డాకులలోని వీధులలో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలో ఎన్నో సామాజిక కార్యక్రమాలు నిర్వహించానని, యువకుడునైనా



నన్ను సర్పంచ్ గా గెలిపిస్తే గ్రామాన్ని అన్ని విధాల అభివృద్ధి చేస్తానని ఓటర్లకు సూచించారు. గ్రామంలో వీధిలైట్లు, సి.సి రోడ్లు, మంచినీటి కొరత లేకుండా చూస్తానని హామీ ఇచ్చారు. అడ్డాకుల గ్రామానికి నిస్వార్థంగా సేవ చేస్తానని, పార్టీలకు అతీతంగా బీసీ బిడ్డనైన నన్ను గెలిపించి ఆదరించాలని, ఈనెల 17వ తేదీన జరుగనున్న సర్పంచ్ ఎన్నికలలో ఫుట్ బాల్ గుర్తుకు ఓటు వేసి పెద్ద మెజారిటీతో గెలిపించాలని కోరారు.

# పోలింగ్ కేంద్రాలను పరిశీలించిన జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్





**మూడు మండలాల్లో పోలింగ్ సరళిని పరిశీలించిన కలెక్టర్**

**హనుమకొండ డిసెంబర్ 11 (ప్రజాజ్యోతి) :** హనుమకొండ జిల్లాలో గ్రామపంచాయతీ ఎన్నికల మొదటి విడత పోలింగ్ ప్రక్రియను జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ స్నేహ శబరీష్ గురువారం పరిశీలించారు. మొదటి విడతలో జిల్లాలోని భీమదేవరపల్లి, ఎల్కతుర్తి, కమలాపూర్ మండలాల్లో ఎన్నికల పోలింగ్ ప్రక్రియ ఉదయం 7 గంటల నుండి ప్రారంభమైంది. మండలాల్లో పోలింగ్ సరళిని పరిశీలించేందుకు హనుమకొండ జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ స్నేహ శబరీష్ ఎల్కతుర్తి మండలంలోని దండేపల్లి ప్రాథమిక, ఉన్నత పాఠశాలలోని పోలింగ్ కేంద్రాలను తనిఖీ చేశారు. భీమదేవరపల్లి మండలం గట్ల నర్సింగాపూర్‌లోని ప్రభుత్వ పాఠశాలలోని పోలింగ్ కేంద్రాలను కలెక్టర్ పరిశీలించారు. కమలాపూర్ మండలం శంభునిపల్లిలోని ప్రాథమిక పాఠశాలలో, ఉప్పల్ లోని ప్రభుత్వ బాలుర బాలికల ఉన్నత పాఠశాలల్లో పోలింగ్ కేంద్రాలను జిల్లా కలెక్టర్ సందర్శించి పోలింగ్ సరళిని అధికారులను అడిగి తెలుసుకున్నారు. పోలింగ్ కేంద్రాల వారిగా ఎంతమంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారని, ఎన్నికల సిబ్బంది, పోలీసు సిబ్బంది గురించి కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. పోలింగ్ కేంద్రాలలో పోలింగ్ అనంతరం చేపట్టే కౌంటింగ్ ప్రక్రియకు సంబంధించిన ఏర్పాట్లను కలెక్టర్ పరిశీలించారు. ఓట్ల కౌంటింగ్ ప్రక్రియను పోలింగ్ కేంద్రాల వారిగా త్వరగా పూర్తిచేసే విధంగా అధికారులకు సూచనలు చేశారు. కౌంటింగ్ కేంద్రాలలో ఎన్నికల అధికారులను పోలింగ్ సరళి ఎలా ఉందని కలెక్టర్ అడిగి తెలుసు కున్నారు. ఓటు వేసేందుకు పోలింగ్ కేంద్రాలలో ఉన్న ఓటర్లను ఓటరు స్లిప్‌తో పాటు గుర్తింపు కార్డులు తెచ్చుకున్నారని కలెక్టర్ అడిగి తెలుసు కున్నారు. పోలింగ్ ఏర్పాట్లు, పోలింగ్ సరళీ గురించి కలెక్టర్ మీడియాతో మాట్లాడుతూ ప్రశాంత వాతావరణం లో పోలింగ్ నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లను పూర్తి చేసామని, పోలింగ్ ప్రశాంతంగా సాగే విధంగా చర్యలు చేపట్టినట్లు తెలియజేశారు. పోలింగ్ నిర్వహణతోపాటు కౌంటింగ్‌కు అన్ని ఏర్పాట్లను సిద్ధం చేసినట్లు వెల్లడించారు. మూడు మండలాల్లోని ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకునేందుకు పోలింగ్ కేంద్రాలకు తరలివచ్చారు. ఈ సందర్భంగా ఎల్కతుర్తి ఎంపీడీవో విజయ్ కుమార్, తహసిల్దార్ ప్రసాద్ రావు, భీమదేవరపల్లి ఎంపీడీవో వీరేశం, తహసిల్దార్ రాజేష్, కమలాపూర్ ఎంపీడీవో గుండె బాబు, తహసిల్దార్ సురేష్ కుమార్, స్పెషలాఫీసర్ నరసింహస్వామి, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# హైకోర్టు జడ్జి నిమ్మ నారాయణ చేతుల మీదుగా గడ్డం సుభద్రకు సామాజిక సేవ పురస్కారం



**నర్సంపేట డిసెంబర్ 11 (ప్రజాజ్యోతి) :** అంతర్జాతీయ మానవ హక్కుల దినోత్సవం సందర్భంగా హైదరాబాద్‌లో నిర్వహించిన వేడుకలో హైకోర్టు జడ్జి న్యాయమూర్తి నిమ్మ నారాయణ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంలో మానవ హక్కుల పరిరక్షణపై ప్రతి ఒక్కరిలోనూ అవగాహన పెరగాలి, వివక్షత నిర్లక్ష్యం ఎట్టి పరిస్థితుల్లోనూ చోటు చేసుకోకూడదని ఆయన సూచించారు. 1948 డిసెంబర్ 10న ఐక్యరాజ్యసమితి మానవ హక్కుల ప్రకటనను ఆమోదించడంతో ఈ తేదీని ప్రతి సంవత్సరం మానవ హక్కుల దినోత్సవంగా ప్రపంచవ్యాప్తంగా నిర్వహిస్తున్న విషయం ఆయన గుర్తు చేశారు. 1950 నుండి ఈ వేడుక నిరంతరంగా కొనసాగుతున్నట్టు వివరించారు. మానవ హక్కుల దినోత్సవ పితామహుడు రెనే కసిన్ సేవలను ఈ సందర్భంలో స్మరించారు. ఈ కార్యక్రమంలో వరంగల్ జిల్లా అంతర్జాతీయ మానవ హక్కుల ఆర్గనైజేషన్ మహిళా అధ్యక్షురాలు గడ్డం సుభద్రని హైకోర్టు జడ్జి నిమ్మ నారాయణ శాలువాతో సత్కరించి సిల్వర్ మెడల్ సామాజిక సేవ అవార్డు అందజేశారు. గత ఆరు సంవత్సరాలుగా మహిళలపై దాడులు, అత్యాచారాలు, మైనర్ బాలికలపై నేరాలు, అవినీతి వంటి అంశాలపై పోరాడుతూ, జిల్లా అధికారులకు వినతిపత్రాల ద్వారా సమస్యలను తీసుకెళ్లి పేదలు ముఖ్యంగా ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ వర్గాల హక్కుల కోసం నిరంతరం శ్రమిస్తున్నందుకు ఈ అవార్డు ప్రదానం చేశారు. ఈ సందర్భంగా న్యాయమూర్తి నిమ్మ నారాయణ సమాజంలో జరుగుతున్న అన్యాయాలపై ధైర్యంగా మాట్లాడి, ప్రజలకు న్యాయం చేసే బాధ్యతను కొనసాగించాలని ఆమెను అభినందించారు. అవార్డు అందుకున్న గడ్డం సుభద్ర మాట్లాడుతూ "ఈ గౌరవం నాకు మరింత బాధ్యతను గుర్తుచేస్తుంది. హైకోర్టు జడ్జి న్యాయమూర్తి నిమ్మ నారాయణకి హృదయపూర్వక ధన్యవాదాలు. పేదల హక్కుల కోసం నేను ఇంకా బలంగా పోరాడుతాను" అని తెలిపారు.

# వాహనదారులు ట్రాఫిక్ మళ్లింపు సూచనలు పాటించాలి

**– నేడు,రేపు ఉదయం 9.30 గంటల 11.30 గంటల వరకు,మధ్యాహ్నం 2.30 నుండి 4.30 గంటల వరకు 163వ జాతీయ రహదారి మల్లంపల్లి వద్ద వంతెన మరమ్మత్తు పనులు**

**– ములుగు జిల్లా కలెక్టర్ దివాకర**




**ములుగు జిల్లా స్టాఫ్ రిపోర్టర్ (ప్రజాజ్యోతి) :** ములుగు జిల్లా మల్లంపల్లి మండలకేంద్రం సమీపంలో నేడు శుక్రవారం,రేపు శనివారం ఉదయం 9.30 గంటల 11.30 గంటల వరకు, మధ్యాహ్నం 2.30 గంటల నుండి 4.30 గంటల వరకు 163వ జాతీయ రహదారి మల్లంపల్లి వద్ద వంతెన మరమ్మత్తు కొరకు ట్రక్స్, లారీలు,బస్సులు వ్యాన్లు, వాహనాలను గూడెప్పాడ్ వయా పరకాల రేగొండ గాంధీ నగర్ జంగాలపల్లి ద్వారా ట్రాఫిక్ మళ్లింపు చేయడం జరుగుతుందని,వాహన దారులు సూచనలు పాటించాలని ములుగు జిల్లా కలెక్టర్ దివాకర గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. మల్లంపల్లి కెనాల్ బ్రిడ్జ్ వద్ద, పీఠాలతో పాటు అబట్‌మెంట్ ఎ1,ఎ2 పూర్తయ్యాయి.ప్రీకాస్ట్ గ్రిర్డర్ ల ఏర్పాటు చేపట్టుటకు గిర్డర్ లాంచింగ్‌లో భారీ క్రేన్‌లు,పెద్ద రవాణా వాహనాలను మోహరించడంతో పాటు కాస్టింగ్ యార్డ్ నుండి బ్రిడ్జ్ సైట్‌కు గిర్డర్‌లను ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. గూడెప్పాడ్ నుండి పర్కాల్, రేగొండ, గాంధీనగర్, జంగాల పల్లి మీదుగా ట్రక్కులు, లారీలు, బస్సులు, వ్యాన్‌లతో సహా ట్రాఫిక్‌ను ఈ సమయాల్లో వాహనాలు మళ్లించేలా ఏర్పాటు చేసి పనులు సజావుగా జరిగేలా చూడాలని ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా చూడాలని కలెక్టర్ ఆ ప్రకటనలో అధికారులకు ఆదేశించారు.

# మొదటి విడత గ్రామపంచాయతీ పోలింగ్ కేంద్రాల పరిశీలన




**– సిబ్బంది బాధ్యతాయుతంగా వ్యవహరించాలి – కలెక్టర్ డాక్టర్ సత్య శారద**

**వరంగల్ జిల్లా రాయపర్తి డిసెంబర్ 11 ప్రజాజ్యోతి :** గ్రామపంచాయతీ ఎన్నికల తొలి విడత పోలింగ్ నేపథ్యంలో వరంగల్ జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ డాక్టర్ సత్య శారద గురువారము రాయపర్తి మండలం దుబ్బతండ, రాగన్నగూడెం, గ్రామాల్లో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాలను ప్రత్యక్షంగా పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ పోలింగ్ కేంద్రాల వద్ద ఏర్పాటు చేసిన సౌకర్యాలు, సిబ్బంది డ్యూటీల అమలు, పోలింగ్ సాగుతున్న విధానం, భద్రతా చర్యలు వంటి అంశాలను వివరంగా పరిశీలించారు. సమర్థవంతమైన పోలింగ్ నిర్వహణకు సంబంధిత అధికారులకు పలు సూచనలు జారీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూపోలింగ్ ప్రక్రియలో ఏ విధమైన నిర్లక్ష్యం చోటుచేసుకోకూడదని, ప్రతి ఓటరుకి సౌకర్యవంతమైన, అంతరాయం లేని వాతావరణం కల్పించడం సిబ్బంది పైనున్న ప్రధాన బాధ్యతఅని అన్నారు. ఎలాంటి సమస్యలు తలెత్తినా వెంటనే ఉన్నతాధికారులకు సమాచారం ఇచ్చి పరిష్కరించాలని తెలిపారు. పోలింగ్ కేంద్రాల వద్ద క్రమశిక్షణ, పారదర్శకత, నిబంధనల ఖచ్చితమైన అమలు అత్యంత ఔచిత్యం కలదని కలెక్టర్ స్పష్టం చేశారు. జెడ్పీ సీఈఓ రాం రెడ్డి, ఆర్డీఓ సుమా, నోడల్ అధికారీ ఎంపిడీవో, తహశీల్దార్, ఇతర విభాగాల సిబ్బంది పాల్గొన్నారు.

# నాడు ఉపాధ్యాయ సంఘ నేత

## నేడు గ్రామ నేత



**జఫర్ గడ్, ప్రజాజ్యోతి :** ఉమ్మడి వరంగల్ జిల్లా ఉపాధ్యాయులకు సుపరిచితులైన గోపు సోమయ్య జఫర్ గడ్ మండలంలోని తిడుగు గ్రామ సర్పంచ్ గా గెలుపొందాడు. సుదీర్ఘ కాలం ఉమ్మడి వరంగల్ జిల్లా ఏపిటీఎఫ్ ,డీటీఎఫ్ అధ్యక్షులుగా పనిచేయడమే కాకుండా టీడీటీఎఫ్ రాష్ట్ర శాఖ ఏర్పాటులో గోపు సోమయ్య కీలక పాత్ర వహించాడు. ఉపాధ్యాయ సమస్యల పరిష్కారంలో ఎంతగానో కృషి చేసిన సోమయ్య నేడు గ్రామ సర్పంచ్ ప్రజల సమస్యలను పరిష్కరిస్తాడనే నమ్మకాన్ని గ్రామ ప్రజలు వ్యక్తం చేస్తూ గెలిపించడం జరిగింది.

# రఘునాథపల్లి గ్రామ సర్పంచ్‌గా కాంగ్రెస్ రెబల్ అభ్యర్థి ఎడ్ల వెంకటయ్య విజయం



**జఫర్ గడ్, ప్రజాజ్యోతి :** జఫర్ గడ్ మండలము లోని రఘునాథ పల్లి గ్రామ సర్పంచ్ గా కాంగ్రెస్ రెబల్ అభ్యర్థిగా ఎడ్ల వెంకటయ్యకు 509 ఓట్లు రాగ తమ సమీప కాంగ్రెస్ బలపర్చిన అభ్యర్థి ఎడ్ల వెంకటస్వామి కి 412 బిఆర్ఎస్ అభ్యర్థి ఎడ్ల రాజుకు 409వచ్చాయి. కాగా ఎడ్ల వెంకటయ్యకు 97 ఓట్ల మెజార్టీ విజయకేతనం ఎగురవేశాడు. నాకు ఓట్లు వేసిన నా గ్రామ ప్రజలకు నాకు సహకరించిన నా గ్రామ పెద్దలకు నా విజయానికి కారణమై కష్ట పడ్డ వారందరికీ పాదాలకు శిరస్సు వంచి వందనాలు తెలియ జేస్తున్నాను. ఈ సందర్భంగా వెంకటయ్య మాట్లాడుతూ మా నియోజకవర్గ అభివృద్ధి ప్రధాత ఎమ్మెల్యే కడియం శ్రీహరి సహాయ సహకారాలతో నా గ్రామ పెద్దల సహాయ సహకారాలతో అభివృద్ధి చేస్తానని తెలిపారు.

# చంద్రయ్య పల్లి గ్రామ మాజీ సర్పంచ్ మృతికి నివాళి అర్పించిన మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి



**నర్సంపేట డిసెంబర్ 11 (ప్రజాజ్యోతి) :** నర్సంపేట రూరల్ మండలం,చంద్రయ్యపల్లి గ్రామ మాజీ సర్పంచ్ బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు అజ్మీరా పాపయ్య గుండెపోటుతో మృతిచెందగా వారి భౌతిక కాయాన్ని సందర్శించి పూలమాలవేసి నివాళి అర్పించినా మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి అనంతరం వారి కుటుంబ సభ్యులను ఓదార్చి,మీ కుటుంబానికి పార్టీ అండగా ఉంటుందని ధైర్యాన్ని చెప్పారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు,క్లస్టర్ బాధ్యులు,మండల నాయకులు, మాజీ సర్పంచ్లు,మాజీ ఎంపిటీసీలు,గ్రామ పార్టీ అధ్యక్షులు,గ్రామ పార్టీ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# పోలింగ్ కేంద్రాలను పరిశీలన

**జిల్లా ఎన్నికల పరిశీలకులు శివకుమార్ నాయుడు**



**హనుమకొండ డిసెంబర్ 11 (ప్రజాజ్యోతి) :** మొదటి విడత గ్రామపంచాయతీ ఎన్నికల పోలింగ్ కేంద్రాలను హనుమకొండ జిల్లా గ్రామపంచాయతీ సాధారణ ఎన్నికల పరిశీలకులు కె.శివ కుమార్ నాయుడు గురువారం పరిశీలించారు. ఎల్కతుర్తి మండల కేంద్రంలోని పోలింగ్ కేంద్రంతో పాటు చింతలపల్లి, దామెర, బావు పేట, కమలాపూర్ మండల కేంద్రంలోని పోలింగ్ కేంద్రాలను జిల్లా ఎన్నికల పరిశీలకులు శివకుమార్ నాయుడు పరిశీలించారు. పోలింగ్ కేంద్రాల్లో పోలింగ్ సరళిని అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఎన్నికల సిబ్బందికి పోలింగ్ నిర్వహణ, కౌంటింగ్ ఏర్పాట్లకు సంబంధించి సూచనలు చేశారు. ఈ సందర్భంగా జడ్పీ సీఈవో రవి, ఎంపీడీవోలు బాబు, విజయ్ కుమార్, కమలాపూర్ తహసిల్దార్ సురేష్ కుమార్, ప్రసాద్ రావు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ మాయ మాటలు నమ్మి మోసపోవద్దు

**– బిఆర్ఎస్ అభ్యర్థులను గెలిపించాలి – మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి**





**దామెర, డిసెంబర్ 11 (ప్రజాజ్యోతి) :** సర్పంచ్ ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ బలపరిచిన సర్పంచ్, వార్డు అభ్యర్థులను గెలిపించాలని పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి అన్నారు. గురువారం దామెర మండలం తక్కళ్ళపాడ్ గ్రామ బిఆర్ఎస్ కార్యకర్తలతో ఏర్పాటు చేసిన సన్నాహక సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. బీఆర్ఎస్ హయాంలో అన్ని వర్గాల వారికి సంక్షేమ పథకాలు అందించామని, అధిక పెన్షన్, అన్ని సదుపాయాలు కల్పించామని, తెలంగాణ కోసం నిత్యం ఆలోచించే బీఆర్ఎస్ అభ్యర్థులను సర్పంచులుగా గెలిపించాలని అన్నారు. కాంగ్రెస్ మాయమాటలు నమ్మి మోసపోయి గోసపడవద్దని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల, గ్రామ బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, యూత్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# జనరల్ స్థానాలలో బీసీ అభ్యర్థులను గెలిపించండి

**– బీసీ జేఏసీ జిల్లా చైర్మన్ డ్యాగల శ్రీనివాస్ ముదిరాజ్**



**నర్సంపేట డిసెంబర్ 11 (ప్రజాజ్యోతి) :** గ్రామపంచాయతీ ఎన్నికల్లో పార్టీలకు అతీతంగా బీసీ అభ్యర్థులను సర్పంచులుగా గెలిపించాలని బీసీ జేఏసీ వరంగల్ జిల్లా చైర్మన్ డ్యాగల శ్రీనివాస్ ముదిరాజ్ పిలుపునిచ్చారు. అదేవిధంగా జనరల్ స్థానాలలో బీసీ సర్పంచులుగా పోటీ చేస్తున్న వారిని బీసీలంతా ఒక్కటై ఐకమత్యంతో బీసీ అభ్యర్థులకు ఓటేసి అత్యధిక స్థానాలలో గెలిపించుకొని బీసీల రాజకీయ చైతన్యం చాటి చెప్పాలని కోరడం జరుగుతుందని అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం జీవో నెంబర్ 9 ద్వారా బీసీలకు రాజకీయంగా రిజర్వేషన్లు అమలు చేస్తే రాష్ట్రవ్యాప్తంగా బీసీలకు 5,380 సర్పంచ్ స్థానాలు దక్కేవని అన్నారు.అలా కాకుండా జీవో నెంబర్ 46 ద్వారా బీసీ రిజర్వేషన్లు 17 శాతానికి తగ్గించి మోసం చేసిందని ఆరోపించారు.బీసీలకు రావాల్సిన 3,400 బీసీ రిజర్వ్ స్థానాలను జనరల్ స్థానాలుగా మార్చారన్నారు. బీసీ రిజర్వేషన్లు అమలు కావాలన్నా, బీసీ ల తలరాతలు మారాలన్నా బీసీల ఓటు బీసీలకే వేసుకొని "ఓటు మనదే... సీటు మనదే..." అనే నినాదంతో సర్పంచ్ ఎన్నికల్లో బీసీ అభ్యర్థులను అత్యధిక మెజార్టీతో గెలిపించుకునే బాధ్యత బీసీ లపై ఉందని అన్నారు.

# ప్రతి ఓటు విలువైనదే

**– ఓటు హక్కు ప్రాముఖ్యతపై తరిగొప్పులలో కళాజాత అవగాహన**



**తరిగొప్పుల, డిసెంబర్ 11 ప్రజాజ్యోతి :** తెలంగాణ సాంస్కృతిక సారథి చైర్‌పర్సన్, జనగామ జిల్లా కలెక్టర్, సమాచార పౌర సంబంధాల శాఖాధికారుల ఆదేశానుసారం స్టేషన్ ఘనపూర్ టీమ్ ఆధ్వర్యంలో తరిగొప్పుల బస్టాండ్‌లో కళాజాత కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజల్లో సీజనల్ వ్యాధుల నివారణ, పరిశుభ్రత పాటించాల్సిన అవసరం, ఆరోగ్యంపై తీసుకోవాల్సిన జాగ్రత్తలతో పాటు రాబోయే ఎన్నికల్లో ప్రతి ఓటు విలువ, ఓటు హక్కు వినియోగంపై కళాజాత ద్వారా ఆకట్టుకునే విధంగా అవగాహన కల్పించారు.

కళాజాతలో భాగంగా కళాకారులు నృత్య–నాటికల ద్వారా ప్రజలకు సందేశాలు అందించారు. కార్యక్రమంలో పాల్గొన్న కళాకారులు గద్దర్ సాంబయ్య (టీమ్ లీడర్), గడిపె బాలయ్య, తిప్పర్తి శ్రీనివాసులు, బావండ్లపల్లి చిరంజీవి, బొమ్మెర రవి, ఎడవల్లి విజయ, ముక్కెర సంపత్ కుమార్. కళాప్రదర్శనను చూసేందుకు స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో తరలి వచ్చి కళాకారుల సందేశాలను ప్రశంసించారు.

# బోనగిరి కిష్టమ్మ అంతిమయాత్రలులో పాల్గొన్న టిఆర్ఎస్ నాయకులు



**రాయపర్తి, డిసెంబర్ 11 ప్రజాజ్యోతి :** వరంగల్ జిల్లా రాయపర్తి మండలం లోని కాట్రపల్లి గ్రామంలో తాజా మాజీ సర్పంచ్ బోనగిరి ఎల్లయ్య తల్లి బోనగిరి కిష్టమ్మా అనారోగ్యం తో మరణించగా వారి పార్థివ దేహానికి నివాళ్లు అర్పించి, అంతిమ యాత్రలో పాల్గొన్న రాయపర్తి మండల పార్టీ ఎన్నికల ఇంచార్జి గుడిపూడి గోపాల్ రావు. మరియు మండల పార్టీ ప్రధాన కార్యదర్శి పూస మధు, గ్రామ పార్టీ అధ్యక్షులు మండల శ్రీధర్, తదితరులు పాల్గొన్నారు.

# తౌటం లక్ష్మికి పద్మశాలి సంఘం మద్దతు



**చిట్యాల (ప్రజాజ్యోతి) డిసెంబర్ 11 :** సర్పంచ్ గా పోటీ చేస్తున్న తౌటం లక్ష్మి కి మద్దతు ప్రకటిస్తూ పద్మశాలి కులస్తులు అత్యధిక మెజార్టీతో గెలిపించాలని జిల్లా అధ్యక్షులు ఎలగొండ. రాజేంద్రప్రసాద్ కోరారు.గురువారం ఆయన మాట్లాడుతూ చిట్యాల గ్రామపంచాయతీ పరిధిలో సర్పంచ్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న తౌటం లక్ష్మి వారి కుటుంబ సభ్యులు గ్రామ అభివృద్ధిలో భాగస్వాములు అవుతున్న సందర్భంగా ఈ ఎన్నికల్లో అత్యంత మెజార్టీతో గెలిపిస్తే చిట్యాల గ్రామాన్ని అభివృద్ధి పథంలో తీసుకపోవడం జరుగుతుందని తెలియజేశారు బీసీ వర్గానికి చెందిన మహిళను సర్పంచ్ గా ఎన్నుకొని అభివృద్ధికి తోడ్పాటును అందించాలని ఆయన కోరారు

# మొదటిసారి ఓటును వినియోగించుకున్న యువత

**తుంగతుర్తి, డిసెంబర్ 11,(ప్రజా జ్యోతి):** స్థానిక సంస్థల ఎన్నికల్లో తొలిసారిగా మండల వ్యాప్తంగా యువత ఓటును వినియోగించుకున్నారు. ఓటు అనే ఆయుధంతో నచ్చిన మంచి వ్యక్తిత్వం గల నాయకులను ఎంచుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని యువత అన్నారు. గురువారం మండల పరిధిలోని పలు గ్రామాల్లో జరిగిన స్థానిక సంస్థ ఎన్నికల్లో గ్రామ భవిష్యత్ కోసం ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా ఓటు హక్కు వినియోగించుకోవాలని యువతీయువకులు సందేశమిచ్చారు. మొదటిసారి ఓటు హక్కు వచ్చిన యువతీ యువకులు తోపాటు 90 ఏళ్లకు పైబడిన వృద్ధులు సైతం ఓటింగ్ లో పాల్గొన్నారు.ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కును తప్పక సద్వినియోగం చేసుకోవాలని కొత్త ఓటర్లు అన్నారు. ఓటు అనే ఆయుధంతో మనకు నచ్చిన మంచి వ్యక్తిత్వం గల నాయకులను ఎంచుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని అభిప్రాయపడ్డారు. పోలింగ్ బూత్ లో తల్లిదండ్రుల తో కలిసి మొదటి సారిగా తన ఓటు హక్కును పలువురు యువతీ యువకులు వినియోగించుకున్నారు. తొలిసారి ఓటు వేసినందుకు తనకు ఎంతో సంతోషంగా ఉందని అన్నారు. యువత ఓటు వేయడానికి ముందుకు రావాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు.



# ఓటు హక్కు వినియోగించుకున్న డిసిసిబి డైరెక్టర్

**తుంగతుర్తి, డిసెంబర్ 11,(ప్రజా జ్యోతి):** గ్రామ పంచాయతీ ఎన్నికల సందర్భంగా ఉమ్మడి నల్లగొండ జిల్లా డిసిసిబి డైరెక్టర్ తుంగతుర్తి సింగిల్ విండో చైర్మన్ గుడిపాటి సైదులు తన స్వగ్రామం వెలుగుపల్లి గ్రామంలో గురువారం ఓటు హక్కును వినియోగించుకున్నారు.



# పోలింగ్ కేంద్రాలను పరిశీలించిన ఎస్పీ నర్సింహ

**తుంగతుర్తి, డిసెంబర్ 11,(ప్రజా జ్యోతి):** గ్రామపంచాయతీ ఎన్నికల సందర్భంగా మొదటి విడత ఎన్నికలు పలు గ్రామాల్లో జరుగుతున్న పోలింగ్ కేంద్రాలను జిల్లా ఎస్పీ నర్సింహ



గురువారం పరిశీలించారు. పోలింగ్ కేంద్రాల జరుగుతున్న ఓటింగ్ ప్రక్రియను అధికారులను అడిగి తెలుసుకున్నారు. ప్రతి ఒక్కరు ఓటు హక్కును వినియోగించుకోవాలని అన్నారు. అనంతరం పోలింగ్ కేంద్రాల పరిసరాలను పరిశీలించి సిబ్బందికి పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేయాలని సూచించారు. వారి వెంట అడిషనల్ ఎస్పీ జనార్ధన్ రెడ్డి, సీఐ నరసింహారావు, ఎస్సై క్రాంతి కుమార్, పోలీస్ సిబ్బంది ఉన్నారు.

# ఎన్నికలవేళ అపశృతి

## బందో బస్తులో ఉన్న హెడ్ కానిస్టేబుల్ కు గుండెపోటు

**నూతనకల్, డిసెంబర్ 11,(ప్రజా జ్యోతి):** సర్పంచ్ ఎన్నికల సందర్భంగా నూతనకల్ మండలం మిర్యాల గ్రామం పోలింగ్ కేంద్రంలో విధులు నిర్వహిస్తున్న హెడ్ కానిస్టేబుల్ యాదగిరికి ఆకస్మిక గుండె పోటు వచ్చింది. వెంటనే అప్రమత్తమైన పోలీసు సిబ్బంది సి పి ఆర్ చేసి ప్రాథమిక చికిత్స అందించారు. అనంతరం సూర్యపేట లోని ఆస్పత్రికి తరలించారు.



# ఎర్రవరం అభివృద్ధికి కాంగ్రెస్ నే అండ.. మంగమ్మనే గెలిపిద్దాం

## మాజీ సర్పంచ్ సుబ్బారావు

**కోదాడ టౌన్, డిసెంబర్ 11 (ప్రజా జ్యోతి):** ఎర్రవరం గ్రామ అభివృద్ధి కోసం కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థిని



గెలిపించాలని మాజీ సర్పంచ్ వీరేపల్లి సుబ్బారావు కోరారు. గురువారం గ్రామంలో నిర్వహించిన గడపగడప ప్రచారంలో ఆయన మాట్లాడారు.గ్రామ అభివృద్ధి, ప్రజల సమస్యల పరిష్కారం, సంక్షేమ పథకాల సక్రమ అమలుకు కాంగ్రెస్ పార్టీనే హామీ ఇస్తుందని తెలిపారు. పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి పెండెం మంగమ్మకు గ్రామస్తులు ఆశీర్వాదం అందించాలని సుబ్బారావు విజ్ఞప్తి చేశారు.ప్రచార కార్యక్రమంలో కాంగ్రెస్ స్థానిక నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ప్రాజెక్ట్ 70వ ఆరంభ వేళ నిస్వార్థ సేవకు గౌరవం

## సేవ స్ఫూర్తితో పారిశుద్ధ్య కార్మికులకు షీల్డ్ సన్మానం
## విఘ్నేశ్వర కళాపరిషత్ వ్యవస్థాపకులు నాగేశ్వరరావు సాంస్కృతిక సేవలు



**నాగార్జునసాగర్ డిసెంబర్ 11 ప్రజా జ్యోతి:** నాగార్జునసాగర్ లో స్ఫూర్తిదాయకమైన ఘట్టం ఆవిష్కృతమైంది,విఘ్నేశ్వర కళాపరిషత్ వ్యవస్థాపక ఆర్టిస్ట్ నాగేశ్వరరావు స్థానిక నాయకులు బాలకృష్ణతో కలిసి బుధవారం ప్రాజెక్టు అత్యంత కీలకమైన నాగార్జునసాగర్ శంకుస్థాపన దినోత్సవాన్ని,తమ తల్లిదండ్రుల జ్ఞాపకార్థాన్ని పురస్కరించు కుని పట్టణ పారిశుద్ధ్య కార్మికులను ఘనంగా సన్మానించి షీల్డ్ లను అందజేశారు,ప్రాజెక్టు నిర్మాణంలో వారి తల్లిదండ్రుల సేవలను గుర్తు చేసుకున్నారు విఘ్నేశ్వర ఆర్టిస్ట్ వ్యవస్థాపకులు దండు నాగేశ్వరరావు మాటలు అందరినీ కదిలించాయి నాగార్జునసాగర్ ప్రాజెక్టు నిర్మాణం కేవలం ఇంజనీర్ల కృషి మాత్రమే కాదు ఇక్కడ నిస్వార్థంగా పనిచేసిన వేలాది మంది కార్మికుల చెమట,త్యాగం కూడా ఉంది,న తల్లిదండ్రులు కూడా ఈ ప్రాజెక్టు పునాదుల నిర్మాణంలో అనేక సేవలు అందించారు ,నాగార్జునసాగర్ ప్రాజెక్టుతో మా కుటుంబానికి సుదీర్ఘ అనుభవం ఉందన్నారు,ఈ సందర్భంగా పట్టణ పరిశుభ్రత కోసం నిరంతరం కష్టపడుతున్న పారిశుద్ధ్య కార్మికులను గౌరవించుకోవా లనరు పట్టణంలోని పారిశుద్ధ్య కార్మికులను వేదికపైకి ఆహ్వానించారు,ఘన స్వాగతం పలికారు,ఈ సందర్భంగా శాలువాలతో సత్కరించిన,వారి అద్భుత సేవకు గుర్తింపుగా ప్రత్యేకంగా తయారు చేయించి షీల్డ్





లను కళాకారులు స్థానిక నాయకుల చేతుల మీదుగా అందజేశారు,ఈ కార్యక్రమానికి నాగార్జునసాగర్ కాంగ్రెస్ పార్టీ ఓబీసీ నాయకులు జంగన్న పట్టణ బిఆర్ఎస్ పార్టీ నాయకులు మాజీ కౌన్సిలర్ రమేష్ జి,హాజరయ్యారు,ఈ సందర్భంగా మాట్లాడుతూ సన్మానం వ్యక్తిత్వాన్ని సేవా గుణాన్ని తెలియజేస్తుంది,ప్రస్తుత కార్మికులను గౌరవించడం అభినందనీయం ఈ కార్యక్రమం పారిశుద్ధ్య కార్మికులలో కొత్త ఉత్సాహాన్ని,నైతిక ధైర్యాన్ని నింపుతుందని కొనియాడారు,స్మృతి,సన్మానం,గొప్ప మనసుకు నిదర్శనం రాను రోజుల్లో ఇలాంటి సేవా కార్యక్రమాలు మరెన్నో నిర్వహించాలనరు,మానవ విలువలు సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించిన నాగేశ్వరావు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో విఘ్నేశ్వర కళాబృందం స్థానిక నాయకులు పట్టణ ప్రజలు తదితరులు పాల్గొన్నారు,

# టిఏ, డిఏ చెల్లింపులో అసంబద్ధ జీవోను ఉపసంహరించుకోవాలని బంజారా ఉద్యోగుల సంఘం తెలంగాణా రాష్ట్ర కన్వీనర్ దశరథ్ నాయక్

**మిర్యాలగూడ, డిసెంబర్ 11,( ప్రజాజ్యోతి ):** తెలంగాణ పంచాయతీ రాజ్ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించబడుతున్న 2వ సాధారణ ఎన్నికల విధుల్లో పాల్గొనే ఉపాధ్యాయులకు టీఏ/డిఎ రెమ్యునరేషన్ చెల్లించే విషయంలో పంచాయతీ రాజ్ శాఖ అధికారులుతీసుకవచ్చిన జీవో అసంబద్ధంగా వున్న దని అట్టి జీవోను వెంటనే ఉపసంహరించుకోవాలని బంజారా ఉద్యోగుల సంఘం తెలంగాణా రాష్ట్ర కన్వీనర్ మాలోత్ దశరథ్ నాయక్ డిమాండ్ చేశారు.గురువారం మిర్యాలగూడలోని ఎంపిడిఓ కార్యాలయం వద్ద స్టేజ్ టూ అధికారుల లతో కలిసి మాట్లాడుతూ ఉపాధ్యాయులకు చెల్లించే టిఏ/ డిఎ రెమ్యునరేషన్ విషయంలో గత 7 సంవత్సరాల కిందట అమలు పరచిన విధానాన్ని అమలు పర్చకపోగా స్టేజ్-1, స్టేజ్-2 గా పని చేస్తున్న గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు, సీనియర్ఉపాధ్యాయులకు రోజు 200 రూపాయలు చెల్లించాలని ఉత్తర్వులు జారీ చేయడం ఎంతవరకుసమంజసమని ప్రశ్నించారు.8రోజుల ఎన్నికల నిర్వహణ, 3రోజుల ట్రైనింగ్ కు కలిపి 2200నుండి 3000 వరకు



చెల్లిస్తామని ప్రకటించడం ఎంతవరకు సమంజసమన్నారు.నిబంధనల ప్రకారం వారి వేతనాల ఆధారంగా రోజుకు1000రూపాయలతో పాటు డీఏ,టీఏ కలిసి రోజు 1500 ఇవ్వాల్సి వున్నదన్నారు.ఏక మొత్తం పేరుతో రోజు 200 నుండి 300 రూపాయలు ఇస్తామనడం సరైంది కాదన్నారు. ఎన్నికల కమిషన్ గతంలో ఇచ్చిన నిబంధనల ప్రకారం ఉపాధ్యాయులకు వారి వేతన బేసిక్ ఆధారంగా టిఏ/డిఏ చెల్లించాలని డిమాండ్ చేశారు. కనీస అవగాహన లేకుండా పంచాయతీ రాజ్ అధికార్లు జీవో తీసుకువచ్చారని పిఓలకంటే స్టేజి1,స్టేజ్2 అధికారులకు తక్కువ ఇవ్వడం అవగాహన రాహిత్యమన్నారు.టిఏ/డిఏల చెల్లింపుల విషయంలో పంచాయతి అధికారులు తీసుకొచ్చిన జీవోను వెంటనే ఉపసంహరించుకోవాలని కోరారు. నిబంధనల ప్రకారం వారు సర్వీస్, హోదా ఆధారంగా డిఏ/డిఏ చెల్లించకపోతే ఉపాధ్యాయులు ఆందోళన చేస్తారని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పలువురు అధికారులు పాల్గొన్నారు.

# నాంపల్లి మండలంలో ప్రశాంతంగా ముగిసిన పోలింగ్

**నాంపల్లి, డిసెంబర్,11(ప్రజా జ్యోతి):** తొలి విడత గ్రామపంచాయతీ



ఎన్నికల్లో నాంపల్లి మండలంలో గురువారం ఉదయం 7గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు పోలింగ్ ముగిసిన అనంతరం ఓవరాల్ గా 91.16 శాతం పోలింగ్ నమోదైనట్లు నాంపల్లి ఎంపీడీవో రామకృష్ణ శర్మ వెల్లడించారు.మండలంలో మొత్తం ఓటర్లు 32,237 ఉండగా 29,388 ఓట్లు పోలింగ్ అయ్యాయి.అందులో పురుషులు 14,577, మహిళలు 14,811 ఓట్లు వేయగా 91.16శాతం ఓటింగ్ నమోదు అయింది. ఎన్నికల్లో దేవరకొండ డిఎస్పి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో పటిష్ట బందోబస్తుతో ఆయన పర్యవేక్షణలో పోలింగ్ ప్రశాంతంగా ముగిసినట్టు వెల్లడించారు. నాంపల్లి తహసీల్దార్ దేవసింగ్ మండలంలో పలు గ్రామాల పోలింగ్ కేంద్రాలను సందర్శించి పర్యవేక్షించారు. ఓటర్లకు తగిన మౌలిక సదుపాయాలు అడిగి తెలుసుకున్నారు.
సరైన సదుపాయాలు కల్పించాలని ఆదేశాలు జారీ చేశారు. యువత, పెద్దలు ,ఓటర్లు తమ వార్డులలో ఓట్లు వేసేందుకు క్యూ పద్ధతిలో క్రమశిక్షణతో తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. వృద్ధులను, దివ్యాంగులను వాహనాల్లో పోలింగ్ కేంద్రానికి తీసుకొచ్చి ఓటు హక్కు వినియోగించుకున్నందుకు పలువురు స్వచ్ఛందంగా సహాయపడ్డారు. మండలంలో 32 గ్రామపంచాయతీలో నాలుగు గ్రామపంచాయతీ అభ్యర్థులు ఎన్నికలకు ముందే ఏకగ్రీవంగా ఎన్నికైనారు. ఎన్నికల అధికారుల, పోలింగ్ సిబ్బంది,పోలీస్ సిబ్బంది తో 28గ్రామ పంచాయతీలలో సర్పంచ్, వార్డు సభ్యుల పోలింగ్ ప్రశాంతంగా ముగిసింది.

# ఆదరించండి...అభివృద్ధి చేస్తాం: వట్టె లింగమ్మయాదవ్

**మీ ఇంటి బిడ్డను.. మద్దతు ఇవ్వండి**

**వెనిగండ్ల సర్పంచ్ అభ్యర్థి వట్టె లింగమ్మయాదవ్**

**గ్రామంలో జోరుగా ఎన్నికల ప్రచారం**

**నిడమనూరు,డిసెంబర్ 11(ప్రజాజ్యోతి):** సర్పంచ్ గా తనను గెలిపిస్తే వెనిగండ్ల గ్రామాన్ని అభివృద్ధి చేస్తానని స్వతంత్ర అభ్యర్థి బలపర్చిన సర్పంచ్ అభ్యర్థి ఓట్టె లింగమ్మయాదవ్ అన్నారు. వెనిగండ్ల గ్రామస్థులతో కలిసి గురువారం ఆమె ఇంటింటా ప్రచారం చేశారు. తనకు కేటాయించిన కత్తెర గుర్తుకు ఓటు వేయాలని అభ్యర్థించారు. మౌలిక సదుపాయాల పెంపు, శానిటేషన్, తాగునీరు, వీధిదీపాలు తదితర మౌలిక సదుపాయాలు కల్పిస్తామన్నారు. ప్రతీ కుటుంబానికి సహకారంతో సంక్షేమ పథకాలను పారదర్శకంగా అందించేలా చూస్తామని హామీ ఇచ్చారు. అందరి సహకారంతో వెనిగండ్ల ఆదర్శ గ్రామ పంచాయతీగా తీర్చిదిద్దడమే లక్ష్యమన్నారు. బ్రహ్మరథం పడుతున్న ప్రజలు వెనిగండ్ల సర్పంచ్ అభ్యర్థి వట్టె లింగమ్మయాదవ్ ప్రచారం ముమ్మరం చేశారు. యువకులు, గ్రామస్థులు, వృద్ధులు అనే తేడా లేకుండా వట్టె లింగమ్మయాదవ్ బ్రహ్మరథం పడుతూ దీవిస్తున్నారు. గ్రామసమస్యలపై అవగాహన కలిగి ఉండడం, సర్పంచ్ గా గెలిపించుకుంటే అభివృద్ధి జరుగుతుందని ప్రజలు గ్రహిస్తున్నారు. ఎక్కడ ప్రచారానికి వెళ్లినా తన బిడ్డ సర్పంచ్ గా పోటీచేస్తుందన్నంత సంతోషంతో మహిళలు, వృద్ధులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.



# పోలింగ్ సరళిని పరిశీలించిన జిల్లా కలెక్టర్

**తుంగతుర్తి, డిసెంబర్ 11,(ప్రజా జ్యోతి):** సర్పంచ్ ఎన్నికల సందర్భంగా పలు మండలాల వ్యాప్తంగా ఏర్పాటుచేసిన పోలింగ్ కేంద్రాలలో పోలింగ్ సరళి ను గురువారం



జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ పరిశీలించారు. ఈ సందర్భంగా పోలింగ్ కేంద్రాల వద్ద ఉన్న సిబ్బందికి పలు సూచనలు చేశారు.

# సర్పంచి పదవి కోసం కాదు.. సేవ కోసం...సర్పంచ్ అభ్యర్థి తెలకపల్లి శంకర్

## సర్పంచ్ గా గెలిపించండి.. సమస్యలు పరిష్కరించే సేవకుడిగా మీ ముందుంటా

**నిడమానూరు, డిసెంబర్ 11,(ప్రజా జ్యోతి):** ఊరి బిడ్డగా సర్పంచ్ గా నన్ను గెలిపిస్తే ప్రతి సమస్యకు పరిష్కారం చూపే సేవకుడిగా మీ ముందు ఉంటానని తెలకపల్లి సర్పంచ్ అభ్యర్థి తెలకపల్లి శంకర్ అన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల ప్రచారంలో భాగంగా గురువారం మండల పరిధిలోని నందికొండవారిగూడెం గ్రామంలో స్వతంత్ర అభ్యర్థిగా తెలకపల్లి శంకర్ బరిలో నిలిచి గ్రామస్థులతో కలిసి ఇంటింటి ప్రచారం



నిర్వహించారు. ఈ ప్రచారంలో తెలకపల్లి శంకర్ గెలుపుకు మద్దతుగా నందికొండవారిగూడెం గ్రామం కలసికట్టుగా సేవ చేయడానికి మన ముందుకు వస్తున్న శంకర్ ను బాధ్యత ఇచ్చి గెలిపిస్తే అభివృద్ధి సంక్షేమం పారదర్శక పాలన చేస్తుందని అన్నారు. ఈ గ్రామానికి నేను అన్ని విధాలుగా సహాయ సహకారాలు అందిస్తూ ముందుకు వస్తున్నానని, నేను చేసిన సేవలను గుర్తెరిగి శంకర్ ను గెలిపించుకుంటే రానున్న రోజుల్లో ఈ గ్రామాన్ని అభివృద్ధికి మరింత అవకాశం ఉంటుందని అన్నారు. ప్రజలను ఏకం చేసి అభివృద్ధి వైపు దృష్టి సారించేలా ప్రోత్సహించేందుకు పంచాయతీ ఎన్నికల్లో స్వతంత్ర అభ్యర్థిగా భారీ మెజార్టీతో గెలిపించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామస్థులు, స్నేహితులు, బంధువు మిత్రులు,కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ గెలిస్తే గ్రామాలు అభివృద్ధి

**ఆలేరు డిసెంబర్ 11 ప్రజా జ్యోతి :** గ్రామాలలో కాంగ్రెస్ పార్టీ గెలిస్తేనే అభివృద్ధి సాధ్య పడుతుందని



కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గోళ్లను ఆంజనేయులు అన్నారు. గురువారం యాదాద్రి భువనగిరి జిల్లా మోట కొండూరు మండలం లోని దిలావర్పూర్ గ్రామంలో డోర్ టు డోర్ ఎన్నికల ప్రచారం నిర్వహించి ఈ సందర్భంగా మాట్లాడారు. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షుడు మారయ్య, ఉపాధ్యక్షుడు బాపు, శివ ,సందీప్, శ్రీధర్, జ్యోతి ,పాండు, నాగయ్య, వెంకటేష్, శ్రీకాంత్ ,పరశురాములు ,సుధీర్ ,అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

## దమ్మన్నపేటను దమ్మున్న పేటగా మారుస్తాను: సర్పంచ్ అభ్యర్థి దిబ్బలక్ష్మి

**ధర్పల్లి :డిసెంబర్/11 (ప్రజా జ్యోతి)** ధర్పల్లి మండలం దమ్మన్నపేట గ్రామం సర్పంచ్ ఎన్నికల ప్రచారం లో భాగంగా ఈరోజు తాను చేయబోయే అభివృద్ధి గురించి వివరించడం జరుగుతుంది. సర్పంచ్ అభ్యర్థి దిబ్బలక్ష్మి మాట్లాడుతూ దమ్మన్నపేట గ్రామం ఇన్ని రోజుల వరకు ఏమన్న అభివృద్ధి జరిగిందా ఒకసారి ప్రజల ఆలోచించాలి. ఈ ఎన్నికల్లో పోటీ చేసి ప్రచార నిమిత్తం గ్రామంలో వీధి వీధిన తిరగడం వలన అక్కడ సమస్యలు ఎన్ని ఉన్నాయంటే ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్నట్టుగా ఉంది పరిస్థితి గోరంగా ఉంది డ్రైనేజీ సిస్టం లేదు, శుభ్రత లేదు, ఎక్కడ చూసినా రోడ్లన్నీ గుంతలు, చెట్లపొదలు గ్రామంలో ఇండ్లవద్ద కూడా చెత్త తొలగించంలేదు అది చూస్తుంటే అభివృద్ధి కాదు కదా కనీసం కుక్కల బారి నుంచి రక్షణ కరువైంది మంచినీటి సౌకర్యం సరిగా లేదు వీధుల్లో లైట్లు సరిగా వెలగడం లేదు ఇలాంటి వాటి అన్నిటిని అభివృద్ధి చేసుకుందాం ప్రభుత్వం నుంచి వచ్చే నిధులు వాడుకొని అభివృద్ధి చేస్తానని మీకు హామీ ఇస్తునాన్నారు ఈ ఎన్నికల్లో మన గుర్తు బ్యాట్ గుర్తు బ్యాట్ గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపిస్తే నేను ఇప్పుడు చెప్పిన ప్రతి అంశం మీద ప్రతి నెలకు ఒకసారి ఒక వార్డ్ తీసుకుని ఆ వార్డులో అభివృద్ధి చేపిస్తూ ప్రభుత్వ పథకాలు అందని వారు ఎవరన్న ఉంటే ప్రత్యేకంగా తెలుసుకొని వారికి ఆ పథకాలు అందేలాగా చర్యలు తీసుకుంటానని నేను మాటిస్తున్నానన్నారు. చివరగా బ్యాట్ గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరుతున్నాను అన్నారు సమస్యలానే బంతిని బ్యాటుతో సిక్సులు, ఫోర్ లే కొడతా

## అవినీతి అంతం, అభివృద్దే నా లక్ష్యం

### – సర్పంచ్ అభ్యర్థిగా దుంపల విజయ సదానంద్



**ఇందల్వాయి డిసెంబర్/11 (ప్రజా జ్యోతి న్యూస్)** ఇందల్వాయి మండలంలోని ఇందల్వాయి గ్రామానికి చెందిన దుంపల విజయ సదానంద్ ఇంటింటి ప్రచారంలో గ్రామపంచాయతీని అభివృద్ధి పథంలోకి తీసుకువెళతానని హామీ ఇచ్చారు. సర్పంచ్ అభ్యర్థిగా గతంలో చేసిన అనుభవం ఉంది కాబట్టి ఎవరికీ ఏ అవసరాలు ఉన్న తీర్చే బాధ్యత నాదే అని విజయ సదానంద్ అన్నారు నాడు 14-12-2025 నాడు స్థానిక గ్రామపంచాయతీ ఎన్నిక ఉన్నందు. నన్ను మీతోటి సహోదరిగా ఆశీర్వదిస్తారని నా యొక్క ఆశ ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. ఇందల్వాయి గ్రామపంచాయతీని నిజమైన అభివృద్ధి కోసం ప్రజలు తమకు మద్దతు ఇవ్వాలని కోరారు. తన విజయం వ్యక్తిగత గెలుపు కాదని,అభివృద్ధికి ప్రజల ఆశయాలకు ప్రతీకగా భావిస్తానని తెలిపారు. ఇందల్వాయి గ్రామపంచాయతీ ని ప్రధానంగా పరిష్కారం కావాల్సిన సమస్యలను గుర్తించి ప్రత్యేక కార్యాచరణ ప్రణాళికతో ముందుకు సాగుతానని చెప్పారు. అన్ని కాలనీలలో మౌలిక సౌకర్యాల కల్పన, పరిసరాల శుభ్రత,కాలువల విస్తరణ, రోడ్ మరమ్మతులు, ముంపు నివారణ చర్యలు వంటి అంశాలను ప్రాధాన్యంగా తీసుకుంటానని అన్నారు. ప్రజలే తన బలం అని నమ్ముతున్నానని, వారి నమ్మకమే విజయం దిశగా నడిపిస్తుందని విజయ సదానంద్ఆశాబావాన్ని సదానంద్వ్యక్తపరిచారు. ఎవరి ఒత్తిడులూ, ఎలాంటి రాజకీయ స్వార్థాలూ లేకుండా ఇండిపెండెంట్అభ్యర్థిగా గ్రామాభివృద్ధి, ప్రజలకు నిస్వార్థ సేవ అందించడమే తన లక్ష్యమని పునరుద్ఘటించారు. ఈ నా వెనుక గ్రామ ప్రజలే నాకు అండగా నిలిచి నన్ను%ట% ముందుకు తీసుకెళ్తారని నన్ను ఆశీర్వదిస్తారని ఆ భగవంతుని ప్రార్థిస్తున్నాను

## ఆంగ్ల విభాగంలో గుజ్జరి శంకర్‌కు డాక్టరేట్ ప్రధానం



**నిజామాబాద్ రూరల్ డిసెంబర్, 11 (ప్రజా జ్యోతి)** తెలంగాణవిశ్వవిద్యాలయం ఆంగ్ల విభాగంలో రిటైర్డ్ ప్రొఫెసర్ జి.మనోజ పర్యవేక్షణలో పరిశోధక విద్యార్థి గుజ్జరి శంకర్ 'ఎ క్రిటికల్ స్టడీ ఆన్ మేజర్ తీమ్స్ అండ్ ఇశ్యూస్ ఇన్ ద సెలక్టెడ్ నావెల్స్ ఆఫ్ చేతన్ భగత్' అనే అంశంపై సమర్పించిన సిద్ధాంత గ్రంథం పై ఈరోజు మౌఖిక పరీక్ష జరిగింది. ఈ మౌఖిక పరీక్షకు ఎక్సటర్నల్ ఎగ్జామినర్‌గా కాకతీయ విశ్వవిద్యాలయం నుండి ప్రొఫెసర్ మేఘనా రావు హాజరై సిద్ధాంత గ్రంధాన్ని సమీక్షించి గుజ్జరి శంకర్ కు పీహెచ్డీ అవార్డు ప్రధానం చేయాల్సిందిగా విశ్వవిద్యాలయ అధికారులకు సూచించినారు. ఈ మౌఖిక పరీక్ష లో డీన్ ప్రొఫెసర్ లావణ్య, హెడ్ ఆఫ్ ద డిపార్టుమెంటు డాక్టర్ కె.వి.రమణ చారి,బోర్డ్ ఆఫ్ స్టడిస్ డా.సమత,ఫ్యాకల్టీ డాక్టర్ స్వామి రావు,డా.జ్యోత్స్న, పరిశోధక విద్యార్థులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పీహెచ్డీ సాధించిన గుజ్జరి శంకర్ ని వీసి టీ.యాదగిరి రావు, రిజిస్ట్రార్ ఎం.యాదగిరి, కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ ప్రొఫెసర్ సంపత్ కూమార్ ప్రత్యేకంగ అభినందించారు.

### తెలంగాణ సాంఘిక సంక్షేమ

## గురుకులలో నూతన విద్యా సంవత్సరానికై దరఖాస్తులు



**నిజామాబాద్ రూరల్: డిసెంబర్, 11( ప్రజా జ్యోతి)** తెలంగాణ ప్రభుత్వం బడుగు బలహీన వర్గాలకు చెందిన విద్యార్థినీ, విద్యార్థులకు అభివృద్ధి చెందిన ఇతర వర్గాల పిల్లలతో సమానంగా నాణ్యమైన విద్యను అందిస్తూ వారిలో సహజ సిద్ధమైన నైపుణ్యాలను వెలికితీస్తూ ఆ విద్యార్థులను 21వ శతాబ్దపు సవాళ్ళను ధీటుగా ఎదుర్కోవటానికి సిద్ధం చేస్తుంది. ఈ లక్ష్యంతో %ూజ, ూా, దీజ%, జనరల్ గురుకుల పాఠశాలలను సంక్షేమ శాఖల ద్వారా రాష్ట్రవ్యాప్తంగా నెలకొల్పింది. ఇంగ్లీష్ మీడియంలో విజయవంతంగా నడుస్తున్న ఈ గురుకుల పాఠశాలల్లో 5వ తరగతి మరియు 6వ తరగతి నుండి 9వ తరగతిలో ప్రవేశమునకై తేది. 22-02-2026 నాడు ఉదయం 11:00 గంటల నుండి మధ్యాహ్నం 01:00 గంట వరకు అన్ని జిల్లాలలో (ఎంపిక చేయబడిన కేంద్రాలలో) ప్రవేశ పరీక్ష నిర్వహించబడును. దరఖాస్తు చేసుకునే అభ్యర్థులకు సూచనలు అభ్యర్థులు తమ అర్హతలను పరిశీలించుకుని తేది. 11-12-2025 నుండి 21-01-2026 వరకు ఆన్లైన్లో రూ. 100/- రుసుము చెల్లించి దరఖాస్తు చేసుకొనవచ్చును. ఒక ఫోన్ నెంబర్ కు ఒక దరఖాస్తు మాత్రమేచేయవచ్చును. అభ్యర్థికి బదులుగా వేరేవారి ఫోటోలు పెట్టి దరఖాస్తు చేసినచో అట్టి వారిపై సెక్షన్ 416 ఆఫ్ ఐపీసీ 1860 ప్రకారం క్రిమినల్ చర్యలు చేపట్టబడును. విద్యార్థుల ఎంపికకు "పాత జిల్లా" ఒక యూనిట్గా పరిగణింపబడుతుంది. జిల్లా లోని ఏదైనా మీ సేవలో అప్లై చేసుకోవాలని తెలంగాణ గురుకుల పేరెంట్స్ అసోసియేషన్ నిజామాబాద్ జిల్లా అధ్యక్షుడు నక్క రాజేందర్ కోరారు

### బోధన్ డివిజన్ పరిధిలో కందకుర్తి పోలింగ్ సరళిని

## బందోబస్తు ఏర్పాట్లు పరిశీలించిన పోలీస్ కమీషనర్





**నిజామాబాద్ రూరల్: డిసెంబర్, 11 (ప్రజా జ్యోతి)** నిజామాబాద్ జిల్లాలోని మొదటి విడత ఎన్నికలలో భాగంగా రెంజల్ మండలంలోని కందకుర్తి జిల్లా పరిషత్ హై స్కూల్ పోలింగ్ బూత్ లను గురువారం సందర్శించిన నిజామాబాదు పోలీస్ కమీషనర్ పి.సాయి చైతన్య ఆయా పోలింగ్ బూత్ ల వద్ద బందోబస్తు ఏర్పాట్లు భద్రతా చర్యలను పరిశీలించారు. ఈ సందర్భంగా సంబంధిత అధికారులతోమాట్లాడుతూ.. ఎన్నికలు పూర్తిగా ప్రశాంత వాతావరణంలో స్వేచ్ఛాయుతంగా నిర్వహించేందుకు అవసరమైన అన్ని రకాల చర్యలను తీసుకోవాలని, సిబ్బంది అధికారులు అప్రాతంగా ఉండాలని సూచించడం జరిగింది. ప్రజలు శాంతి యూత వాతావరణం లో తమ ఓటు హక్కు ను సధ్వినియోగం పర్చుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా బోధన్ ఏ.సి.పి పి శ్రీనివాస్, రెంజల్ ఎస్సై చంద్రమోహన్ , సంబంధిత అధికారులు గలరు.

## సిరికొండ మండలంలో మైకులతో పలు గ్రామాలు శబ్దంతో నిండాయి!

**నిజామాబాద్ జిల్లా రూరల్: డిసెంబర్, 11 (ప్రజా జ్యోతి)** సిరికొండ మండలంలో రెండో విడత పంచాయతీ ఎన్నికలు చేరువవుతుండగా రాజకీయ పార్టీల మధ్య అసలే పోటీ కాదుపూర్తి జంగ్ నడిచింది. శుక్రవారం ప్రచారానికి చివరి రోజు కావడంతో బిఆర్ఎస్, బిజెపి, కాంగ్రెస్, ఇండిపెండెంట్ అభ్యర్థులు ఎవరు ఎవరికీ తీసిపోకుండా ప్రచారాన్ని పోరెత్తించారు. గ్రామాలు, బస్తీలు, తండాలు ఎక్కడ చూసినా జెండాలు,బానర్లు, ఫ్లెక్సీలతోరంగురంగులయ్యాయి. మైకులు గర్జించాయి. బీట్ డప్పులు మోగాయి. ర్యాలీలు ఊరంతా ఊపు తెచ్చాయి. ప్రచార వాహనాలు ఒకదానికొకటి పోటీగా దూసుకువెళ్తూ ఓటర్ల ఆకర్షణ కోసం పోరాడాయి. ఈ జోష్ చూసి "ఇది ఎన్నికలా%ూా% లేదా జాతరలా?" అని పెద్దలు కూడా ఆశ్చర్యపడే స్థితి!అభ్యర్థుల అగ్రెషన్ కూడా భగ్గుమంది. "మనఅభివృద్ధి!""పారదర్శక పాలన%ూా% మా చేతే!" "ఒక్క ఛాన్స్ ఇవ్వండి%ూా% గ్రామాన్ని మార్చేస్తాం!"అంటూ ప్రతి ఇంటి ముందు ధైర్యంగా నిలబడి ఓటర్లను ఒప్పించే ప్రయత్నం చేశారు. గురువారంసాయంత్రం వరకు సిరికొండ మండలంలో శబ్దాలే శబ్దాలు%ూా% జెండాలే జెండాలు%ూా% జనమే జనం. చిన్న గ్రామాల్లో కూడా ప్రచారం టాప్ గేర్ లో నడవడంతో గ్రామస్తులు బయటకు వచ్చి ప్రచార రచ్చను వీక్షిస్తూ సంతోషపడ్డారు. పార్టీ నేతలు, కార్యకర్తలు, అనుచరులు ు అందరూ చివరి క్షణం వరకు గ్యాప్ ఇవ్వకుండా హడావుడి చేశారు. ఎవరి ప్రచారానికి ఎంత రద్దీ? ఎవరి అజెండాకు ఎంత ఆకర్షణ? ఎవరి మాటలకే ఎక్కువ కరెంట్? అన్నది ఓటర్ మనసులో ఉంచి అంచనా వేయడానికి కూడా స్థలం లేకుండా హాట్‌గా సాగింది ప్రచారం. ఇక ఓటర్లు మాత్రం ముక్కుసూటిగా స్పందిస్తున్నారు"ఎవరు పని చేస్తే%ూా% వాళ్లకే మా ఓటు!"ఎవరి మీద నమ్మకం పెడతారో, ఎవరి చేతిలో సిరికొండ గ్రామాల భవిష్యత్తు పెట్టబోతున్నారో వచ్చే రెండు రోజుల్లో భవిష్యత్తు తేలుతుంది.

### శ్రీ మద్ భగవత్ గీత దీక్ష

## గాయత్రి మృత్యుంజయ విశిష్ట యజ్ఞ మహోత్సవం



**ఆర్మూర్, డిసెంబర్11 (ప్రజాజ్యోతి)** ఆర్మూర్ మండలంలోని అంకాపూర్ వైదిక ధ్యాన యోగ కేంద్రం లో 3వ రోజు భగవద్గీత పారాయణం, మృత్యుంజయ విశిష్ట మహా యజ్ఞాన్ని గురువారం రోజున ఘనంగా నిర్వహించారు. మూడవ రోజు ప్రవచనంలో భాగంగా పరమ పూజ్యులు శ్రీ శ్రీ శ్రీ శ్రీధరానంద భారతీ స్వామి, వైదిక పురోహితులు శ్రీ శ్రీ శ్రీ వేద పునీతానంద స్వామీజీలు మూడవ అధ్యాయము చదివి భక్తులకు వినిపించారు. యజ్ఞ కార్యక్రమ అనంతరం స్వామి వారు ప్రవచనం చేస్తూ యజ్ఞం యొక్క వైశిష్ట్యాన్ని తెలియచేశారు. యజ్ఞార్థం చేసే కర్మతప్ప మిగిలిన కర్మలన్నీ మనిషిని బంధంలో పడేస్తాయని, సాంసారిక బంధనాల నుండి బయటపడాలంటే కేవలం యజ్ఞమే శరణ్యమని అన్నారు. యజ్ఞానికి దేవతలకు మధ్య ఉన్న సంబంధాన్ని వివరిస్తూ 33 దేవతలయిన ద్వాదశ ఆదిత్యులు, అష్టవసువులు, ఏకాదశరుద్రులు , ఇంద్రుడు,ప్రజాపతి గురించి వివరించారు. కడుపులో వేసిన ఆహారం పిండాన్ని అనగా శరీరాన్ని నడిపిస్తే , కుండంలో వేసిన ఆహుతులు బ్రహ్మాండాన్ని నడిపిస్తాయని తెలియచేశారు. యజ్ఞం ద్వారా దేవతలు ప్రసన్నం అవుతారని, సమస్త కోరికలు తీర్చే సాధనం యజ్ఞమే అని అన్నారు. యజ్ఞం చేసిన తర్వాత మిగిలిన శేషం ఎవరయితే భుజిస్తారో వారు సర్వపాపాల నుండి విముక్తులవుతారు అని తెలిపారు. ఈ సత్కార్యంలో అంకాపూర్, నిజామాబాద్, ఆర్మూర్, భీంగల్ తదితర గ్రామాల నుండి విచ్చేసిన దంపతులు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

### ఓటింగ్ కేంద్రాల్లో

## వైద్య శిబిరాల ఏర్పాటు







**భిక్కనూరు, డిసెంబర్ 11(ప్రజాజ్యోతి)** భిక్కనూరు మండలం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో వైద్యాధికారి దివ్య ఆదేశాలతో అన్ని పోలింగ్ కేంద్రాలలో వైద్య శిబిరాలను ఏర్పాటు చేయడం జరిగింది. వైద్య విస్తరణ అధికారి వెంకటరమణ ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎంలు మరియు ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## మద్యం తాగుతూ పడి వ్యక్తి మృతి



**నిజాంసాగర్ ప్రజా జ్యోతి డిసెంబర్ 11** మద్యం సేవిస్తూ మద్యం మత్తులో పర్మిట్ రూములో అకస్మాత్తుగా పడి వ్యక్తి మృతి చెందిన ఘటన నిజాంసాగర్ మండలంలో బుధవారం రాత్రి చోటుచేసుకుంది. ఎస్ఐ శివకుమార్ తెలిపిన వివరాల ప్రకారం.. మండలంలోని వడ్డేపల్లి గ్రామానికి చెందిన మంగలి సాయిలు (40) నిజాంసాగర్ వైన్స్ పర్మిట్ రూమ్ లో మద్యం సేవిస్తూ మత్తులోకి జారుకుని ఒక్కసారిగా పడి మృతి చెందాడు. మృతుని అన్న ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

## శాంతియుత వాతావరణంలో ఎన్నికలు జరుపుకోవాలి





**ఎల్లారెడ్డి డిసెంబర్ -11 (ప్రజా జ్యోతి)** గ్రామపంచాయతీ ఎన్నికలను ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని ఎల్లారెడ్డి ఎస్ఐ బొజ్జ మహేష్ అన్నారు. గురువారం ఎల్లారెడ్డి మండలంలోని కళ్యాణి, తిమ్మారెడ్డి, అన్నసాగర్ గ్రామాలలో గ్రామస్తులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలందరూ ఎన్నికల నిబంధనలు విధిగా పాటించాలని పేర్కొన్నారు. పోటీలో ఉన్న అభ్యర్థులు ఎన్నికల ప్రచారం సాఫీగా నిర్వహించుకోవాలన్నారు ఎన్నికల అనంతరం ఊరేగింపులు జరుపకూడదని సూచించారు. శాంతి భద్రతలకు విగతం కలిగిస్తే ఎటువంటి హెచ్చరించారు. ప్రచారాలు ముగిసిన తర్వాత విధుల్లో పంచాయతీ పరిధిలో ఎటువంటి అల్లర్లకు పాల్పడదంటూ సూచించారు. అభ్యర్థులు ఓటర్లు సమన్వయం పాటిస్తూ శాంతియుత వాతలను తమ ఓటు హక్కును వినిందించుకోవాలని కోరారు.

## ఆశీర్వదించండి..ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతా..

### – సర్పంచ్ అభ్యర్థి మేంగారం నాగలక్ష్మి శ్రీనివాస్

### – "అభివృద్ధి చేస్తా ఆశీర్వదించండి"



**నిజాంసాగర్ ప్రజా జ్యోతి డిసెంబర్ 11** నిజాంసాగర్ మండలం మాగి గ్రామ సర్పంచ్ అభ్యర్థి మేంగారం నాగలక్ష్మి శ్రీనివాస్ మాట్లాడుతూ.. ఒక్కసారి సేవ చేసే అవకాశం ఇవ్వండి. మన గ్రామాన్ని అభివృద్ధి దిశగా ముందుకు తీసుకెళ్తాను" అని తెలిపారు. గ్రామంలో డ్రైనేజీలు, ఇంటర్నల్ సీసీ రోడ్లు, వీధిదీపాలు ఏర్పాటు చేసి గ్రామాన్ని కాంతుల మయం చేస్తానని తెలిపారు. తాగునీటి కోసం మినరల్ వాటర్ ప్లాంట్ ఏర్పాటు చేయాలని హామీ ఇచ్చారు. పోచమ్మకొత్త గల్లి కాలనీలో ఉన్న డ్రైనేజీ సమస్యను ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లి త్వరగా పరిష్కరిస్తానని గ్రామస్తులకు భరోసా ఇచ్చారు. గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దేందుకు నేను సిద్ధంగా ఉన్నాను. మీరు ఆశీర్వదించి గెలిపించాలి" అని గ్రామస్తులను కోరారు.



### చేద్మల్ అగ్ని ప్రమాద బాధితులకు

## వెంటనే సహాయం కల్పించలాని సిపిఎం డిమాండ్

**గాంధారి, డిసెంబర్ 11 (ప్రజాజ్యోతి)** చేద్మల్ గ్రామంలో జరిగిన అగ్ని ప్రమాదంలో ఇల్లంతా దగ్ధమై తీవ్ర నష్టం చెందిన బాధిత కుటుంబాలను ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలని సిపిఎం పార్టీ డిమాండ్ చేసింది. గురువారం జరిగిన పరామర్శ కార్యక్రమంలో సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మోతి రామ్ నాయక్ మాట్లాడారు. అగ్ని ప్రమాదం గ్యాస్ సిలిండర్ పేలడంతో సంభవించిందని, దాదాపు 20 లక్షల మేర నష్టం జరిగినట్లు ఆయన తెలిపారు. పేద కుటుంబం కనీసం కట్టుబట్టలు కూడా లేకుండా విలవిలలాడుతున్న పరిస్థితిని అధికారులు తక్షణం గమనించాలని కోరారు. బాధిత కుటుంబానికి వెంటనే తిండి, బట్టలు, నివాస ఏర్పాట్లు చేయాలని, ఇండిరమ్మ ఇల్లు కేటాయించే చర్యలు చేపట్టాలని మోతి రామ్ నాయక్ ప్రభుత్వాన్ని కోరారు. తక్షణ సహాయకంగా కనీసం 2 లక్షల ఆర్థిక సహాయం అందించాలని ఆయన డిమాండ్ చేశారు. గ్యాస్ సిలిండర్ కారణంగా ప్రమాదం జరిగిందన్న నేపథ్యంలో హెచ్‌పి గ్యాస్ కంపెనీ ద్వారా లభించే 20 లక్షల ఇన్సూరెన్స్ బాధితులకు వచ్చేలా ప్రభుత్వ అధికారులు చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గిరిజన సంఘం జిల్లా కార్యదర్శి ప్రకాష్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.



# మల్లన్నకు భక్తుడి వెండి కానుక

– అమీన్పూర్‌కు చెందిన తుమ్మల చంద్రశేఖర్ రెడ్డి విరాళం





**కొమురవెల్లి, డిసెంబర్ 11 (ప్రజా జ్యోతి):-** శ్రీ మల్లికార్జున స్వామి వారి దేవాలయానికి గురువారం రోజు అమీన్పూర్ వాస్తవ్యులు తుమ్మల చంద్రశేఖర్ రెడ్డి భక్తి భావంతో స్వామివారికి వెండి వస్తువులను విరాళంగా అందించారు. సుమారు 500 గ్రాముల వెండి వస్తువులను తూకం వేసి ఆలయ కార్యనిర్వాహణాధికారి టంకాశాల వెంకటేష్‌కు అందజేసి దేవాలయ రసీదును పొందారు. ఈ కార్యక్రమంలో ఆలయ ప్రధాన అర్చకులు మహాదేవుని మల్లికార్జున్, అర్చకులు చిన్న మల్లికార్జున్, మనోహర్, శివప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# అయిదేండ్ల కాలానికి అగ్రిమెంటు నీ ఓటు



**చిన్నకోడూరు, డిసెంబర్11,(ప్రజా జ్యోతి):-** అయిదేండ్ల కాలానికి అగ్రిమెంటు నేడు ఆగమాగమై నీ ఓటు అమ్ముకోకు అంటూ లిటిల్ ఫ్లవర్ స్కూల్ ఆధ్వర్యంలో ఓటర్లకు అవగాహన సదస్సు నిర్వహించారు. మండల కేంద్రంలోని ప్రధాన చౌరస్తాలలో వజ్రాయుధం ఓటు దాన్ని వృథా చేసుకోకు అంటూ ఫ్ల కార్డులు పట్టుకొని అవగాహన కల్పించారు. పాఠశాల ప్రిన్సిపల్ రెడ్డి సురేందర్ రెడ్డి మాట్లాడుతూ ఓటు కేవలం హక్కు కాదని భవిష్యత్తుని తీర్చిదిద్దే ఆయుధమన్నారు. ప్రతి యువకుడు బాధ్యతగా ఓటు వేయాలని కోరారు. కార్యక్రమంలో పాఠశాల అధ్యాపక బృందం ఉన్నారు.



# ప్రశాంత వాతావరణంలో పోలింగ్

– ఎన్నికల అధికారి జిల్లా కలెక్టర్ హైమావతి



**రాయపోల్, డిసెంబర్ 11 (ప్రజాజ్యోతి) :** రాయపోల్ మండలంలోని మంతూరు గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల, అనాజిపూర్ గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో ఓటింగ్ సరళిని జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ కె. హైమావతి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రాయపోల్ మండలాల్లోని మొదటి విడత గ్రామపంచాయతీ ఎన్నికల ఓటింగ్ సరళి ప్రశాంత వాతావరణంలో కొనసాగుతుంది. మధ్యాహ్నం ఒంటిగంట వరకు ఓటర్లు క్యూ లైన్ లలో ఉంటే వారికి మాత్రమే అనుమతించాలని కొత్త వారిని అనుమతి నిరాకరించాలని అధికారులకు తెలిపారు. ఓటింగ్ ప్రక్రియ ముగిసిన తరవాత బ్యాలెట్ బాక్స్ కి లాక్ వేసి సీల్ వెయ్యాలని, లంచ్ చేసాక 2 గంటలకు కౌంటింగ్ ప్రక్రియ మొదలు పెట్టాలని కౌంటింగ్ సెంటర్ లో ఏజెంట్లు, పోలింగ్ సిబ్బందికి ఎవ్వరు కూడా ఫోన్ అనుమతి లేదని తెలిపారు. స్టేట్ ఎలక్షన్ కమిషన్ నియమావళి ప్రకారం కౌంటింగ్ ప్రక్రియ అత్యంత పారదర్శకంగా నిర్వహించాలని ఆదేశించారు. కౌంటింగ్ ప్రక్రియలో పై అధికారుల అనుమతి తర్వాతనే పలితాలు విడుదల చెయ్యాలని సిబ్బందికి తెలిపారు.

# ప్రజా ప్రభుత్వంలో సంక్షేమానికి పెద్ద పీఠం

**జహీరాబాద్, డిసెంబర్ 11( ప్రజా జ్యోతి న్యూస్ )** గురువారం బూర్తిపాడు గ్రామంలో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి కిష్ట రెడ్డికి మరియు వార్డు మెంబర్లకు మద్దతుగా ఎన్నికల నిమిత్తం ఇంటింటి ప్రచారం చేయడం జరిగింది. ఎన్నికల ప్రచారంలో ముఖ్య అతిధిగా జహిరాబాద్ నియోజకవర్గ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు అస్మా పాల్గొని ప్రజలతో మాట్లాడుతూ.. ప్రజా ప్రభుత్వం అయినటు వంటి కాంగ్రెస్ పార్టీ ప్రజలకు కావలసిన అవసరాలను గుర్తించి రైతులకు మహిళలకు, యువతకు, పేద బడుగు బలహీన మైనారిటి వర్గాల వారికి సమన్యాయం చేయాలన్న సంకల్పంతో అనేక పథకాలను ప్రవేశ పెట్టడం జరిగిందని అన్నారు. ప్రతి గ్రామంలో ప్రజా ప్రభుత్వం చేపట్టిన పథకాలను వివరించి ఓటర్లకు వివరించాలని అన్నారు. ఈ కారిక్రమంలో గ్రామ నాయకులు హనుమంత్ రెడ్డి, ఇస్మాయిల్, ఇమ్రాన్, అర్షియా, అశోక్ కుమార్, కార్యకర్తలు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



## గెలుపే ధ్యేయంగా
# ప్రచారంలో దూసుకుపోతున్న మల్గి గ్రామం

– బిఆర్ఎస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి బడక బసమ్మ గుండప్ప



**జహీరాబాద్, డిసెంబర్ 11(ప్రజా జ్యోతి న్యూస్ )** నియోజకవర్గ న్యాల్కల్ మండల ఫారిధిలో గల మల్గి గ్రామ బిఆర్ఎస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి బడక బసమ్మ గుండప్ప వార్డ్ సభ్యులకు గెలిపించాలి ఇంటింటి ప్రచారం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సర్పంచ్ అభ్యర్థి బడక బసమ్మ గుండప్ప వార్డ్ సభ్యులు మాజీ సర్పంచ్ జట్గొండ మారుతీ మాజీ ఎంపీటీసీ శివానంద శ్రీపతి మాజీ ఆత్మ కమిటీ డైరెక్టర్ బడక రాజు బిఆర్ఎస్ పార్టీ గ్రామ అధ్యక్షులు సిద్ధారెడ్డి మాజీ వార్డ్ సభ్యులు చెన్ను బేగం ముజామిల్ మైనార్టీ నాయకులు అఖిల్ మియా షకీల్ యువజన నాయకులు సంగమేష్ గోపాల్ సంజు పండిత్ నవీన్ సిద్దు శ్రీకాంత్ మారుతి మహేష్ ఆకాష్ తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యోగం వదిలి ఊరి సేవకై

– కొమురవెల్లి ప్రచారంలో 'లేడీస్ పర్స్' జోష్

– ఆశీర్వదిస్తే అభివృద్ధి చేసి చూపిస్తా – సర్పంచ్ అభ్యర్థి స్వాములపల్లి వసంత కనకచారి





**కొమురవెల్లి, డిసెంబర్ 11 (ప్రజా జ్యోతి):-** పుట్టిన ఊరంటే ప్రేమ, గ్రామాభివృద్ధి పట్ల ఆసక్తి ఈ రెండు కలిస్తే ఏ వ్యక్తినైనా ప్రజాసేవ వైపు తీసుకెళ్తాయి. అలాంటి భావంతోనే ఉన్నత విద్యతో మంచి ఉద్యోగం చేస్తున్నప్పటికీ, ఆ ఉద్యోగాన్ని పక్కన పెట్టి పూర్తిగా గ్రామ సేవకే అంకితమవుతూ కొమురవెల్లి సర్పంచ్ అభ్యర్థిగా స్వాములపల్లి వసంత కనకచారి బరిలోకి దిగారు. 'లేడీస్ పర్స్' గుర్తుతో ప్రచారంలో తనదైన ప్రభావాన్ని చూపిస్తున్నారు.సమాజ సేవ పట్ల నిబద్ధతతో, గ్రామంలో నెలకొన్న సమస్యలను ప్రత్యక్షంగా చూసి అర్థం చేసుకుని, వాటికి పరిష్కార మార్గాలు చూపగలిగే వ్యక్తి అవసరం ఉందన్న గ్రామస్తుల అభిప్రాయానికి అనుగుణంగా వసంత కనకచారి ముందుకు వచ్చారు. గ్రామ ప్రజల అభిరుచులు, అవసరాలు, సమస్యలు ఏంటో తెలుసుకునేందుకు వివిధ వాడల్లో పర్యటిస్తూ ప్రజలను ప్రత్యక్షంగా కలుసుకుంటున్నారు.యువత నుంచి పెద్దల వరకు ఆమె ప్రచారానికి మంచి ఆదరణ లభిస్తోంది. గ్రామాభివృద్ధి, పారదర్శక పరిపాలన, తాగునీటి సమస్యలు, సానిటేషన్, మౌలిక వసతులు వంటి అంశాలపై ప్రజలతో చర్చిస్తూ తన ప్రణాళికలను వివరించారు. ప్రతి ఇంటిని సందర్శిస్తూ గ్రామ సమస్యలకు శాశ్వత పరిష్కార మార్గాలను ప్రజలకు తెలియజేస్తున్నారు.నన్ను ఆదరించి ఆశీర్వదిస్తే, మా గ్రామాన్ని అభివృద్ధిలో ముందుకు తీసుకెళ్లి చూపిస్తా. ఎవరికి ఏ కష్టం వచ్చినా వెంటనే అందుబాటులో ఉంటా" అని వసంత కనకచారి తెలిపారు. అభివృద్ధిపై స్పష్టమైన దృష్టి, గ్రామ సేవపై అంకితభావం ఆమె ప్రచారానికి కొత్త ఊపు ఇచ్చాయి.ఎన్నికల వేడి మధ్య ప్రచారానికి ప్రత్యేక ఆకర్షణ సర్పంచ్ ఎన్నికలు సమీపిస్తున్న వేళ గ్రామంలో ప్రచార జోరు పెరిగింది. ఈ నేపథ్యంలో వసంత కనకచారి నిర్వహిస్తున్న ప్రచారం గ్రామంలో చర్చనీయాంశంగా మారింది. ప్రజలతో నేరుగా సంభాషిస్తూ, వారి సమస్యలను వినుతూ ముందుకు సాగుతున్న ఆమె పర్యటనలు ప్రత్యేక దృష్టిని ఆకర్షిస్తున్నాయి. కొమురవెల్లి ప్రజలు 'లేడీస్ పర్స్' గుర్తుకు అధిక సంఖ్యలో మద్దతు తెలపాలని, తమ ఆశీర్వాదంతో గ్రామ అభివృద్ధి సాధ్యమవుతుందని స్వాములపల్లి వసంత కనకచారి ప్రజలను కోరారు.

# అవకాశం ఇవ్వండి అభివృద్ధి చేసి చూపిస్తా

– ప్రచారంలో అడుగడుగునా నిరాజనం – రాజ మల్లేశంకు పెద్ద ఎత్తున ప్రజల మద్దతు

– గ్రామ అభివృద్ధే లక్ష్యంగా పనిచేస్తా – అచ్చుమాయిపల్లి గ్రామ సర్పంచ్ బత్తుల రాజమల్లేశం







**దుబ్బాక ప్రతినిధి, డిసెంబర్ 11 (ప్రజా జ్యోతి)** అచ్చుమాయిపల్లి గ్రామ సర్పంచ్ అభ్యర్థిగా బరిలో నిలిచిన బత్తుల రాజ మల్లేశం కు పెద్ద ఎత్తున ప్రజలు నిరాజనం పడుతున్నారు. అంతే కాకుండా ప్రచారంలో పెద్ద ఎత్తున దూసుకుపోతుండడం గెలుపు ఖాయం అని గ్రామస్తులు అంటున్నారు. ప్రజలకు సేవ చేసుకునేందుకు ఎన్నికల్లో పోటీ చేయడం జరుగుతుందని ప్రజలు అవకాశం ఇస్తే ఐదేళ్లపాటు రుణపడి ఉండి సేవ చేస్తానని అచ్చుమాయిపల్లి గ్రామ సర్పంచ్ అభ్యర్థి బత్తుల రాజమల్లేశం అన్నారు. గురువారం రోజున గ్రామస్తులతో కలిసి ఇంటింటా ప్రచారాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... గ్రామ ప్రజలకు సేవ చేయడమే తన లక్ష్యంగా ముందుకు రావడం జరిగిందని, గ్రామ ప్రజలు ఆశీర్వదించి ఒక్కసారి అవకాశాన్ని ఇస్తే ఐదు సంవత్సరాల పాటు ప్రజలకు సేవ చేస్తానని వారన్నారు. ప్రజలకు సేవ చేయాలని లక్ష్యంతో మీ ముందుకు రావడం జరిగిందని మీ ఆశీర్వాదంతో నాకు ఓటు వేసి గెలిపిస్తే గ్రామ ప్రజల రుణం తీర్చుకుంటానన్నారు. గ్రామంలో డ్రైనేజ్ సమస్య, వీధిలైట్లు, సిసి రోడ్లు, మంచినీటి కొరత, అనేక సమస్యలు నెలకొన్నాయని ఒకసారి అవకాశం ఇస్తే సమస్యల్ని త్వరగా పరిష్కరించి దుబ్బాక మండలంలోనే అచ్చుమాయిపల్లి గ్రామన్నీ ఆదర్శ గ్రామపంచాయతీగా తీర్చిదిద్దుతానాని అన్నారు. అంతేకాకుండా యువకులు చదువుకునేందుకు గ్రంథాలయం ఏర్పాటు చేస్తానన్నారు. గ్రామ అభివృద్ధి యువతతోనే సాధ్యమైతుందని అలాంటి నన్ను మీరందరూ ఆదరించి కత్తెర గుర్తుపై ఓటేసి గెలిపించాలన్నారు. అంతేకాకుండా రైతులకు ఏలాంటి ఇబ్బంది లేకుండా రైతు కల్లాలను కూడా ఏర్పాటు చేస్తానన్నారు. మీరు వేసే ఓటు ఎంతో అమూల్యమైందని మీ ఓటును అమ్ముకోకుండా గ్రామన్నీ అభివృద్ధి చేసే నాయకునికి ఆలోచించి ఓటు వేయాలని ఆయన కోరారు. అచ్చుమాయిపల్లి గ్రామ ప్రజలంతా ఆలోచించి యువ నాయకుడు అయిన నన్ను మీ అమూల్యమైన ఓటు కత్తెర గుర్తుపై వేసి గెలిపించాలని కోరారు.

## మండలలోఎన్నికల ప్రచారం నిర్వహించిన
# ఎమ్మెల్యే మాణిక్ రావు డిసిఎంఎస్ చైర్మన్ శివకుమార్





**జహీరాబాద్, డిసెంబర్ 11( ప్రజా జ్యోతి న్యూస్)** సర్పంచ్ ఎన్నికల సందర్భంగా జహీరాబాద్ మండలం ఖసీంపూర్, శేఖాపూర్ తండా, శేఖాపూర్ గ్రామాలలో బి.ఆర్.ఎస్ అభ్యర్థులు తరపున శాసనసభ్యులు కొనింటి మాణిక్ రావు డిసిఎంఎస్ చైర్మన్ శివకుమార్ మండల పార్టీ అధ్యక్షులు తట్టు నారాయణ, మాజి మున్సిపల్ చైర్మన్ తంజిం, మాజి ఆత్మ చైర్మన్ లు విజయ్ కుమార్, పెంటా రెడ్డి నాయకులతో కార్యకర్తలతో సమావేశాలు నిర్వహించి బిఆర్ఎస్ పార్టీ బలపరచిన అభ్యర్థల గెలుపు కొరకు కృషి చేయాలని, అనంతరం విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే చైర్మన్ మాట్లాడుతూ యూరియా కోసం రైతుల అగచాట్లు, బోనస్ బకాయిలు, రైతు భరోసా ఎగవేత, చాలిచాలని కరెంటు, మద్దతు ధర లేకపోవడం వల్ల రైతులు తీవ్ర ఆందోళనలో ఉన్నారని అన్నారు. మహిళలకు 2500, వృద్ధులకు 4000, తులం బంగారం, నిరుద్యోగులకు 2లక్షల ఉద్యోగాలు విద్యార్థు లకు విద్యా బరోసా విద్యార్థినులకు స్కూటీలు ధాన్యానికి బోనస్, గ్యాస్ సబ్సిడీ వంటి హామీలు అమలు చేయకుండా ఓట్లు అడిగే నైతికత కాంగ్రెస్ పార్టీకి లేదని ఘాటుగా విమర్శించారు.

## ఘనంగా తెలంగాణ రాష్ట్ర సెట్విన్
# కార్పొరేషన్ చైర్మన్ గిరిధర్ రెడ్డి జన్మదిన వేడుకలు



**జహీరాబాద్, డిసెంబర్ 11( ప్రజా జ్యోతి న్యూస్ )** జనహృదయనేత,బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి మన ప్రియతమ నాయకులు తెలంగాణ రాష్ట్ర సెట్విన్ కార్పొరేషన్ చైర్మన్ యన్.గిరిధర్ రెడ్డి జన్మదినం పురస్కరించుకుని పట్టణంలో ఐ.బి.గెస్ట్ హౌస్ సమీపంలో గురువారం ఘనంగా నిర్వహించి కేక్ కట్టింగ్ చేసిన అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వ హించారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ మంకాల్ సుభాష్, యూత్ కాంగ్రెస్ అసెంబ్లీ అధ్యక్షుడు పట్లోళ్ళ.నాగిరెడ్డి, కాంగ్రెస్ పార్టీ మైనార్టీ సెల్ అధ్యక్షుడు జమిలాలోద్దిన్, టౌన్ మైనార్టీ అధ్యక్షుడు జావీద్, యూత్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు జాఫర్,మాజీ కౌన్సిలర్లు రాజశేఖర్, మహీపాల్ రెడ్డి, మోతిరాం నాయక్, బెజుగం. సతీష్, రాములు నేత, అక్తర్ గోరి, ఇనాయత్, నాగేష్, జహంగీర్, యూత్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు ప్రతాప్ రెడ్డి, అశ్విన్ పాటిల్, మల్లికార్జున్, సీనియర్ నాయకులు అల్లీపూర్ సుభాష్ రెడ్డి, శాంత్ కుమార్, కప్పాడ్ మహేందర్, సంజీవరెడ్డి రెడ్డి, బర్కత్, అక్రం, ఇస్మాయిల్, యూత్ రాష్ట్ర కార్యదర్శి హర్షవర్ధన్ రెడ్డి, యూత్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శులు జగదీశ్వర్ రెడ్డి, గోవర్ధన్ రెడ్డి, యూత్ కాంగ్రెస్ లీగల్ సెల్ జిల్లా చైర్మన్ నథానెయల్, సంతోష్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, యూత్ కాంగ్రెస్ %ఁ% యన్.యస్.యూఐ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఈవీఎంల గోదామును
# పరిశీలించిన జిల్లా కలెక్టర్



**కొండపాక డిసెంబరు 11( ప్రజా జ్యోతి):-** కొండపాక మండలకేంద్రంలోని ఏఎంసి గోదాం లో గల ఈవిఎం గోదాం ను జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ కె హైమావతి గురువారం క్షేత్రస్థాయిలో సందర్శించారు. రెవెన్యూ, గుర్తింపు పొందిన రాజకీయ పార్టీ ప్రతినిధులతో కలిసి గోదాం ను తెరిచారు. గోదాం లోనీ కాలం చెల్లిన 5 బ్యాలెట్ యూనిట్లు, 6 కంట్రోల్ యూనిట్స్ లను ఎలక్షన్ కమిషన్ ఆఫ్ ఇండియా కు అందజేయనున్నట్లు తెలిపారు. అనంతరం డోర్ సీల్ వేసారు. కలెక్టర్ వెంట ఏ ఓ రాజ్ కుమార్, తహసిల్దార్ మల్లికార్జున్ రెడ్డి, రాజకీయ పార్టీ ప్రతినిధులు తదితరులు ఉన్నారు.

## లచ్చగౌడ్ చిత్రపటానికి
# నివాళులు అర్పించిన చెరుకు శ్రీనివాస్ రెడ్డి



**తొగుట డిసెంబర్ 11,(ప్రజాజ్యోతి):-** తొగుట మండలం తుక్కాపూర్ గ్రామంలో ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన దూలం లచ్చగౌడ్ దశదినకర్మను గురువారం నిర్వహించగా దుబ్బాక నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ చెరుకు శ్రీనివాస్ రెడ్డి లచ్చగౌడ్ చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు. లచ్చగౌడ్ లేని లోటు ఆ కుటుంబానికి తీరని లోటు అని, కుటుంబ సభ్యులు ధైర్యంగా ఉండాలని మృతుని కుటుంబ సభ్యులను ఓదార్చారు. పరామర్శించిన వారిలో తొగుట మండల మార్కెట్ కమిటీ చైర్మన్ చెరుకు విజయ్ రెడ్డి (అమర్), గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బర్రెంకల స్వామి, కాంగ్రెస్ పార్టీ నాయకులు చిక్కుడు గోపాల్, దుర్గయ్య, గ్రామస్తులు పెద్ద పాల్గొన్నారు.

## గ్రాండ్ క్రిస్మస్ వేడుకలలో పాల్గొన్న యువనేత దొడ్ల రామకృష్ణ గౌడ్



**కూకట్ పల్లి, డిసెంబర్ 11 (ప్రజాజ్యోతి) :** శేరిలింగం పల్లి నియోజక వర్గం, అల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని ఇంద్రాహిల్స్ కాలనీలోని జెరూసలేం ప్రేయర్ చర్చ్ ఆధ్వ ర్యంలో బుధవారం రాత్రి అత్యంత ఘనంగా నిర్వహించిన గ్రాండ్ క్రిస్మస్ వేడుకలకు ముఖ్య అతిథిగా యువనేత దొడ్ల రామకృష్ణ గౌడ్ హాజరై క్రిస్టియన్ సోదరులతో కలిసి వేడుకలలో పాల్గొనడం జరిగింది. కార్యక్రమంలో భాగంగా చిన్నారులు పాటలు, డాన్సలతో ఎంతో అందంగా నృత్య ప్రదర్శనలు ఇచ్చి అలరించారు. ఈ సందర్భంగా యువనేత మాట్లాడుతూ డివిజన్‌లో ఉన్న క్రైస్తవ సోదర సోదరీమణులు అందరికి క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియచేసారు. కార్యక్రమంలో పాస్టర్ రెవ.ఎం.రాజు, మమతారాజ్, దాతి రమేష్, నిరంజన్, సంగారెడ్డి, సూరిబాబు, భారత్ గౌడ్, శ్యామ్, శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి కోసం కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించండి





- చేవెళ్ల కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ పామెన భీమ్ భరత్
- గొల్లగూడలో చెవుల నిర్మల నర్సింలుకు ఓటు వేసి గెలిపించాలని ప్రచారం

**చేవెళ్ల డిసెంబర్ 11(ప్రజాజ్యోతి) :** గ్రామాల అభివృద్ధికి ప్రజలంతా కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులను గెలిపించాలని చేవెళ్ల నియోజకవర్గ ఇన్చార్జ్ పామెన భీమ్ భరత్ అన్నారు. చేవెళ్ల మండలం గొల్లగూడ గ్రామంలో కాంగ్రెస్ బలపరిచిన అభ్యర్థి చెవుల నిర్మల నర్సింలు ప్రచార కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా భీమ్ భరత్ మాట్లాడుతూ... పదేళ్లు అధికారంలో ఉన్న బిఆర్ఎస్ పార్టీ గ్రామాలలో ఒక్క డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు నిర్మించలేదని కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ప్రతి గ్రామంలో ఇల్లు లేని నిరుపేదలకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేశారని సకాలంలో వాటి నిర్మాణానికి నిధులు మంజూరు చేశారన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వం గ్రామాల అభివృద్ధిని పట్టించుకోలేదని గ్రామాలు అభివృద్ధికి ఆమడ దూరంలో నిలిచిపోయాయి అన్నారు. గ్రామాలు అభివృద్ధి చెందాలంటే కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమవుతుందని కావున ప్రజలంతా కాంగ్రెస్ బలపరిచిన అభ్యర్థులను గెలిపించాలని గ్రామాల అభివృద్ధికి తోడ్పాటు అందించాలని ప్రజలకు పిలుపునిచ్చారు. ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పిస్తామని 200 యూనిట్ల ఉచిత విద్యుత్ పది లక్షల ఆరోగ్యశ్రీ 500 కే సిలిండర్ 2 లక్షల రుణమాఫీ లాంటి ఇచ్చిన హామీలను నెరవేర్చమని దేశంలో ఎక్కడ లేని విధంగా రేషన్ పై సన్న బియ్యం ఇస్తున్నామని తెలిపారు. నియోజకవర్గ అభివృద్ధికి అహర్నిశలు కృషి చేస్తున్నామని చెవుల నిర్మల నరసింహులు ను ఆశీర్వదించి గెలిపించాలని ప్రజలను కోరారు. కత్తెర గుర్తుకే ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలన్నారు. ఈ కార్యక్రమంలో చెవుల గుజిరయ్య, కర్రినోల్ల సత్తయ్య, దోసాడ వెంకటేష్, శంకరయ్య, మోతి శ్రీశైలం పాతేపురం వాసుదేవ్, ఆంజనేయులు బుల్కాపూర్ శంకరయ్య గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ పంచాయతీ ఎన్నికల ఖర్చు పరిమితిపై అభ్యర్థులకు అవగాహన



**పరిగి, డిసెంబర్ 11 (ప్రజాజ్యోతి) :** పరిగి మండలంలో జరుగుతున్న గ్రామ పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో, ఎన్నికల ఖర్చు పరిమితిపై స్పష్టమైన మార్గదర్శకాలు అందించేందుకు పోటీ చేస్తున్న అభ్యర్థులతో గురువారం ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి జిల్లా ఎన్నికల వ్యయ అధికారి రమేష్ కుమార్ హాజరై అభ్యర్థులకు ఎన్నికల వ్యయ నియమనిబం ధనలు, ఖర్చుల నమోదు విధానం, అనధికారిక ఖర్చులపై తీసుకునే చర్యలు వంటి అంశాలపై స్పష్టమైన సూచనలు అందించారు. అభ్యర్థులు పారదర్శకతతో, నిబంధనలను కచ్చితంగా పాటిస్తూ ఎన్నికల వ్యయాన్ని నిర్వహించాల్సిన అవసరాన్ని ఆయన ఈ సందర్భంలో ప్రాముఖ్యతగా తెలిపారు. ఈ సమావేశంలో ఎంపిడిఓ హరిప్రియ రెడ్డి, మండల ఎన్నికల నిర్వాహకులు,ల పర్యవేక్షకులు పాల్గొన్నారు.

## పులి మామిడి గ్రామానికి సేవ చేస్తా ఆశీర్వదించండి

- బిజెపి పార్టీ సర్పంచ్ అభ్యర్థి ఎంబడి రమేష్
- మీ అమూల్యమైన ఓటు కత్తెర గుర్తుపై ఓటు వేసి ఉంచండి

**మహేశ్వరం, డిసెంబర్ 10, (ప్రజాజ్యోతి) :** పులిమామిడి గ్రామాన్ని ఆదర్శవంతమైన గ్రామంగా తీర్చిదిద్దుతా అని పులి మామిడి గ్రామ సర్పంచ్ అభ్యర్థి రమేష్ అన్నారు. మహేశ్వరం నియోజకవర్గం కందుకూర్ మండలం లోని పులి మామిడి గ్రామ సర్పంచ్ బరిలో బిజెపి పార్టీ సర్పంచ్ అభ్యర్థి గా ఎంబడి రమేష్ ను గెలిపించాలని కోరారు. గ్రామ ప్రజలు మహిళాలతో పెద్ద ఎత్తున ర్యాలీ నిర్వహిస్తూ ప్రచారం చేశారు. ఈ సందర్భంగా ఎంబడి రమేష్ మాట్లాడుతూ మీ అమూల్యమైన ఓటును కత్తెర గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని అలాగే ప్రజలకు సేవ చేయాలనే దృఢ సంకల్పంతో పోటీలో నిలిచానని తెలిపారు. మీ ఇంటి మనిషిగా వస్తున్నానాని,మీ కష్ట సుఖాలలో పాలు పంచు కుంటానాని,మీ సమస్యలే నా కుటుంబ సమస్యగా భావిస్తానని, ఫుల్ మామిడి గ్రామ అభివృద్ధియే నా ప్రధాన లక్ష్యమని అందుకే నాకు ఈ ఒకసారి ఛాన్స్ ఇచ్చి గెలిపించాలని కోరారు. పులి మామిడి గ్రామాన్ని ఆదర్శ గ్రామ పంచాయితీగా తీర్చిదిద్దుతామని తెలిపారు. గ్రామ ప్రజల సమస్యలు లక్ష్యంగా మీ ముందుకు వస్తున్నానని గ్రామ సమస్యల పరిష్కారం కోసం నా వంతు కృషి చేస్తూ మీకు ఎప్పుడు అందుబాటులో ఉంటూ మీ సమస్యలనే నా సమస్యలకు భావించి పరిష్కారం చేస్తానని రమేష్ అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి పార్టీ నాయకులు గ్రామస్తులు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఇందిరా గాంధీపురంలో మౌలిక సదుపాయాల కల్పనకు కృషి



అభివృద్ధి పనులను ప్రారంభించిన కార్పొరేటర్ పండాల సతీష్ గౌడ్

**బాలానగర్, డిసెంబర్ 11 (ప్రజాజ్యోతి) :** ఇందిరా గాంధీ పురంలో మౌలిక సదుపాయాలు కల్పించేందుకు ఎల్లవేళలా కృషి చేస్తానని ఫతేనగర్ డివిజన్ కార్పొరేటర్ పండాల సతీష్ గౌడ్ అన్నారు. కూకట్ పల్లి నియోజకవర్గం, ఫతేనగర్ డివిజన్ పరిధిలోని ఇందిరాగాంధీ పురంలో రూ. 10 లక్షల నిధులతో రోడ్డు పనులను, రూ.10 లక్షల నిధులతో భూగర్భ డ్రైనేజి పనులను గురువారం కార్పొరేటర్ పండాల సతీష్ గౌడ్ ఏఈ రాధాకృష్ణ, జలమండలి కాంట్రాక్టర్లు, ఇందిరా గాంధీపురం బస్తి నాయకులతో కలిసి పనులు ప్రారంభించారు. అనంతరం

కార్పొరేటర్ పండాల సతీష్ గౌడ్ మాట్లాడుతూ గతంలో ఇందిరా గాంధీ పురంలో మౌలిక వసతులు అధ్వానంగా ఉండేదని, 10 సంవత్సరాల బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు సహకారంతో మౌలిక వసతులతో పాటు మదర్సా స్కూల్ బిల్డింగ్లను కూడా నిర్మించుకున్నామని అన్నారు. బస్తీలో బస్తీ దవాఖాన ను కూడా ఏర్పాటు చేసుకున్నామని, ఈ చిన్న చిన్న పనులు ఇబ్బందులు తలెత్తడంతో వాటి కూడా నిధులు మంజూరు చేయించుకొని పనులు ప్రారంభిస్తున్నామని తెలిపారు. సమస్యలు లేని ఇందిరా గాంధీపురం గా తీర్చిదిద్దడమే లక్ష్యంగా ముందుకు వెళ్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు కంచి బిక్షపతి, సయ్యద్ గౌస్, అన్వర్, షావుకత్, అస్మత్, నిసార్, ఆరిఫ్ తదితరులు పాల్గొన్నారు.

## కూకట్ పల్లీ వై జంక్షన్‌లో లేక్ షోర్ నూతన మాల్ ప్రారంభం

- మైక్రో మార్కెట్లోకి మొదటి భారీ మాల్ లేక్ షోర్
- 1.6 మిలియన్ చదరపు అడుగులు విస్తీర్ణం కలిగి ఉంది
- లేక్ షోర్ సహాయ సహ వ్యవస్థాపకుడు సీఈఓ అశ్విని పూరి



**కూకట్ పల్లీ డిసెంబర్ 11 (ప్రజాజ్యోతి) :** హైదరాబాద్ కూకట్ పల్లీ వై జంక్షన్‌లో లేక్ షోర్‌ను ప్రారంభించారు. భారతదేశ వ్యాప్తంగా లేక్ షోర్ యొక్క కమ్యూనిటీ కేంద్రీకృత వాణిజ్య కేంద్రాలు పోర్ట్ పోలియోను బలోపేతం చేస్తుందనరు. హైదరాబాద్ మార్కెట్ లోకి లేక్ షోర్ ప్రవేశాన్ని అత్యధిక జనసాంద్రత కలిగిన నివాస ప్రాంతాలలో ఒక దానికి సేవ చేయడానికి రూపొందించబడిన పూర్తిగా ఇంటిగ్రేటెడ్ రిటైలర్ డెవలప్మెంట్ వై జంక్షన్ లేక్ షోర్. లే క్ షోర్ సహాయ సహ వ్యవస్థాపకుడు సీఈఓ అశ్విని పూరి మాట్లాడుతూ ఈ మాల్ దాదాపు 1.6 మిలియన్ చదరపు అడుగులు విస్తీర్ణంలో విస్తరించి ఉందని బాలానగర్, కుకట్ పల్లీ చుట్టుపక్కల కూడలి వద్ద వ్యూహాత్మకంగా ఉన్న పూర్తి ఇంటిగ్రేటెడ్ రిటైల్ డెవలప్మెంట్ ఈ ప్రాంతీయ మాల్ దాని చుట్టుపక్కల ప్రాంతాల వాసులు ప్రధాన అవసరమైన రిటైల ఆహారం, వినోదం, కమ్యూనిటీ స్థలాల క్యూ రేటెడ్ మిశ్రమాన్ని అందించే భారీ ఫార్మాట్ రోజువారి గమ్యస్థానంగా రూపొందించారు. దాదాపు 8 సంవత్స రాల తర్వాత ఈ మైక్రో మార్కెట్లోకి మొదటి భారీ మాల్ ప్రారంభించబడిందని తెలిపారు. ఢిల్లీ ఎన్సిఆర్, ముంబై మెట్రోపాలిటన్ ప్రాంతం పూణేలోని కోరేగావ్ పార్కులలో ఇప్పటికే నిర్వహణలోని ఆస్తులను కలిగి ఉందని అన్నారు. రోజువారి జీవితానికి నిజంగా విలువను జోడించే దానిని నిర్మించడంపై దృష్టి పెట్టామని, అది షాపింగ్ అయిన, బయట తినడమైనా లేదా కలిసి సమయం గడపడం అయినా వై జంక్షన్ లో ఈ కమ్యూనిటీ తమ సమయాన్ని అత్యుత్తమంగా గడిపే ప్రదేశానికి సహజ కొనసాగింపు మారాలని కోరారు. ఈ మాల్‌లో ఫ్యాషన్, ఎలక్ట్రానిక్స్, గృహ కుటుంబ వినోదం, వ్యాప్తంగా పెద్ద ఫార్మాట్ రిటైలర్ల బలమైన మిశ్రమాన్ని వై జంక్షన్ అందిస్తుందన్నారు. వీటిలో లైఫ్ స్టైల్ హెచ్ & ఏం స్టైల్ యూనియన్ మ్యాక్స్ ఆర్, & బిస్పార్, హోమ్ సెంటర్, రిలయన్స్ డిజిటల్ వంటి, పెద్ద జాతీయ, అంతర్జాతీయ బ్రాండ్లు ఉన్నాయని 250 కి పైగా బ్రాండ్లు, 40కి పైగా ఎఫ్ & బి అవుట్ లైట్లు ఉన్నాయని, ఇది నగరంలో అత్యంత సమగ్రమైన వాణిజ్య డైనింగ్ ఆఫర్లలో ఒకటిగా నిలిచిందన్నారు. ఈ పార్కులలో పిల్లలు ఆటస్థలాలు, అవుట్ డోర్ సిట్టింగ్, యాక్టివిటీ జోన్లు, లిజర్ అఫర్‌లో ఐమాక్స్ ఆరిటోరియం పూర్తిగా అంకితమైన పిల్లల స్క్రీన్‌తో సహా తొమ్మిది స్క్రీన్లు పివిఆర్ ఉన్నాయని తెలిపారు.

## డివిజన్ల విభజన సమతుల్యంగా జరగలేదు

- అభివృద్ధికి ఆటంకాలు కలుగుతాయి... మరోమారు సమీక్షించి డివిజన్ల విభజన చేయాలి
- కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు



**కూకట్ పల్లి, డిసెంబర్ 11 (ప్రజాజ్యోతి) :** కూకట్ పల్లి నియో జకవర్గంలో డివిజన్ల విభజన సమతుల్యంగా లేదని ఎమ్మెల్యే మాధ వరం కృష్ణారావు అన్నారు. గురువారం నియోజకవర్గం కార్పొరే టర్లు, డివిజన్ అధ్యక్షులు, జనరల్ సెక్రటరీలుతో ఎమ్మెల్యే మాధవ రం కృష్ణారావు సమీక్ష సమావేశం నిర్వహించారు. జిహెచ్ఎంసి డివిజన్‌లు 300 కావడంతో కూకట్ పల్లి నియోజకవర్గంలోని డివిజన్ల విభజన సమతుల్యంగా జరగలేదని అంతేకాకుండా నియో జకవర్గానికి సంబంధించిన ఓటర్లు, పరిధులు వేరే నియోజకవ ర్గానికి చేరడం పై అసంతృప్తి వ్యక్తం చేశారు. ఆ విధంగా జరగడం వల్ల అభివృద్ధి విషయంలో కొన్ని ఇబ్బందులు ఎదుర్కొంటామని అందువల్ల ఏ నియోజకవర్గానికి సంబంధించి ఆ కార్పొరేషన్లు పక్క నియోజకవర్గంలోకి వెళ్లకుండా సమతుల్యంగా చేయాలని ప్రభుత్వానికి సూచించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్లతో చర్చించి సిఫార్సులు ఏమన్నా ఉంటే ప్రభుత్వానికి సమర్పించే విధంగా చర్యలు తీసుకుందామని నిర్ణయించారు. ఒక కుకట్ పల్లి నియోజకవర్గం లోనే కాకుండా మిగతా అన్ని ప్రదేశాల్లో కూడా ఈ విధంగానే డివిజన్లు విభజించడం వల్ల రాబోయే రోజుల్లో అభివృద్ధికి ఆటంకాలు కలుగుతాయని మరొకసారి సమీక్షించి డివిజన్లు సమతు ల్యంగా విభజించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కోఆర్డినేటర్ సతీష్ అరోరా, కార్పొరేటర్లు నరసింహ యాదవ్, ఆవుల రవీందర్ రెడ్డి, పండాల సతీష్ గౌడ్, జూపల్లి సత్యనారాయణ, సభియా గౌసి ద్దీన్, పగుడాల శిరీష బాబురావు, మందడి శ్రీనివాసరావు, మహే శ్వరి శ్రీహరి, మాజీ కార్పొరేటర్లు తుము శ్రావణ్ కుమార్, పగు డాల బాబురావు, డివిజన్ అధ్యక్షులు, సెక్రెటరీలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రచారంలో దూసుకుపోతున్న మందుగుల విజయ శ్రీశైలం గౌడ్

- ఎన్నికల ప్రచారాన్ని అన్ని తానై ముందుండి నడిపిస్తున్న మెట్టు మాజీ ఎంపీపీ బుర్ర రేఖ మహేందర్ గౌడ్



**అబ్దుల్లాపూర్ మెట్టు డిసెంబర్ 11 (ప్రజాజ్యోతి) :** అబ్దుల్లాపూర్ మెట్టు గ్రామపంచాయతీ సర్పంచ్ అభ్యర్థిగా కాంగ్రెస్ పార్టీ నుండి ఎన్నికల బరిలో నిలిచిన మందుగుల విజయ శ్రీశైలం గౌడ్ ప్రచారంలో దూసుకుపోతున్నారు. ప్రచారంలో ఎక్కడికి వెళ్లినా ఓటర్లు బ్రహ్మరథం పడుతున్నారు. అబ్దుల్లా పూర్ మెట్టు గ్రామపంచాయతీ పరిధిలో తమ ఎన్నికల ప్రచారాన్ని కొనసాగిస్తున్నారు.వీరికి మద్దతుగా అబ్దుల్లాపూర్ మెట్టు మాజీ ఎంపీపీ బుర్ర రేఖ మహేందర్ గౌడ్ లు కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి మందుగుల విజయ శ్రీశైలం గౌడ్ ఎన్నికల గుర్తు బ్యాట్ పై ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని అన్నీ తామై అభ్యర్థి గెలుపు కోసం శక్తి వంచన లేకుండా కృషి చేస్తూ పనిచేసే అభ్యర్థికి పట్టం కట్టాలని వారు విజ్ఞప్తి చేస్తున్నారు.ప్రతి గడపకు వెళ్లి ఆప్యాయతతో పలకరిస్తూ సర్పంచ్ గా తమ అభ్యర్థిని గెలిపిస్తే గ్రామంలో నెలకొన్న సమస్యలను పరిష్కరించి అభివృద్ధికి బాటలు వేస్తామన్నారు.సర్పంచ్ అభ్యర్థి మందుగుల విజయ శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ తాను నాయకుడిగా కాకుండా ప్రజలకు సేవకుడిగా సేవ చేసుకుంటానన్నారు.సర్పంచిగా తాను గెలిపిస్తే అబ్దుల్లాపూర్ మెట్టును ఆదర్శవంతమైన గ్రామపంచాయతీగా తీర్చిదిద్దాతామన్నారు. అబ్దుల్లాపూర్మెట్ అభివృద్ధికి తనకు ఒక్క అవకాశం ఇవ్వాలని ఓటర్లకు విజ్ఞప్తి చేశారు.

## ఆస్బెస్టాస్ కాలనీలో టిఎస్ఆర్ టీసి బస్సు ప్రారంభం

- హర్షం వ్యక్తం చేసి రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌కు ధన్యవాదాలు తెలిపిన స్థానిక ప్రజలు





**కూకట్ పల్లి, డిసెంబర్ 11 (ప్రజాజ్యోతి) :** ప్రజల అవసరం మేరకు అన్ని కాలనీలకు బస్సు నడపాలి అని రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ఆలోచనతో కూకట్ పల్లి డివిజన్ అధ్యక్షులు మందుల శివకుమార్ కూకట్ పల్లి డిపో మేనేజర్ శ్రీ హరి, అసిస్టెంట్ మేనేజర్ శ్రీలత ఆలోచనతో ఆస్బెస్టాస్ కాలనీ నుంచి మెహెదిపట్నం వరకు బస్సు ను గురువారం స్థానిక నాయకులు, ప్రజలతో కలిసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఆస్బెస్టాస్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు నరేష్, ప్రగతి నగర్ వన్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు విష్ణు, కాలనీ ప్రధాన కార్యదర్శి మహమ్మద్ హుస్సేన్, జాయింట్ సెక్రెటరీ రఫిక్, కోశాధికారి పుష్ప, మెహరాజ్, నాగరాజు, హకీమ్, సోపాన్ రావు, శంకర్ రావు, ముత్తయ్య, రఘు, తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ప్రభుత్వం పేద ప్రజలకు మేలు జరిగేలా విద్యా, వైద్య రంగాలకు అధిక ప్రాధాన్యత ఇస్తుంది




- జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక గ్లోబల్ సమ్మిట్ నిర్వహణతో కాంగ్రెస్ పార్టీకి మరింత ఆదరణ
- టిపిసిసి ఉపాధ్యక్షుడు, కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్

**కూకట్ పల్లి, డిసెంబర్ 11 (ప్రజాజ్యోతి) :** జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో పార్టీ గెలుపు, గ్లోబల్ సమ్మిట్ నిర్వహణ అనంతరం రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీకి ఆదరణ మరింత పెరుగుతోందని టిపిసిసి ఉపాధ్యక్షుడు, కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ పేర్కొన్నారు. జిహెచ్ఎంసి ఎన్నికల్లో నియోజకవర్గ పరిధిలోని 15 డివిజన్లను కాంగ్రెస్ పార్టీ గెలుస్తుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. గ్రేటర్ పరిధిలోని డివిజన్ల పునర్విభజన నేపథ్యంలో వాటి పేర్ల మార్పుపై, నైసర్గిక స్వరూపం మార్పుపై అయన గురువారం కూకట్ పల్లి నియోజవర్గ పార్టీ కార్యాలయం హేమదుర్గా భవన్లో బ్లాక్ డివిజన్ అధ్యక్షులు ఎన్ ఎస్ యు ఐ మహిళా విభాగం నాయకురాళ్లతో కలిసి సమావేశం నిర్వహించారు. ఆయా డివిజన్ లో పార్టీ నాయకుల అభిప్రాయాన్ని ఆయన అడిగి తెలుసుకున్నారు. కాగా డివిజన్ పేర్లను నైసర్గిక స్వరూపాన్ని మార్చాల్సిన అవసరం లేదన్న అభిప్రాయం మెజార్టీ నాయకుల నుండి వెలువడింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో తెలంగాణ ప్రభుత్వం రాష్ట్రంలోని పేద ప్రజలకు మేలు జరిగేలా విద్యా, వైద్య రంగాలకు అధిక ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుందన్నారు. రాష్ట్రంలో పాలన పరుగులు పెడుతుంది అన్నారు. డివిజన్ల గెలుపు కోసం కార్యకర్తలు నాయకులు ఈరోజు నుంచే పని ప్రారంభించాలని రమేష్ సూచించారు. నియోజకవర్గం కాంగ్రెస్ సీనియర్ నాయకులు, బ్లాక్ అధ్యక్షులు, డివిజన్ అధ్యక్షులు, మార్కెటింగ్ కమిటీ మెంబెర్స్, టెంపుల్ కమిటీ మెంబర్స్, బ్లాక్ అధ్యక్షులు, బ్లాక్ మహిళా అధ్యక్షురాలు, డివిజన్ మహిళా అధ్యక్షురాలు, యూత్ కాంగ్రెస్, ఎన్ఎస్ యు ఐ నాయకులు, మైనారిటీ నాయకులు, ఎస్సీ సెల్ నాయకులు, బీసీ సెల్ నాయకులు, సేవ్ దళ్ నాయకులు, కార్యకర్తలు, కాంగ్రెస్ పార్టీ అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## ఘనంగా ప్రపంచ వికలాంగుల దినోత్సవం

- దివ్యాంగులకు అన్నదానం నిర్వహించిన పెద్దగొల్ల నాగరాజు, నర్సింహులు





**కూకట్ పల్లి, డిసెంబర్ 11 (ప్రజాజ్యోతి) :** ఐడియల్ కుకట్ పల్లి చెరువు దగ్గర న్యూ శక్తి దివ్యాంగుల సంస్థ అధినేతలైన వెంకటస్వామి చిరంజీవి ఆధ్వర్యంలో ప్రపంచ వికలాంగుల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వందలాది మంది దివ్యాంగులు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో సంగారెడ్డి జిల్లా మునిపల్లి గ్రామానికి చెందిన పెద్దగొల్ల పార్వతమ్మ ఈ మధ్యనే అకాల మరణం చెందారు. వారి ఆత్మ శాంతించాలని వారి జ్ఞాపకార్థంగా వారి కుమారులైన పెద్దగొల్ల నాగరాజు, నరసింహులు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా నాగరాజు మాట్లాడుతూ న్యూ శక్తి దివ్యాంగుల సంస్థ ఆధ్వర్యంలో మరిన్ని సేవా కార్యక్రమాలు చేపట్టనున్నట్లు ఆయన స్పష్టం చేశారు. అదేవిధంగా తమతల్లి జ్ఞాపకార్థం ప్రతి సంవత్సరం న్యూ శక్తి దివ్యాంగుల ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం చేపడుతున్నట్లు తెలిపారు.

## సోడియం-అయాన్ ఎనర్జీ స్టోరేజ్‌ను ఆవిష్కరించిన న్యాక్సియాన్ ఎనర్జీ




**హైదరాబాద్, డిసెంబర్ 11 (ప్రజాజ్యోతి) :** దేశంలోని తొలి ప్రత్యేక సోడియం-అయాన్ ఎనర్జీ సంస్థగా పేరుపొందిన న్యాక్సియాన్ ఎనర్జీ(పూర్వపు సోడియం ఎనర్జీ) భారత శక్తి రంగాన్ని మరింత బలోపేతం చేసే దిశగా కీలక ముందడుగు వేసిందని న్యాక్సియాన్ ఎనర్జీ ఇండియా సీఈఓ అభిషేక్ రెడ్డి తెలిపారు. గురువారం నగరంలోని ఓ హోటల్లో నిర్వహించిన మీడియా సమావేశంలో డీఆర్డీఓ మాజీ ఛైర్మన్, రక్షణ మంత్రికి శాస్త్రీయ సలహాదారు జి.సతీష్ రెడ్డితో కలసి ఆయన మాట్లాడుతూ సోడియం-అయాన్ ఆధారిత స్టోరేజ్ వ్యవస్థలను మార్కెట్లోకి తీసుకొస్తున్నట్లు ప్రకటించారు. కొయంబత్తూరులోని తమ తయారీ కేంద్రంలో పూర్తిగా డిజైన్, డెవలప్ చేసి, నిర్మించిన ఈ నూతన ఆల్-ఇన్-వన్ ఎనర్జీ ప్లాట్‌ఫారమ్‌లో బ్యాటరీ, ఇన్వర్టర్, సోలార్ ఎం.పి.పి.టి అన్నీ ఒకే వ్యవస్థలో నిక్షిప్తం అయ్యాయన్నారు. దీనితో భారత పవర్, బ్యాకప్ రంగంలో చాలా కాలంగా ఉన్న కీలక లోటును కంపెనీ పూరిస్తోందన్నారు. అదే, పాత తరహా లీడ్, అసిడ్ బ్యాటరీలకు భద్రతయుతమైన, తేలికైన, తక్కువ ఖర్చుతో కూడిన ప్రత్యామ్నాయం అన్నారు. ఈ టెక్నాలజీ గృహ, వాణిజ్య, పారిశ్రామిక, రక్షణ రంగాల్లో వేగంగా పెరుగుతున్న స్వచ్ఛమైన, విశ్వసనీయమైన, మెయింటెనెన్స్-ఫ్రీ ఎనర్జీ స్టోరేజ్ అవసరాలను తీర్చేందుకు ప్రత్యేకంగా రూపుదిద్దుకుందని తెలిపారు.

## లబ్ధిదారులకు చెక్ పంపిణీ చేసిన ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్

జగిత్యాల రూరల్, డిసెంబర్11, ప్రజాజ్యోతి జగిత్యాల రూరల్ మండలం అంతర్గం గ్రామానికి చెందిన ఏ.సుగుణ కు సీఎం సహాయనిధి ద్వారా మంజూరైన 1లక్ష 20 వేల రూపాయల విలువగల చెక్కులను జగిత్యాల



ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో లబ్ధిదారులకు అందజేసిన జగిత్యాల శాసనసభ్యులు డాక్టర్ సంజయ్ కుమార్ వీరి వెంట నాయకులు నక్కల రవీందర్ రెడ్డి రౌతు గంగాధర్ తదితరులు ఉన్నారు.

## అబాకాస్ పోటిల్లో గోల్డెన్ విజన్ విద్యార్థుల ముందంజ

జగిత్యాల టౌన్, డిసెంబర్ 11, ప్రజాజ్యోతి జగిత్యాల పట్టణం 2025 డిసెంబర్ 11 గురువారం రోజున జరిగిన జిల్లా స్థాయి అబాకస్ పోటీలలో గోల్డెన్ విజన్ మోడల్ స్కూల్ విద్యార్థులు పాల్గొని ఉత్తమ ప్రతిభను కనబరిచారు. జిల్లా స్థాయి పోటీలలో ఉత్తమ ప్రతిభను





ప్రదర్శించి స్టార్ జూనియర్ లెవెల్ 2 విభాగంలో ఆకృత్ , జూనియర్ లెవెల్ 2 విభాగంలో విశ్వంత్ జిల్లా స్థాయిలో ఛాంపియన్లుగా నిలిచారు.స్టార్ జూనియర్, జూనియర్, సీనియర్ విభాగాలలో ఆశ్రిత్, అపరంజి, లక్ష్మీ ప్రసన్న, శ్రీవిద్య ప్రోత్సాహక బహుమతులు సాధించారు.ఈ సందర్భంగా పోటీలలో పాల్గొన్న విద్యార్థులను గోల్డెన్ విజన్ మోడల్ స్కూల్ కరెస్పాండెంట్ తాటిపాముల శ్రీనివాస్ అభినందించారు.వీరికి శిక్షణ నిచ్చిన మ్యాథ్స్ టీచర్లు అనూష, దివ్య, ఉజ్మా లను ప్రత్యేకంగా అభినందించారు. విద్యార్థులకు చదువుతోపాటు అన్ని విధాల శిక్షణ ఇచ్చి నేటి పోటీ ప్రపంచంలో ముందుకు తీసుకెళ్లడమే మా పాఠశాల ప్రధాన లక్ష్యం అని తెలిపారు.

## మల్లాపూర్‌లో ప్రశాంతంగా మెదటి విడత పోలింగ్

**- పోలింగ్ కేంద్రాలను పరిశీలించిన కలెక్టర్ సత్యప్రసాద్**

మల్లాపూర్ డిసెంబర్ 11,ప్రజాజ్యోతి:



మల్లాపూర్ మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ పోలింగ్‌ను ప్రశాంత వాతావరణంలో నిర్వహించారని జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ తెలిపారు.గురువారం ఆయన మండలంలోని పోలింగ్ కేంద్రాలను సందర్శించి ఏర్పాట్లను, ఓటింగ్ శాతం వివరాలను పరిశీలించారు.ప్రిసైడింగ్ అధికారులకు ఓటర్ల జాబితా క్రమసంఖ్య ప్రకారం ఓటింగ్ చేపట్టాలని సూచించిన కలెక్టర్, మధ్యాహ్నం 01 గంటకు ముందు క్యూలో నిలబడి ఉన్నవారందరికీ ఓటు హక్కు వినియోగించే అవకాశం కల్పించాలని ఆదేశించారు. 01 గంట తర్వాత కొత్తగా ఎవరినీ కేంద్రంలోకి అనుమతించరాదని స్పష్టం చేశారు.ఈ పర్యటనలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ రాజగౌడ్, జెడ్పి సీఈవో గౌతమ్ రెడ్డి,ఎంపిడిఓ శ్రీకాంత్,ఎమ్మార్వో రమేష్,ఎంపిఓ జగదీష్, పోలీసు అధికారులు

## మల్యాల బీఆర్ఎస్ సర్పంచ్ అభ్యర్థి కాంగ్రెస్ లో చేరిక

జమ్మికుంట, డిసెంబర్11( ప్రజాజ్యోతి ): ఈ నెల 17న జరిగే గ్రామ పంచాయతీ మూడవ విడత సర్పంచ్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ నుండి అధిక స్థానాలు వచ్చేలా కృషి చేయాలని హుజూరాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల



ప్రణవ్ కోరారు.గురువారం రోజున ఇల్లందకుంట మండలం మల్యాల గ్రామానికి చెందిన బీఆర్ఎస్ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి ఆలూరి శ్రీను,పలువురు బిఆర్ఎస్,బీజేపీ నాయకులు పార్టీకి గుడ్ బై చెప్పి కాంగ్రెస్ పార్టీలో చేరారు.ఈ మేరకు పార్టీ కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు.పని చేసే ప్రభుత్వం అధికారంలో ఉందని,అధికార పార్టీకి ఓటు వేయడం ద్వారా అభివృద్ధికి దోహదపడే అవకాశం ఉందని అన్నారు.ఈ కార్యక్రమంలో మల్యాల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పాల్గొన్నారు..


# వింతగా తుంగూరు సర్పంచ్ ఎన్నికలు..

- **తుంగూరు పంచాయతీ పోరులో ఉపసర్పంచ్ పదవి కోసమే హడావిడి**
- **సర్పంచ్ స్థానం కంటే ఉపసర్పంచ్ పదవికే ఎక్కువ బేరసారాలు...**

బీర్ పూర్, డిసెంబర్ 11 (ప్రజా జ్యోతి): జగిత్యాల జిల్లా బీర్ పూర్ మండలం లోని తుంగూరు గ్రామ పంచాయతీ ఎన్నికలు అనూహ్య మలుపు తీసుకున్నాయి. ఎప్పుడూ చూడని వింత రాజకీయం గ్రామంలో సర్పంచ్ స్థానం గెలిచేవారు ఎవరనేది ఆల్రెడీ నిర్ణయం జరిగిపోయిందని ఈ గ్రామంలో వింత చర్చ గ్రామ రాజకీయాల్లో కొత్త చర్చకు దారి తీస్తూ, సర్పంచ్ పదవి కంటే ఉపసర్పంచ్ స్థానం కోసమే విపరీతమైన బేరసారాలు, మంతనాలు జరుగుతుండడం హాట్‌టాపిక్‌గా మారింది. సర్పంచ్‌గా ఆడేపు తిరుపతి విజయం దాదాపు ఖాయమైనట్లు గ్రామ ప్రజలు భావిస్తుండగా, అతని అండతో ఉపసర్పంచ్ పీఠాన్ని దక్కించుకోవడానికి ఆశావహులు తమ శక్తియుక్తులను ప్రయోగిస్తున్నారు.

**ప్రలోభాల రాజకీయం:**

మద్యం, డబ్బు ప్రభావం సర్పంచ్ ఎన్నికపై గ్రామస్తులు ఒక నిర్ణయానికి వచ్చినా, వార్డు సభ్యుల ఎంపికలో మాత్రం గట్టి పోరు నెలకొంది. ఈ క్రమంలో గ్రామంలో మద్యం, డబ్బుతో ఓటర్లను ప్రలోభపెట్టే వ్యూహాలు అమలు చేస్తున్నారనే ఆరోపణలు బలంగా వినిపిస్తున్నాయి. ఎన్నికల వేడిలో అభ్యర్థుల ఆందోళన, ఓటర్ల చురుకుదనం స్పష్టంగా కనిపిస్తోంది ఓట్ల కోసం 'ఆత్మీయత', తరలింపు వ్యూహాలు పంచాయతీ ఎన్నికల ప్రచార పండుగలో భాగంగా పల్లెల్లో విందులు, వినోదాల సందడి పెరిగింది.




అభ్యర్థులు ఓట్ల కోసం కొత్త పంథాను అనుసరిస్తున్నారు. ఇంటింటి ప్రచారం ర్యాలీలు ఉదయం నుంచి ఇంటింటికీ తిరుగుతూ ర్యాలీలు తీస్తూ మద్దతు కూడగడుతున్నారు.

**వలస ఓటర్ల తరలింపు:**

పట్టణాలకు వలస వెళ్లిన ఓటర్లకు ఫోన్లు చేసి, రవాణా ఖర్చుల కోసం డబ్బులు పంపిస్తూ గ్రామానికి రావాలని వేడుకుంటున్నారు.

**"అన్నా.. అక్కా" ఆత్మీయత:**

అభ్యర్థులు ఎన్నడూ లేని విధంగా ప్రజలను ఆప్యాయంగా పలకరిస్తున్నారు. చిన్న చిన్న సమస్యలను వెంటనే పరిష్కరిస్తామని హామీలు ఇస్తున్నారు. ఉదయం 7-10 గంటల మధ్య, సాయంత్రం 6-10 గంటల మధ్య 'దండాలు' పెడుతూ, 'ప్రాధేయాలు' పడుతూ ప్రచారాన్ని హోరెత్తిస్తున్నారు. 'కొత్తవారికి అవకాశమివ్వాలి' అనే డిమాండ్ గతంలో సర్పంచ్, ఎంపీటీసీ పదవులు చేపట్టినవారు మళ్లీ పోటీకి సిద్ధమవుతుండగా, ఈసారి కొత్తవారికి అవకాశం ఇవ్వాలన్న అభిప్రాయం గ్రామ ప్రజల్లో బలంగా ఉంది. దీనికి అనుగుణంగా అభ్యర్థులు తమ వ్యూహాలను మార్చుకుంటున్నారు. ఒకరి ఓట్లను చీల్చేందుకు మూడో వ్యక్తిని రంగంలోకి దింపే ప్రయత్నాలు కూడా జరుగుతున్నాయి.

**వ్యక్తిత్వానికే పెద్దపీట:**

పార్టీలతో సంబంధం లేదు పార్టీలు ప్రత్యక్షంగా పోటీ చేయకపోయినా, ప్రధాన నేతలు తమ బలాన్ని చూపించుకోవాలని ప్రయత్నిస్తున్నారు. అయితే, ప్రజలు మాత్రం




వ్యక్తిత్వం, సేవాభావం, గ్రామాభివృద్ధిపై దృష్టి పెట్టేవారికే మద్దతు ఇస్తున్నారు. కుల సంఘాలు, యువజన సంఘాలు, మహిళా బృందాలు ఏకమై నమ్మకమైన అభ్యర్థులను గెలిపించడానికి సమావేశాలు నిర్వహిస్తున్నాయి. ప్రచారం వేగం రెట్టింపు, అభ్యర్థుల్లో సందిగ్ధత 14వ తేదీన పోలింగ్ దగ్గరపడుతున్న కొద్దీ ప్రచారం వేగం పుంజుకుంది. పట్టణాల్లోని ఉద్యోగులను, వలస కార్మికులను గ్రామానికి రప్పించేందుకు ప్రయత్నాలు ముమ్మరమయ్యాయి. అభ్యర్థులు ఎంత ఖర్చైనా పెట్టడానికి వెనుకాడడం లేదు. అయితే, ఓటర్లు రహస్య ధోరణిని అవలంబిస్తూ, ఎటు ఓటు వేస్తామనే విషయాన్ని వెల్లడించకపోవడంతో అభ్యర్థుల్లో గందరగోళం నెలకొంది. ప్రజాభిప్రాయాన్ని అంచనా వేయడం వారికి కష్టంగా మారింది. దీనికితోడు డిజిటల్/సోషల్ మీడియా వినియోగం కూడా పెరిగినట్లు తెలుస్తోంది.

## జగిత్యాల లో ఘనంగా 6 వ రోజు నవాహిని క మహాభారత ప్రవచన మహా యజ్ఞం

జగిత్యాల టౌన్, డిసెంబర్ 11,ప్రజాజ్యోతి జగిత్యాల పట్టణం కరీంనగర్ రోడ్ లోని రెడ్డి కన్వెన్షన్ హాల్లో జరుగుతున్న నవాహిని క మహాభారత ప్రవచన మహా యజ్ఞం గురువారం రోజుతో 6వ రోజుకు చేరింది.శృంగేరి శారదా పీఠం ఆస్థాన పండితులు, ప్రవచన నిధి, సనాతన సవ్యసాచి, బ్రహ్మశ్రీ డాక్టర్ బాచంపల్లి సంతోష్ కుమార్ శాస్త్రి చే అద్భుతంగా ప్రవచనములు చెపుతున్నారు ఈ ప్రవచన జ్ఞాన యజ్ఞం కు వచ్చే భక్తుల సంఖ్య రోజు రోజుకు పెరిగిపోతుంది. ఈ రోజు కార్యక్రమానికి తాజా మాజీ జెడ్పీ చైర్ పర్సన్ దావ వసంత సురేష్, హాజరై ప్రత్యేక పూజలు జరిపి శాస్త్రి చే ప్రసాదం అందుకున్నారు.ఈ సందర్భంగా దావ వసంత సురేష్ మాట్లాడుతూ, ఆధ్యాత్మికతతోనే మానసిక ప్రశాంత ఏర్పడుతుందని, తమ తమ కోర్కెలు తీర్చుకోవడానికి భగ వన్నామ స్మరణ తప్పనిసరి అని అన్నారు.ఈ మహాభారతంలోని ప్రతి ఘట్టం శాస్త్రి వారు వివరిస్తుంటే శ్రోతలు మంత్రముగ్ధులై వినడం కనిపించింది. ఆనాటి భారత కథ జరుగుతుందని, ఈ విషయాన్ని మహాభారతం చెబుతుందని అన్నారు.ఈనాటి కార్యక్రమంలో



ఈనాడు ప్రతి ఇంట్లో జరిగే సంఘటనలేనని, అన్నారు. విశ్వకర్మ చేత నిర్మించబడిన రాజ్యం ఇంద్రప్రస్థ రాజ్యమని, ఆ భగవంతుని కృప సంపాదించిన వాడిని ఎవరు ఏం చేయలేర ని, అన్నారు,ఎక్కడైనా స్త్రీకి అవమానం జరిగితే, ఆ దేశానికి కీడు నిర్వాహకులు చెట్ల చంద్రశేఖర్,శీల శ్రీనివాస్ బోనగిరి రామనారాయణ, మున్సిపట్ల దేవేందర్, జిల్లా ప్రభాకర్,టీవీ సూర్యం, పాంపట్టి రవీందర్, సామాజిక కార్యకర్త తవుటు రామచంద్రం తదితరులు పాల్గొన్నారు.

## ఉన్నత లక్ష్యాలను ఎంచుకొని ముందుకు సాగాలి

### ఎస్వీజేసి ద్రోణాచార్య విద్యాసంస్థల చైర్మన్ ఊటుకూరి మహీపాల్ రెడ్డి

కరీంనగర్ టౌన్, డిసెంబర్ 11( ప్రజాజ్యోతి) విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను ఎంచుకొని ముందుకు సాగాలనిఎస్వీజేసి ద్రోణాచార్య



విద్యాసంస్థల చైర్మన్ ఊటుకూరి మహీపాల్ రెడ్డి సూచించారు.ద్రోణాచార్య డిఫెన్స్ అకాడమీలో ఇంటర్మీడియట్ పూర్తి చేసుకున్న విద్యార్థులు భారత సైన్యంలో సెలెక్ట్ ఐన సందర్భంగా గురువారం విద్యార్థులను కళాశాలకు ఆహ్వానించి ఘనంగా సన్మానించారు..సైనికులకు వీర తిలకం దిద్ది శాలువాలు కప్పి జ్ఞాపికలను అందజేశారు.ఈ సందర్భంగా భారత సైన్యంలో ఉద్యోగం సాధించిన పూర్వ విద్యార్థులు ప్రస్తుత విద్యార్థులకు వారు పడిన కష్టాన్ని వారు చేసిన కృషిని తెలియజేశారు. గొప్ప ఉన్నతమైన లక్ష్యాలను ఎంచుకొని ముందుకు సాగాలని వారికి సూచించారు.ఈ సందర్భంగా ఎస్వీజేసి, ద్రోణాచార్య డిఫెన్స్ అకాడమీ విద్యా సంస్థల డైరెక్టర్ సింహాచలం హరికృష్ణ మాట్లాడుతూ డిఫెన్స్ అకాడమీలో ఇంటర్మీడియట్ చదువుతూనే దేశ సైన్యంలో సుమారు 38 మంది సెలెక్ట్ అయ్యారని చెప్పుకోవడం ఎంతో గర్వకారణంగా ఉందన్నారు. ద్రోణాచార్య డిఫెన్స్ అకాడమీ లో అత్యున్నతమైన శిక్షణను అందించడానికి నైపుణ్యం గల కోచ్ లు ఉన్నారని, అత్యున్నత ప్రమాణాలు కలిగిన విశాలమైన మైదానం కలదని అన్నారు. విద్యార్థులకు శిక్షణ అందించిన కోచ్ లకు, సెలెక్ట్ కాబడిన యువకుల తల్లిదండ్రులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ వి జె సి ద్రోణాచార్య డిఫెన్స్ అకాడమీ విద్యాసంస్థల చైర్మన్ ఊట్కూరు మహిపాల్ రెడ్డి, విద్యాసంస్థల డైరెక్టర్లు సింహాచలం హరికృష్ణ, కాంతాల రామ్ రెడ్డి, వంగల సంతోష్ రెడ్డి , వర ప్రసాద్, మరియు కళాశాల అధ్యాపకులు , కోచ్ లు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారుు

## ఘనంగా కేంద్రీయ విద్యాలయ వార్షిక క్రీడోత్సవం

ఎన్టిపిసి, (ప్రజాజ్యోతి), డిసెంబర్ 8: రామగుండం కార్పొరేషన్ ఎన్టీపీసీ కేంద్రంగా ఉన్న కేంద్రీయ విద్యాలయంలో వార్షిక క్రీడోత్సవం ఈసారి అంగరంగ వైభవంగా క్రీడాస్ఫూర్తితో ఘనంగా



నిర్వహించారు. విద్యార్థుల్లో పోటీ భావన, జట్టుస్ఫూర్తి పెంపొందించడమే లక్ష్యంగా ఏర్పాటు చేసిన ఈ వేడుకలో పాల్గొన్న ప్రతివ్యక్తికి విశేష ఆనందం కలిగించింది. భారత్ భాషా ఉత్సవం భాగంగా విద్యార్థినులు ప్రదర్శించిన సాంస్కృతిక నృత్యాలు ప్రేక్షకులను అలరించగా%ా% క్రీడా విభాగంలో జరిగిన వివిధ పోటీల్లో విద్యార్థినీ%-%విద్యార్థులు తమ ప్రతిభా పాటవాలను ఆవిష్కరించారు. విజేతలకు పతకాలు, సర్టిఫికెట్లు అందజేసి సత్కరించడం జరిగింది. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విద్యాలయ మేనేజ్మెంట్ కమిటీ చైర్మన్, ఎన్టిపిసి తెలంగాణ రామగుండం యూనిట్ల ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ చందన్ కుమార్ సమంత హాజరయ్యారు. అలాగే నామినీ చైర్మన్ బిజాయ్ సిక్కర్ గెస్ట్ ఆఫ్ ఆనర్‌గా విచ్చేసి విద్యార్థులను ప్రోత్సహించారు. ఎన్ టి పి సి రామగుండం డోర్ సైబర్ సెక్యూరిటీ విభాగం ఆధ్వర్యంలో నిర్వహించిన సైబర్ సేఫ్టీ అవగాహన పోటీల్లో విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు.విభిన్న క్రీడా విభాగాల్లో నాలుగు హౌస్‌ల మధ్య నిర్వహించిన పోటీలలో శౌ



ర్య హౌస్ మొదటి స్థానం, ప్రగతి హౌస్ రెండో స్థానం, సేవా హౌస్ మూడో స్థానాలను సాధించాయి. విజేత హౌస్‌లకు శీల్డను ముఖ్య అతిథులు అందజేశారు. విద్యాలయ ప్రిన్సిపాల్ వి. శోభన్ బాబు మాట్లాడుతూ కార్యక్రమాన్ని విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎన్టిపిసి మానవ వనరుల అధికారులు, సైబర్ సెక్యూరిటీ బృందం, ధన్వంతరి ఆసుపత్రి సీఎంఓ డా. లహరి ఆర్వో, సిఐ ప్రవీణ్ , ఎస్సైఐ బి ఎం రవి, విద్యాలయ సిబ్బంది, విభాగాధిపతులు పాల్గొన్నారు.

## పెద్దపల్లి ప్రభుత్వ ఆసుపత్రిలో వరుస విజయవంత శస్త్రచికిత్సలు

**రెండు క్లిష్ట కేసులను ల్యాప్రోస్కోపిక్ విధానంలో విజయవంతంగా చికిత్స చేసిన వైద్య బృందంలి**

పెద్దపల్లి జిల్లా ప్రతినిధి,( ప్రజాజ్యోతి), డిసెంబర్ 11: పెద్దపల్లి జిల్లా తుర్కల మద్దికుంట గ్రామానికి చెందిన 33 ఏళ్ల మహిళ తీవ్రమైన కడుపునొప్పితో బాధపడుతూ పెద్దపల్లి ప్రభుత్వ ఆసుపత్రిని ఆశ్రయించిన విషయం తెలిసింది. జనరల్ సర్జన్ డా. సాయి ప్రసాద్ ఆమెను పరీక్షించి ఆసుపత్రిలో అడ్మిట్ చేసి సంబంధిత అన్ని పరీక్షలు చేయించారు. స్కానింగ్‌లో అపెండిసైటిస్‌గా నిర్ధారణ కావడంతో వైద్య బృందం అత్యవసరంగా ల్యాప్రోస్కోపిక్ అపెండిక్స్ శస్త్రచికిత్స చేపట్టి విజయవంతంగా పూర్తి





చేసింది. అదే ఆసుపత్రిలో కూనారానికి చెందిన 21 ఏళ్ల యువకుడు రెండు సంవత్సరాలుగా కడుపు కుడివైపు తీవ్రమైన నొప్పితో బాధపడుతూ చేరాడు. పరీక్షలు, స్కానింగ్ అనంతరం అతని గాల్‌బ్లాడర్‌లో రాళ్లు ఉన్నట్లు తేలింది. వెంటనే స్పందించిన వైద్యులు ల్యాప్ కొలిసిస్టెక్టమీ శస్త్రచికిత్సను ఆధునిక ల్యాప్రోస్కోపిక్ పద్ధతిలో విజయవంతంగా నిర్వహించారు. ఈ రెండు శస్త్రచికిత్సలను విజయవంతంగా పూర్తి చేసిన వైద్య బృందం డా. సాయి ప్రసాద్, డా. విష్ణు చంద్రిక, డా. శ్రీకాంత్, డా. రామం, డా. స్వాతి, రేడియాలజీ విభాగానికి చెందిన డా. సుప్రియా మరియు డా. సంధ్యారాణి వీరంతా తమ కృషితో ప్రభుత్వ ఆసుపత్రిపై ప్రజల్లో నమ్మకాన్ని మరింత పెంపొందించారు.ఈ సందర్భంలో ఆసుపత్రి సూపరింటెండెంట్ డా. కె. శ్రీధర్ వైద్య బృందాన్ని ప్రత్యేకంగా అభినందిస్తూ"పెద్దపల్లి ప్రభుత్వ ఆసుపత్రిలో ఆధునిక సదుపాయాలతో క్లిష్టమైన శస్త్రచికిత్సలు విజయవంతంగా జరుగుతున్నాయి. ప్రజలు ఈ సేవలను ధైర్యంగా వినియోగించుకోవాలి" అని ఒక ప్రకటనలో తెలిపారు.

## బొమ్మ వెంకన్నచేసిన సేవలు మరువలేనివి

కరీంనగర్ టౌన్, డిసెంబర్ 11( ప్రజాజ్యోతి) మున్నూరు కాపులను ఒక్క తాటి పై తీసుకువచ్చి వారికీ చేసిన సేవలు మరువలేనివనితెలంగాణ రాష్ట్ర మున్నూరు కాపు సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ చల్ల హరిశంకర్ అన్నారు.మున్నూరు కాపు ముద్దుబిడ్డ, మాజీ శాసనసభ సభ్యులు స్వర్గీయ బొమ్మ వెంకటేశ్వర్ జయంతి సందర్భంగా బొమ్మకల్ లోని మున్నూరు కాపు వసతి గృహంలో స్వర్గీయ బొమ్మ వెంకటేశ్వర్ విగ్రహానికి పుల మాలవేసి నివాళులు అర్పించారు.ఈ



సందర్భంగా చల్ల హరి శంకర్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో మున్నూరుకాపులను ఒక తాటిపైకి తీసుకువచ్చిన ఘనత బొమ్మ వెంకన్న గారికి దక్కుతుందని, మున్నూరు కాపులు అందరూ రాజకీయంగా ఆర్థికంగా సామాజికంగా అభివృద్ధి చెందేందుకు బొమ్మ వెంకన్న సేవలు మరువరావని అన్నారు. వారి ఆశయాలను కొనసాగించాలని తెలిపారు. మున్నూరు కాపుల పేదల పెన్నిధి బొమ్మ వెంకన్న అని ప్రజా ప్రతినిధిగా ఎన్నో సంవత్సరాలు రాజకీయ జీవితంలో ప్రజల మన్నలు పొందారని ప్రజా శ్రేయస్సు కొరకు పాటుపడిన మహా నాయకుడు బొమ్మ వెంకన్నని అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో విద్యార్థి వసతి గృహం ట్రస్టు చైర్మన్ బొమ్మ శ్రీరామ్ చక్రవర్తి, మాజీ ఎమ్మెల్యే ఆరేపల్లి మోహన్ మాజీ డిప్యూటీ మేయర్ గుగ్గిలపు రమేష్ హాస్టల్ ఇన్చార్జ్ ముప్పిడి బాలు ట్రస్ట్ మెంబర్లు మున్నూరు కాపు పెద్దలు కుల బాంధవులు పాల్గొన్నారు.

### గ్రామ ప్రజలకు మెరుగైన
# పరిపాలన అందించండి: మధుబాబు

– మధుబాబును కలిసిన రామనగరం సర్పంచ్ వెంకటమ్మ



**సత్తుపల్లి డిసెంబర్11(ప్రజాజ్యోతి)** స్థానిక సంస్థల సర్పంచ్ ఎన్నికల్లో రామానగరం గ్రామపంచాయతీ ఏకగ్రీవం కావడంతో,సర్పంచ్ అభ్యర్థి ఒంటెద్దు వెంకటమ్మ గురువారం గంగారం అభివృద్ధి ప్రదాత, సీనియర్ కాంగ్రెస్ నాయకులు, మాజీ వైస్ ఎంపీపీ దాసరి వెంకటరామిరెడ్డి (చిట్టి నాయన) వారి తనయుడు మధుమోహన్ రెడ్డి (మధుబాబు) లను సర్పంచ్ అభ్యర్థి మర్యాదపూర్వకంగా వారి స్వగృహంలో కలిశారు. అనంతరం వారికి మిఠాయిలు తినిపించి,మీ ఆశీస్సులు మా గ్రామ పంచాయతీకి కావాలి అని ఆయనను వేడుకొన్నారు. ఏకగ్రీవం అవడం మీ అదృష్టం,ప్రజలకు ఎటువంటి ఇబ్బంది లేకుండా పరిపాలన అందించాలని, గ్రామానికి అండగా మా సహాయ సహకారాలు ఉంటాయని, ప్రజలకు మెరుగైన సేవలు అందించి,మంచి పేరు తెచ్చుకోవాలని సూచించారు.

## ముస్తఫానగర్ యూపిహెచ్‌సిని సందర్శించిన డిఎంహెచ్ఓ



**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి** పట్టణంలోని ముస్తఫానగర్‌లోని యూ.పి.హెచ్.సి.ని జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా. రామారావు ఆకస్మికంగా సందర్శించి సిబ్బంది విధుల్ని, అటెండెన్స్ రిజిస్టర్ ను పరిశీలించారు. డా. రమేష్ తో కలిసి ఏ.ఎన్.ఎం, ఆశ కార్యకర్తలకు జాతీయ ఆరోగ్య కార్యక్రమాలపై సమీక్ష నిర్వహించారు. ఏ.ఎన్.సి. కేసులు, డ్రగ్ స్టోర్ మానేజ్మెంట్, లాబోరేటరీ సేవలు, ఇమ్యూనైజేషన్ ఆక్టివిటీస్ ,ఎన్.సీ.డీ. స్క్రీనింగ్,ఔట్ పేషెంట్,ఇన్ పేషెంట్ రికార్డ్స్, బయో మెడికల్ వేస్ట్ మేనేజ్మెంట్ ను ప్రత్యేకంగా పరిశీలించారు. అన్ని విభాగాల రికార్డుల నిర్వహణ, సేవల నాణ్యత, ప్రజలకు అందుతున్న వైద్య సేవల గురించి సమగ్రంగా తెలుసుకుని, మరింత మెరుగ్గా పనిచేయడానికి అవసరమైన సూచనలు అందించారు.

### పోలింగ్ కేంద్రాలను సందర్శించిన
# వైరా ఇంఛార్జి ఏసీపీ వసుంధర యాదవ్





**వైరా ప్రజాజ్యోతి డిసెంబర్ 11:** వైరా నియోజకవర్గ పరిధిలో మధిర, ఎర్రుపాలెం మండలాల గ్రామ పంచాయతీ మొదటి విడత ఎన్నికల పోలింగ్ ప్రశాంతంగా ముగిసిందని వైరా ఇంచార్జి ఏసీపీ వసుంధర యాదవ్ తెలిపారు. గురువారం ఉదయం 7 గంటల నుంచి ప్రారంభమైన పోలింగ్ మధ్యాహ్నం వరకు ప్రశాంతంగా కొనసాగిందని తెలిపి, గడువులోగా ఓటు హక్కును వినియోగించుకునేందుకు వచ్చిన ఓటర్లను క్యూలైన్లో ఉంచి ఓటు వేసే అవకాశాన్ని ఎన్నికల అధికారులు కల్పించారన్నారు. అనంతరం ఓట్ల లెక్కింపు సమయంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా అవసరమైన బందోబస్త్ తో పోలీస్ అధికారులు పర్యవేక్షిస్తున్నారని తెలిపారు.

# కాంగ్రెస్ గెలుపు జోష్‌లో కాకర్ల రేవతి

– అదిష్టానం,పెద్దల ఆశీస్సులు ఉన్నాయి
– అభివృద్ధి కోసం నన్ను గెలిపించండి రేవతి
– ఇంటింటి ప్రచారంలో రేవతి – ప్రజలకు ఉత్తమమైన పరిపాలనందిస్తాను





**సత్తుపల్లి డిసెంబర్11(ప్రజా జ్యోతి)** స్థానిక సంస్థల ఎన్నికల్లో భాగంగా శుక్రవారం మండల పరిధిలోని గంగారం గ్రామంలో కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థిగా కాకర్ల రేవతి ని సత్తుపల్లి శాసన సభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్, గంగారం గ్రామ పెద్దలు మాజీ వైస్ ఎంపీపీ, సీనియర్ కాంగ్రెస్ నాయకులు దాసరి వెంకటరామిరెడ్డి (చిట్టి నాయన) వారి తనయుడు మధుమోహన్ రెడ్డి (మధుబాబు) వాళ్ల దీవెనలతో కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థిగా బరిలో ఉంచారు. స్థానిక రింగ్ సెంటర్ నుండి ప్రతి ఒక్కరిని పరిచయం చేసుకుంటూ మధుబాబు రిలీజ్ చేసిన మేనిఫెస్టో ప్రజలకు తెలియజేస్తూ, కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి,సంక్షేమ పథకాలను వివరిస్తూ ప్రచార సాగించారు. ఈ సందర్భంగా కాకర్ల రేవతి మాట్లాడుతూ గ్రామ పెద్దలు,అండదండలు ఉన్నాయి, గ్రామ ప్రజలు ఆశీర్వదించి సర్పంచ్ గా గెలిపించాలని వేడుకున్నారు. గంగారం అభివృద్ధి కోసం స్వార్థం లేకుండా సేవ చేస్తానని, అధిష్టానం స్థానిక శాసన సభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ ఆదేశాలు గ్రామ పెద్దల ఆదేశాలతో,తూచా తప్పకుండా గ్రామ అభివృద్ధికి ఎన్నో నిధులు తీసుకొచ్చి,అభివృద్ధి చేస్తానని ప్రజలందరూ ఆశీర్వదించి గెలిపించాలని కోరారు. గంగారం ఆడబిడ్డగా గెలిపించాలని, ప్రజాసేవకే పరిమితం అవుతానని, తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల్లో అనేక సంక్షేమ పథకాలతో ప్రతి ఒక్కరి మనసులో పథకాలు నిలిచిపోయా యని, అదే స్ఫూర్తితో గంగారాన్ని అభివృద్ధి చేస్తానని అన్నారు. అభివృద్ధి కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమవు తుందని, మీ అందరి సహాయ, సహకారాలతో గెలిపించాలని ప్రజలను వేడుకొన్నారు. ఈరోజు మధుబాబు రిలీజ్ చేసిన మేనిఫెస్టో గంగారం రూపురేఖలను మార్చే విధంగా అభివృద్ధిలో ముందు ఉంటుందని,మనం కోరుకునేది అభివృద్ధి చేయటం, ప్రజలకు ఇబ్బంది లేకుండా చూడటం ఇంతకన్నా ఏమి కావాలి, గ్రామ ప్రజలందరూ ఆశీర్వదించి గెలిపిస్తే,మీ ఆడబిడ్డగా సుపరి పాలన అందిస్తానని ప్రజలను వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, అభిమానులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

### పోలింగ్ సరళిని పరిశీలించిన
# ఎన్నికల పరిశీలకులు ఖర్తడే కాళీచరణ్ సుధామా రావు

– చింతకాని, కొణిజర్ల, వైరా, రఘునాథ పాలెం మండలంలోని పలు పోలింగ్ కేంద్రాలను తనిఖీ చేసిన సాధారణ ఎన్నికల పరిశీలకులు





**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి** స్థానిక పంచాయతీ ఎన్నికలు మొదటి విడత పోలింగ్ సందర్భంగా గురువారం సాధారణ ఎన్నికల పరిశీలకులు ఖర్తడే కాళీ చరణ్ సుధామా రావు చింతకాని మండలంలోని పందిళ్లపల్లి, జగన్నాథపురం చింతకాని, కొణిజర్ల మండలంలోని పెద్దగోపతి, వైరా మండలంలోని తాటిపూడి, రఘునాథపాలెం మండలంలోని వి. వెంకటాయపాలెం గ్రామాలలోని పోలింగ్ కేంద్రాలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా సాధారణ ఎన్నికల పరిశీలకులు ఖర్తడే కాళీ చరణ్ సుధామా రావు మాట్లాడుతూ ఎన్నికల నిబంధనల ప్రకారం గ్రామపంచాయతీ మొదటి విడత ఎన్నికలు ప్రశాంతంగా ఖమ్మం జిల్లాలో జరుగుతున్నాయని, ప్రజలు పెద్ద ఎత్తున వచ్చి తమ ఓటు హక్కు వినియోగించు కున్నారని తెలిపారు. పోలింగ్ ముగిసిన తర్వాత కౌంటింగ్ ప్రక్రియ కూడా కట్టుదిట్టంగా నిర్వహణకు అని చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. గ్రామాలలో వార్డు సభ్యులు, సర్పంచ్ కౌంటింగ్ ముగిసిన తర్వాత ఉప సర్పంచ్ ఎన్నిక ప్రక్రియ చేపట్టేందుకు చర్యలు తీసుకున్నామని అన్నారు. ఈ పర్యటనలో మండల తహశీల్దార్లు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# హెచ్‌పివి వ్యాక్సిన్ పట్ల సంపూర్ణ అవగాహన కల్పించాలి

– జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి – క్యాన్సర్ పట్ల ప్రజల్లో శాస్త్రీయ అవగాహన సంయుక్తంగా కల్పిద్దాం
– హెచ్‌పివి వ్యాక్సిన్ ద్వారా 14 సంవత్సరాల బాలికలకు క్యాన్సర్ లేని జీవితాన్ని అందించాలి
– జెడ్పీ సమావేశ మందిరంలో నిర్వహించిన హెచ్‌పివి శిక్షణ కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్





**ఖమ్మం ప్రతినిధి ప్రజాజ్యోతి** హెచ్.పి.వి. వ్యాక్సిన్ పట్ల ప్రజలలో అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి తెలిపారు.గురువారం జిల్లా ప్రజా పరిషత్ కార్యాలయం సమావేశ మందిరంలో జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన హెచ్.పి.వి. వ్యాక్సినేషన్ శిక్షణ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ ప్రజారోగ్య దృష్ట్యా హెచ్.పి.వి. వ్యాక్సిన్ అత్యంత కీలకమని, ముఖ్యంగా 14 సంవత్సరాల వయస్సు గల బాలికల్లో సర్వైకల్ క్యాన్సర్ నివారించడానికి బాలికలకు ఆరోగ్య భద్రత కల్పించాల్సిన అవసరం వుందని, చికిత్స వ్యయ భారాన్ని, మరణాలను తగ్గించవచ్చని తెలిపారు.ఆంకాలజిస్ట్ సిద్ధార్థ ముఖర్జీ రచించిన 'ది ఎంపరర్ ఆఫ్ ఆల్ మలాడీస్: ఎ బయోగ్రఫీ ఆఫ్ క్యాన్సర్ ' అనే పుస్తకం చదివితే క్యాన్సర్ చరిత్ర, దాని పురాతన మూలాలు, శాస్త్రీయ పురోగతి, (శస్త్రచికిత్స, కీమోథెరపీ) భవిష్యత్తు అవకాశాలను అర్థం చేసుకునే అవకాశం వుందని అన్నారు.హెచ్.పి.వి. వ్యాక్సిన్ ద్వారా సర్వయికల్ క్యాన్సర్ బాలికలలో రాకుండా నివారించవచ్చని, అందుకోసమే ప్రజల్లో పూర్తి అవగాహన కల్పించడానికి లైన్ డిపార్ట్మెంట్స్ సంయుక్తంగా కలిసి పని చేయాలని అన్నారు.హెచ్.పి.వి. వ్యాక్సిన్ ద్వారా 14 సంవత్సరాల బాలికలకు క్యాన్సర్ లేని జీవితాన్ని అందించాలని, కొత్త వ్యాక్సిన్ వస్తున్నప్పుడు ప్రజల్లో భయాలు ఉంటాయని, వాటిని దూరం చేయాలని, అపోహలు వద్దని, త్వరలోనే కేంద్ర ప్రభుత్వం వ్యాక్సిన్ ను అన్ని జిల్లాలకు పంపిస్తుందని, ఈ లోపు జిల్లాలో ప్రతి ఒక్కరికి ఈ వ్యాక్సిన్ పట్ల అవగాహన కల్పించాలని అన్నారు.మునిసిపాలిటీ, గ్రామ పంచాయితీ, ఐ.సి.డి.ఎస్. రెవెన్యూ, మెడికల్ డిపార్ట్మెంట్ ల సంయుక్త కార్యాచరణ మొదలవుతుందని,మీడియా ద్వారా, ఇన్ఫ్లుయెన్స్ పీపుల్ ద్వారా మంచి వాస్తవమైన సమాచారం చేరవేయాలని, రాష్ట్రంలోనే మన జిల్లాను ఆదర్శవంతంగా నిలుపుదామని జిల్లా కలెక్టర్ తెలిపారు.కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా. డి. రామారావు మాట్లాడుతూ నేటి నుండి హెచ్.పి.వి. వ్యాక్సిన్ ఓరియేంటేషన్ కార్యక్రమం మొదలయ్యిందని, క్రమంగా అందరికి ఓరియేంటేషన్ ఇస్తామని,చాలా సందర్భాల్లో శరీరం దీనిని దానికదే ఇమ్యూనిటీని ఏర్పాటు చేసుకుంటుందని, దీని నివారణకు వ్యాక్సిన్లు, పరిశుభ్రత ముఖ్యమని, నోరు, గొంతు, క్యాన్సర్ లను కూడా నివారించవచ్చని, టీకాలు వేయడం చాలా ముఖ్యమని తెలిపారు.ఈ కార్యక్రమంలో జెడ్పీ సి.ఈ.వో. దీక్షా రైనా, డిప్యూటీ.డి.ఎం.హెచ్.ఓ. డా. వేణు మాధవ రావు, ప్రభుత్వ జనరల్ హాస్పటల్ మెడికల్ సూపరింటెండెంట్ డా.ఎం.నరేందర్, గైనకాలజీ డిపార్ట్మెంట్ హెచ్.ఓ.డి. డా. కృపా ఉషశ్రీ, ప్రోగ్రాం ఆఫీసర్లు డా. ఎం. ప్రదీప్ బాబు, డా. అరుణాదేవి, డా.ప్రతాప్ సంపత్ కుమార్, డబ్ల్యూ.హెచ్.ఓ. కన్సల్టెంట్ డా. మురారీ, డెమో సుబ్రహ్మణ్యం, డి.పి.హెచ్.ఎన్.ఓ. శేషు పద్మ, హెల్త్ ఎడ్యుకేటర్ అన్వర్, కమ్యూనిటీ మొబిలైజర్ రఘురామ్, పి.హెచ్.సి. డాక్టర్లు, పారా మెడికల్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# యస్‌బిఐటిలో ముగిసిన రెండు రోజుల హ్యాకథాన్




**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి** స్థానిక విద్యార్థులలోని ఆలోచనలను పదును పెట్టే ఉద్దేశ్యంతో లాంచ్ ప్యాడ్ 1.0 పేరుతో యస్.బి.ఐ.టి. కళాశాల ప్రాంగణంలో నిర్వహించిన రెండు రోజుల హ్యాకథాన్ బుధవారంతో ముగిసిందని కళాశాల చైర్మన్ గుండాల కృష్ణ తెలిపారు. కొత్త విషయాలను ఆలోచించడం సృజనాత్మకత అవుతుందని, కొత్త విషయాలకు రూపాన్ని ఇవ్వడం ఆవిష్కరణ అవుతుందని కృష్ణ అభిప్రాయపడ్డారు. ఆధునిక సమాజంలో విద్యార్థులకు సృజనాత్మకత లేనిదే మనుగడ కష్టమని తెలియజేసారు.ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన హ్యాకథాన్ లో భాగంగా 35 బృందాలు పాల్గొనగా విద్య, ఆరోగ్య, వ్యవసాయ, స్వేచ్ఛ, ఆర్థిక రంగం, గ్రీన్ ఎనర్జి, వినోధం వంటి థీమ్స్ పై విద్యార్థులు వారి వారి ఆలోచనలను ప్రెజెంటేషన్ ద్వారా ప్రదర్శించారని కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ డా జి. ధాత్రి తెలిపారు. మూడు అంచలుగా పరీక్షించి విజేతలను ఎంపిక చేసినట్లు, గెలుపొందిన విద్యార్థులను అభినందించి ప్రశంసా పత్రాలను అందించినట్లు కళాశాల వైస్ చైర్మన్ కె. శ్రీచైతన్య తెలిపారు.నూతన ఆవిష్కరణలకు సృజనాత్మకత మూలం అని కళాశాల ప్రిన్సిపల్ డా జి. రాజ్ కుమార్ అభిప్రాయపడ్డారు. గెలుపొందిన వారిలో మొదటి స్థానంలో జె. పార్థు. కె. ఆదర్శ్, బి.అభిలాష్, ద్వితియ స్థానంలో బి.జషిక, కె. ఖ్యాతి, పి. హాసిని తృతీయ స్థానంలో కె. చరణిశ్రీ, పి. శ్రీకృతిక,యల్.అమృత,యమ్.నమ్రత నిలిచారని ప్రకటించారు.మిగిలిన స్థానాలలో టెక్ స్పార్క్, క్యాంపస్ మార్ట్, ఐడియా ఆర్కిటెక్స్, ఉత్తమ ప్రదర్శనకు గాను స్వప్నిక, యు. జయశ్రీ నిలిచారని తెలిపారు.ఈ కార్యక్రమంలో కళాశాల ఇన్నోవేషన్ అండ్ ఇన్ క్యుబేషన్ సెల్ ఇనచార్జ్ డా మురళీ మోహన్, పి. అశ్విని, అకడమిక్ డైరెక్టర్స్ గుండాల ప్రవీణ్ కుమార్,గంధం శ్రీనివాసరావు, డా ఎ.వి.వి. శివ ప్రసాద్, విభాగాధిపతులు డా అమిత్ బింధాజ్, డా చరణ్ సింగ్,డా సుప్రియ, డా స్ఫూర్తి, డా పద్మావతి, డా పి. రామకృష్ణ, యన్. నాగమణి, డా జి. ప్రభాకర్, టి.పి.ఒ. యన్. సవిత తదితరులు పాల్గొన్నారు.

### కాకర్ల రేవతిని గెలిపించండి
# ఉత్తమ పంచాయతీగా తీర్చిదిద్దుతాను: మధుబాబు

– అభివృద్ధి చేసేవారిని ఆదరించండి.. రేవతిని గెలిపించండి.. మధుబాబు
– గంగారం మేనిఫెస్టో విడుదల చేసిన మధుబాబు.. గెలుపు రోజే ఇంటిగ్రేటెడ్ మార్కెట్‌కి శ్రీకారం







**సత్తుపల్లి డిసెంబర్11(ప్రజా జ్యోతి)** స్థానిక సర్పంచ్ ఎన్నికల్లో భాగంగా గంగారం గ్రామపంచాయతీ కాంగ్రెస్ అభ్యర్థి కాకర్ల రేవతి గెలుపు గంగారం గ్రామ అభివృద్ధికి మలుపుగా మారుతుంది అనటానికి నిదర్శనంగా ఆ గ్రామ అభివృద్ధి ప్రదాత, శ్రీమంతుడు,సీనియర్ కాంగ్రెస్ నాయకులు,మాజీ వైస్ ఎంపీపీ, అభివృద్ధి ప్రదాత దాసరి వెంకటరామిరెడ్డి (చిట్టి నాయన) వారి తనయుడు మధుమోహన్ రెడ్డి(మధుబాబు) గంగారం గ్రామాన్ని ఒక మోడరన్ పంచాయతీగా తీర్చిదిద్దటానికి గురువారం మేనిఫెస్టో విడుదల చేశారు. ముందుగా సర్పంచ్ అభ్యర్థితో రింగ్ సెంటర్లో గల ఆంజనేయ స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు పాల్గొన్నారు. అనంతరం రింగ్ సెంటర్లో ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన అభ్యర్థిని గెలిపించినట్లయితే గంగారం గ్రామాన్ని ఉత్తమ గ్రామ పంచాయతీగా తీర్చిదిద్దుతానని మేనిఫెస్టో రిలీజ్ చేశారు. ఎలక్షన్ జరిగి గెలుపొంది, ప్రమాణస్వీకారం రోజే ఇంటిగ్రేటెడ్ మార్కెట్ పంచాయతీ కార్యాలయ భవన నిర్మాణం శంకుస్థాపన చేస్తానని, గెలిచిన వారం రోజుల్లోనే గ్రామం మొత్తం డ్రైనేజీ నిర్మాణ పనులు ప్రారంభిస్తామని, గ్రామ వ్యాప్తంగా ఉన్న మంచినీటి సమస్యను 30 రోజుల్లో పూర్తి పరిష్కారం చూపుతానని, అర్హులైన అందరికీ ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేపిస్తానని, ఇండ్ల స్థలాలు లేని నిరుపేదలకు స్థలాలు ఏర్పాటు చేసి,ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేస్తానని, 90 రోజుల్లో గ్రామంలో అన్ని వీధులలో సిసి రోడ్లు నిర్మాణ ప్రక్రియను పూర్తి చేస్తానని, గ్రామాన్ని శుభ్రపరచటానికి ఎలక్ట్రికల్ మిషనరీ ఏర్పాటు చేపిస్తానని, గ్రామంలో అవసరమైన చోట్ల దేవాలయాలు, చర్చిలు, మసీదులు,నిర్మాణం చేస్తానని, ప్రజల అవసరాల మేరకు 600 మంది కూర్చునే విధంగా కమ్యూనిటీ హాలు ఏర్పాటు చేపిస్తానని, గంగారం బంగ్లా ఆవరణలో పార్కు ఆధునీకరణ,బడుగు, బలహీన వర్గాల విద్యార్థులకు నిరుద్యోగులకు లైబ్రరీ ఏర్పాటు, ప్రజలకు ఉపయోగపడే విధంగా గంగారం ఉన్నత పాఠశాలలో షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణము, అర్హులైన వారందరికీ రేషన్ కార్డులు,పెన్షన్లు ,గ్రామంలో ప్రతి కూడలిలో సెంట్రల్ లైటింగ్, గంగారం చెరువు ఆధునీకరణ పనులు, స్నానాల ఘాట్, ఉన్నత పాఠశాలలో వాకింగ్ ట్రాక్, ప్రతి కాలనీలో ప్రజలకు ఉపయోగమైన ఒపెన్ జిమ్, ప్రతిరోజు మీ ఇంటికి వచ్చి చెత్త తీసుకెళ్లడానికి 2 ట్రాక్టర్లు ఏర్పాటు చేపిస్తామని, గంగారం గ్రామం గ్రామపంచాయతీ ఉత్తమంగా తీర్చిదిద్ది, అభివృద్ధి బాటలో నెంబర్ వన్ స్థాయిని నిలబెడతానని మేనిఫెస్టో రిలీజ్ చేశారు. అభివృద్ధి అనేది కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యం అవుతుందని, అధిష్టానం గ్రామ పెద్దలు నిలబెట్టిన కాకర్ల రేవతిని అత్యధిక మెజారిటీతో కత్తెర గుర్తుపై మీ అమూల్యమైన ఓటు వేసి ఆమెను గెలిపిస్తే గంగారం అభివృద్ధికి ఇబ్బంది ఉండదని తెలియజేశారు. ఇప్పటికే గ్రామంలో ప్రతి ఒక్కరికి అండగా ఉంటూ ఏ ఇబ్బంది వచ్చినా మధు బాబు ఉన్నాడనే స్ఫూర్తిని ప్రజలలో నింపుతున్నానని, ప్రజలు అవసరాలకు ప్రజలు మంచికి ఏమి చేయటానికైనా వెనకంజ వేయనని, ప్రజల కోసం మా తరాల నుండి సేవలు చేస్తున్నామని మన గంగారం గ్రామం కోసం కాకర్ల రేవతి గెలిపించాలని ఆయన ప్రజలకు విన్నవించారు. ఇలాంటి మ్యానిఫెస్టో రిలీజ్ చూసిన గ్రామంలో ప్రతి ఒక్కరు ఆశ్చర్యానికి గురవుతున్నారు. రాష్ట్రంలో ఎక్కడా లేనివిధంగా అభివృద్ధికి ఇంతగా ముందుకు వస్తుంటే ఎవరు మాత్రం ఓటు వేయకుండా ఉంటారు అనేది పలువురు చర్చించుకుంటున్నారు. ఎవరి కోరుకున్న గ్రామాభివృద్ధి నిరుపేదల కోసం కోరుకుంటారు అనే ధోరణిలో గంగారం గ్రామపంచాయతీ అత్యధిక మెజారిటీతో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గెలవబోతోంది అనటానికి ఇది ఒక ఉదాహరణ మాత్రమే. ఈ కార్యక్రమంలో కోలగట్ల చెన్నకేశవరావు,యామాల ముత్యాలరావు,కావేటి అప్పారావు,బండారు మారే శ్వరరావు, బత్తుల నారాయణ, చెమట వెంకటేశ్వరరావు,ఎస్ కే సుభాని,కోటమర్తి జవహర్లాల్,కోటమర్తి రమేష్, జల్లిపల్లి వాసుదేవరావు, కాలసాని, బెజవాడ మనోజ్, నాగేశ్వరరావు,చిన్ని, వెంకటేశ్వరరావు,ఊకే చలమారావు,కోటా శీను, భారీ ఎత్తున గ్రామస్తులు, మహిళలు,కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## 17నుండి 21 వరకు రాష్ట్రపతి పర్యటన

### శీతాకాల విడిది సందర్భంగా ప్రత్యేక ఏర్పాట్లు
### అధికారులతో సమీక్షించిన సిఎస్ రామకృష్ణారావు

హైదరాబాద్,డిసెంబర్11(ప్రజాజ్యోతి): శీతాకాల విడిదిలో భాగంగా రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఈనెల 17 నుంచి 21 వరకు హైదరాబాద్ రాష్ట్రపతి నిలయంలో బస చేస్తారని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. రామకృష్ణారావు తెలిపారు. ఐదు రోజులపాటు రాష్ట్రంలో రాష్ట్రపతి పర్యటన నేపథ్యంలో చేపట్టాల్సిన ఏర్పాట్ల పై గురువారం డా.బి.ఆర్.అంబేద్కర్ రాష్ట్ర సచివాలయంలో ఉన్నతాధికారులతో సమీక్షించారు. రాష్ట్రపతి పర్యటనకు సంబంధిత అధికారులు సమన్వయంతో పని చేసి



విస్తృత ఏర్పాట్లు చేయాలని సి.ఎస్. ఆదేశించారు. కేంద్ర ప్రభుత్వ విభాగాలు, రాష్ట్ర ప్రభుత్వ అధికారులు, రాష్ట్రపతి నిలయం అధికారులు సమన్వయంతో ఏర్పాట్లు చేయాలని సూచించారు. పోలీసు శాఖ తగు భద్రతా, ట్రాఫిక్, బందోబస్త్ ప్రణాళికను రూపొందించాలని, అగ్నిమాపక శాఖ అవసరమైన సిబ్బందితో పాటు తగిన అగ్నిమాపక ఏర్పాట్లు, ఫైర్ టెండర్లను ఏర్పాటు చేయాలని, వైద్య, ఆరోగ్యశాఖ వైద్య బృందాన్ని అందుబాటులో ఉంచాలని ఆదేశించారు. రోడ్డు భవనాల శాఖ విభాగం అవసరమైన బారికేడింగ్‌లు, ఇతర ఏర్పాట్లు చేయాలని, జీహెచ్ఎంసీ, పోలీసు శాఖల సమన్వయంతో రోడ్ల మరమ్మతులు చేపట్టాలని, నిరంతర విద్యుత్ సరఫరా ఉండే విధంగా తగు చర్యలు తీసుకోవాలని విద్యుత్ శాఖ అధికారులను ఆదేశించారు. రాష్ట్రపతి నిలయంలో 24 గంటలు స్నేక్ క్యాచర్ బృందాన్ని అందుబాటులో వుంచాలని ఆదేశించారు. జీహెచ్ఎంసీ సమన్వయంతో రాష్ట్రపతి నిలయం పరిసరాల్లో కోతుల బెడదను ఎదుర్కొనేందుకు ప్రత్యేక బృందాలను నియమించాలని, అదేవిధంగా తేనెటీగలను పట్టుకోవానికి ముందుస్తు ఏర్పాట్లు చేయాలని జీహెచ్ఎంసీ అధికారులను ఆదేశించారు. సమీక్షా సమావేశంలో డీజీపీ శివధర్ రెడ్డి, రోడ్లు భవనాల శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి వికాస్ రాజ్, హోమ్ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి సి.వీ ఆనంద్, హైదరాబాద్ నగర పోలీస్ కమిషనర్ వీసీ సజ్జనార్, ఇంధన శాఖ ముఖ్య కార్యదర్శి నవీన్ మిట్టల్, పొలిటికల్ కార్యదర్శి ఈ. శ్రీధర్, అదనపు డిజిపిలు మహేష్ భగవత్, ఉఊఓఅ కమిషనర్ ఆర్.వి.కర్ణన్, అగ్నిమాపక శాఖ డీజీ విక్రమ్ సింగ్ మాన్, సమాచార పౌర సంబంధాల శాఖ స్పెషల్ కమిషనర్ అఠ. ప్రియాంక, ప్రొటోకాల్ డైరెక్టర్ శివలింగయ్య ఇతర ఉన్నత అధికారులు పాల్గొన్నారు.

## అనుమానాస్పద 3.02 కోట్ల ఐఆర్‌సీటీసీ ఖాతాల తొలగింపు

### రైల్వే శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ వెల్లడి

న్యూఢిల్లీ,డిసెంబర్11(ప్రజాజ్యోతి): తత్కాల్ టికెట్ల జారీ విషయంలో ఇటీవల అనేక మార్పులకు శ్రీకారం చుట్టిన కేంద్ర ప్రభుత్వం.. ఐఆర్‌సీటీసీ ఖాతాల ఏరివేతనూ అదే స్థాయిలో చేపట్టింది. ఇందులో భాగంగా ఈ ఏడాదిలో జనవరి నుంచి ఇప్పటి వరకు 3.02 కోట్ల అనుమానాస్పద యూజర్ ఐడీలను డీయాక్టివేట్ చేసినట్లు రైల్వే శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ వెల్లడించారు. ఒఐంఓంఎ వంటి యాంటీ బాట్ టెక్నాలజీని వినియోగించి నకిలీ, ఆటోమేటెడ్ ప్రయత్నాలను అడ్డుకున్నట్లు తెలిపారు. ఈ మేరకు లోక్‌సభలో ఆయన ఓ ప్రశ్నకు ఆయన గురువారం లిఖితపూర్వక సమాధానం ఇచ్చారు.సామాన్యులకు సాధారణ, తత్కాల్ టికెట్లు అందేలా రిజర్వేషన్ వ్యవస్థ తీర్చిదిద్దేందుకు అనేక చర్యలు తీసుకున్నట్లు మంత్రి వెల్లడించారు. తత్కాల్ వ్యవస్థలో పారదర్శకత తీసుకొచ్చేందుకు ఆధార్ బేస్డ్ ఓటీపీ వ్యవస్థను దశలవారీగా అందుబాటులోకి తెచ్చినట్లు చెప్పారు. ప్రస్తుతం 322 రైళ్లకు దీన్ని వర్తింపజేశామన్నారు. దీని ద్వారా ఆయా రైళ్లలో తత్కాల్ టికెట్ల అందుబాటు సమయం దాదాపు 65 శాతం మేర పెరిగిందని చెప్పారు. అలాగే రిజర్వేషన్ కౌంటర్ల వద్ద తత్కాల్ బుకింగ్స్‌కు ఓటీపీ వెరిఫికేషన్ విధానాన్ని డిసెంబర్ 4 వరకు 211 రైళ్లకు వర్తింపజేసినట్లు తెలిపారు. దీనివల్ల 96 పాపులర్ ట్రైన్ల టికెట్ల అందుబాటు సమయం 95 శాతం మేర పెరిగిందని అశ్విని వైష్ణవ్ పేర్కొన్నారు.

## కొండా సురేఖకు నాన్ బెయిలబుల్ వారెంట్ జారీ

### నాన్ బెయిలబుల్ వారంటే అబద్ధం: కొండా సురేఖ

హైదరాబాద్,డిసెంబర్11(ప్రజాజ్యోతి): తెలంగాణ దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖకు నాంపల్లిలోని ప్రత్యేకకోర్టు గురువారం నాన్ బెయిలబుల్ వారెంట్ జారీ చేసింది. బీఆర్ఎస్



కార్యనిర్వాహక అధ్యక్షుడు, మాజీ మంత్రి కేటీఆర్ దాఖలు చేసిన పరువు నష్టం దావా కేసులో మంత్రి కొండా సురేఖపై ఈ నాన్ బెయిలబుల్ వారెంట్ జారీ చేసింది. అనంతరం ఈ కేసు విచారణను వచ్చే ఏడాది ఫిబ్రవరి 5వ తేదీకి నాంపల్లి ప్రత్యేక కోర్టు వాయిదా వేసింది. తనపై జరుగుతున్న ప్రచారంపై దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ స్పందించారు. కొన్ని పత్రికలు, ఛానళ్లు, వెబ్ సైట్లలో తనకు కోర్టు నాన్ బెయిలబుల్ వారెంట్ జారీ చేసినట్లు వార్తలు వస్తున్నాయన్నారు. ఈ వార్తలు పూర్తిగా అవాస్తవం అని ఆమె గురువారం హదరాబాద్‌లో స్పష్టం చేశారు. ఈ కేసులో తదుపరి విచారణ.. ఫిబ్రవరి 5వ తేదీన ఉ ఒదన్నారు. ఆ రోజు జరిగే విచారణకు హాజరుకావాలని కోర్టు తనకు స్పష్టం చేసిందన్నారు. ఈ విషయాన్ని పరిగణలోకి తీసుకోవాలని మంత్రి కొండా సురేఖ విజ్ఞప్తి చేశారు.

# కాంగ్రెస్ అగ్రనేతలతో సీఎం రేవంత్ భేటీ

పూర్తి సహకారం ఇస్తున్నాం. దిల్లీలో కలిసిన అందరినీ ఈ కార్యక్రమానికి రావాలని పిలిచానని తెలిపారు. ఈనెల 13న ఉప్పల్ స్టేడియంలో జరిగే ఫుట్‌బాల్



మ్యాచ్‌లో మెస్సీ, ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, అంతర్జాతీయ ఫుట్‌బాల్ క్రీడాకారులు పాల్గొంటున్నారు. మెస్సీ పర్యటన, ప్రముఖుల రాక నేపథ్యంలో పోలీసులు కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేస్తున్నారు.ఢిల్లీ పర్యటనలో సీఎం రేవంత్ బిజీబిజీగా గడిపారు. ఉదయం పార్లమెంట్‌లో ఏఐసీసీ అధక్షులు మల్లికార్జునఖర్గేతో పాటు రాహుల్ గాంధీ, ప్రియాంకా గాంధీతో సమావేశమయ్యారు. ఇటీవల రాష్ట్రంలో నెలకొన్న తాజా పరిణామాలు, గ్లోబల్ సమ్మిట్‌కు సంబంధించిన అంశాలను వారి దృష్టి తీసుకెళ్లారు. గ్లోబల్ సమ్మిట్‌ను ఏ విధంగా విజయవంతం చేశామనే అంశాలపై చర్చించారు. దిల్లీ పర్యటనకు వెళ్లిన సీఎం రేవంత్‌రెడ్డి, మంత్రి వివేక్‌తో పాటు పార్టీకి చెందిన పలువురు ఎంపీలు వారితో భేటీ అయ్యారు. పార్టీ బలోపేతం, ప్రభుత్వ పనితీరు, సంక్షేమ పథకాల అమలుపై సోనియా, రాహుల్, ప్రియాంకలకు సీఎం రేవంత్ వివరించినట్లు సమాచారం. ఇటీవల నిర్వహించిన గ్లోబల్ సమిట్, పెట్టుబడుల వివరాలను సోనియాకు ఆయన వివరించినట్లు తెలిసింది.

# పురపాలక, పట్టణాభివృద్ధి శాఖలో సమగ్ర నీటి నిర్వహణ

### రూ.9,500 కోట్లతో 506 ప్రాజెక్టులకు పరిపాలన అనుమతులు
### అమరావతిలో లోక్‌భవన్, అసెంబ్లీ దర్బార్ హాల్ నిర్మాణం
### గవర్నర్ కార్యాలయం, రెండు గెస్ట్ హౌస్‌లు, స్టాఫ్ క్వార్టర్లకు అనుమతి
### 44 అంశాలపై మంత్రివర్గం సుదీర్ఘంగా చర్చ
### క్వాంటం కంప్యూటింగ్‌లో రూ.1421 కోట్ల పెట్టుబడులు
### 3057 మందికి క్వాంటం అప్లికేషన్స్‌లో శిక్షణ
### కేబినేట్ వివరాలు వెల్లడించిన మంత్రి పార్ధసారథి

అమరావతి,డిసెంబర్11: పురపాలక, పట్టణాభివృద్ధి శాఖలో సమగ్ర నీటి నిర్వహణకు సంబంధించి దాదాపు రూ.9,500 కోట్లతో 506 ప్రాజెక్టులకు పరిపాలన అనుమతులకు మంత్రివర్గం ఆమోదం తెలిపింది. రాజధాని అమరావతిలో లోక్‌భవన్, అసెంబ్లీ దర్బార్ హాల్, గవర్నర్ కార్యాలయం, రెండు గెస్ట్ హౌస్‌లు, స్టాఫ్ క్వార్టర్ల నిర్మాణానికి మంత్రివర్గం అంగీకారం లభించింది. ముఖ్యమంత్రి చంద్రబాబు అధ్యక్షతన సచివాలయంలో దాదాపు రెండున్నర గంటల పాటు సాగిన మంత్రివర్గ సమావేశంలో 44 అజెండా అంశాలకు ఆమోదం తెలిపారు. సమావేశం ముగిసిన తర్వాత కేబినెట్ నిర్ణయాలను మంత్రి పార్ధసారథి మీడియాకు వివరించారు. 44 అంశాలపై మంత్రివర్గం సుదీర్ఘంగా చర్చించి ఆమోదం తెలిపిందని మంత్రి పార్ధసారథి తెలిపారు. అమృత్ 2 లో భాగంగా 2026 మార్చి 31 కల్లా పెండింగ్ పనులు ప్రారంభించాలని కేంద్రం స్పష్టం చేసిందని.. అమృత్ 2లో భాగంగా 506 పెండింగ్ ప్రాజెక్టులను రూ.9,613 కోట్ల నిధులతో చేపట్టేందుకు మంత్రివర్గం ఆమోదం తెలిపిందన్నారు. రూ.163 కోట్లతో అమరావతిలో లోక్ భవన్ నిర్మాణానికి టెండర్లు పిలిచే ప్రతిపాదనలకు ఆమోదం లభించిందన్నారు. ఎల్ 1 బిడ్లను ఆమోదించే బాధ్యతను సీఆర్డీఏ కమిషనర్‌కు అప్పగిస్తూ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. అమరావతిలో ఇ 3 రోడ్డు విస్తరణకు ఎల్ 1 బిడ్ ఆమోదానికి అమరావతి డెవలప్‌మెంట్ కార్పోరేషన్ ఎండీకి బాధ్యతలు అప్పగించామన్నారు. సీడ్ యాక్సిస్ రహదారిని 16వ జాతీయ రహదారికి అనుసంధానించే పనులకు రూ.532కోట్ల మేర టెండర్లు పిలిచేందుకు కేబినెట్ ఆమోదముద్ర వేసింది. కుప్పంలో పాలేరు నదిపై చెక్ డ్యాంల నిర్వహణకు పరిపాలన అనుమతులు మంజూరు చేసింది. ఆంధ్రప్రదేశ్ ప్రిజన్స్ అండ్ కరెక్షనల్ సర్వీసెస్ ముసాయిదా బిల్లుపై కేబినెట్‌లో చర్చించారు. ఎస్ఐపీబీలో తీసుకున్న పలు కీలక నిర్ణయాలకు మంత్రివర్గం ఆమోదం తెలిపింది. రాష్ట్రపెట్టుబడుల ప్రోత్సాహక మండలి సమావేశంలో 26సంస్థల ఏర్పాటుకు సంబంధించి ఆమోదం తెలిపిన దాదాపు రూ.20,444 కోట్ల పెట్టుబడులకు మంత్రివర్గం పచ్చజెండా ఊపింది.

వీటి ద్వారా 56వేల పైచిలుకు ఉద్యోగాల కల్పన జరుగనుందని మంత్రి పార్ధసారథి తెలిపారు.చిత్తూరు జిల్లా కుప్పంలో పలార్ నదిపై చెక్ డ్యాం నిర్మాణానికి



రూ.15.96 కోట్ల నిధులను పెంచే ప్రతిపాదనకు ఆమోదం లభించిందన్నారు. గిరిజన సంక్షేమ పాఠశాలల్లో 417 టీచర్ పోస్టులను అప్‌గ్రేడ్ చేసే ప్రతిపాదనకు కేబినెట్ ఆమోదం తెలిపిందన్నారు. సాంఘిక సంక్షేమం విభాగంలో సామాజిక సేవలో అనుభవం ఉన్న వ్యక్తులను చైర్మన్లు, మెంబర్లుగా నియమించే ప్రతిపాదనకు కేబినెట్ ఓకే చెప్పిందన్నారు. దేశంలో తొలి క్వాంటం కంప్యూటర్ అమరావతిలో ఏర్పాటు చేస్తున్న దృష్ట్యా కీలక ప్రతిపాదనకు ఆమోదం తెలిపామని చెప్పారు. క్వాంటం కంప్యూటింగ్‌లో రూ.1421 కోట్ల రూపాయల పెట్టుబడులకు రాష్ట్ర కేబినెట్ ఆమోదం తెలిపిందన్నారు. 3057 మందికి క్వాంటం అప్లికేషన్స్‌లో శిక్షణ ఇచ్చి ఉద్యోగాలు ఇచ్చే ప్రతిపాదనలకు కేబినెట్ ఆమోదం చెప్పిందని అన్నారు. క్వాంటం కంప్యూటింగ్ విభాగంలో పెట్టుబడులు పెట్టేందుకు వచ్చిన 11 సంస్థల ప్రతిపాదనలకు ఏపీ కేబినెట్ ఆమోద ముద్ర వేసిందని మంత్రి పార్ధసారథి తెలిపారు. క్వాంటం కంప్యూటర్లు తయారు చేయడం కోసం ముందుకు వచ్చిన పలు సంస్థల ప్రతిపాదనలకు, అలాగే క్వాంటం కంప్యూటింగ్ లో శిక్షణ, ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు వచ్చిన ప్రతిపాదనలకు ఆమోదం తెలిపామన్నారు. ఇటీవల ఎస్ఐపీబీ సమావేశంలో తీసుకున్న పలు పెట్టుబడులకు కేబినెట్ ఆమోదం తెలిపిందన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 14 సంస్థలకు సంబంధించి 20267 కోట్ల రూపాయల పెట్టుబడులకు కేబినెట్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చిందన్నారు.

రాష్ట్రవ్యాప్తంగా గ్రీన్ ఎనర్జీ ఉత్పత్తి పెంచడాన్ని సీఎం చంద్రబాబు ప్రతిష్టాత్మకంగా తీసుకున్నారన్నారు. విద్యుత్ చార్జీలను రూ. 5.12 నుంచి 4 రూపాయలకు తీసుకురావాలన్నది సీఎం లక్ష్యమని చెప్పారు. దీని కోసం రాష్ట్రంలో సోలార్ విద్యుత్ ఉత్పత్తి కోసం పలు సంస్థల ప్రతిపాదనలను కేబినెట్ ఆమోదించిందన్నారు. కృష్ణపట్నం పోర్టులో 4731 ఎకరాలు మల్టీ ప్రాడక్ట్ సెజ్ ఏర్పాటు కోసం 2010లో ల్యాండ్ కొనుక్కున్నారని.. అక్టోబర్ 2019లో గత ప్రభుత్వం ఈ భూ కేటాయింపులను రద్దు చేసిందన్నారు. దీన్ని కోర్టు కొట్టి వేయడం వల్ల ప్రాజెక్టు పదేళ్లు ఆలస్యమైనందున పెనాల్టీని రద్దు చేస్తూ కేబినెట్ నిర్ణయం తీసుకుందన్నారు. 3 ఏళ్లలో తొలిదశ ప్రాజెక్టు నిర్మాణాన్ని ప్రారంభించాలని సమయం ఇస్తూ నిర్ణయం తీసుకున్నట్లు చెప్పారు. మహిళల ప్రపంచ కప్ గెలుపులో విశేష ప్రతిభ చూపిన రాష్ట్ర క్రీడాకారిణి శ్రీ చరణికి ప్రోత్సాహకం ఇవ్వాలని కేబినెట్‌లో నిర్ణయం తీసుకున్నామన్నారు. శ్రీ చరణికి రూ.2.5 కోట్ల నగదు, విశాఖపట్నంలో 500 గజాలు ఇంటి స్థలం ఇవ్వాలని నిర్ణయించినట్లు పార్ధసారథి చెప్పారు. గ్రాడ్యుయేషన్ పూర్తయ్యాక గ్రూప్ 1 ఉద్యోగం ఇచ్చే ప్రతిపాదనకు మంత్రి వర్గం ఆమోదం తెలిపిందని చెప్పారు. పీఎం సూర్యఘర్ కింద ఇంటిపై సోలార్ ప్యానళ్లు ఏర్పాటు చేసుకునే బీసీలకు అదనంగా సబ్సిడీ ఇవ్వాలని నిర్ణయించామన్నారు. కేంద్రం ఇచ్చే సబ్సిడీకి అదనంగా రాష్ట్ర ప్రభుత్వం రూ.20 వేల అదనపు సబ్సిడీ ఇవ్వాలని నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. 200 యూనిట్ల వరకు విద్యుత్ వినియోగం కలిన బీసీ వినియోగదారులకు రూ.20 వేల సబ్సిడీ ఇవ్వాలని నిర్ణయించామన్నారు.

# చైనా సరిహద్దు వెంట ఘోర రోడ్డు ప్రమాదం

మొదటిపేజీ తరువాయి..

హుయులియాంగ్ - చగ్లగామ్ రహదారిపై ఈ ఘటన జరిగింది. అస్సోంలోని టిన్సుకియా జిల్లాకు చెందిన రోజు వారి కూలీలను తీసుకువెళ్తున్న ఓ ట్రక్కు మార్గమధ్యలో ఈ ప్రమాదానికి గురైనట్లు తెలుస్తుంది. ఈ ప్రమాదంలో ట్రక్కులో ఉన్న 22 మంది కూలీలు



చనిపోయినట్లు పోలీసులు భావిస్తున్నారు. సమాచారం అందుకున్న పోలీసులు, రెస్క్యూ టీమ్ హుటాహుటిన ఘటనా స్థలానికి చేరుకొని సహాయకచర్యలు చేపట్టారు. వాస్తవానికి ఈ ఘటన సోమవారం అంటే మూడు రోజుల క్రితం జరిగింది. ఈ ప్రమాదం నుంచి ఓ కార్మికుడు గాయాలతో బయటపడి పట్టణానికి చేరుకున్నాడు. అతడు ఇచ్చిన సమాచారం వల్లనే ఈ విషాద ఘటన గురించి పోలీసులకు తెలిసింది. గాయపడ్డ ఆ కార్మికుడి మెరుగైన చికిత్స కోసం అస్సాంకు తరలించారు. ప్రమాద ఘటన గురించి అంజావ్ జిల్లా డిప్యూటీ కమిషనర్ మిల్లో కొజిన్ ధృవీకరించారు. ప్రమాదంపై మాట్లాడుతూ.. ఈ ఘటన అంతర్జాతీయ సరిహద్దుకు 45 కిలోమీటర్ల దూరంలో, సముద్ర మట్టానికి దాదాపు 10 వేల అడుగుల ఎత్తులో ఉందన్నారు. ఇప్పటి వరకు 17 మృతదేహాలను వెలికి తీసినట్లు తెలిపారు. రెస్క్యూ టీమ్ సహాయక చర్యలు కొనసాగిస్తున్నాయని చెప్పారు. ప్రమాదానికి గల కారణాలు తెలియరాలేదు. ఈ ప్రమాదంపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు మిలో కొజిన్ వెల్లడించారు.

# కృత్రిమమేధకు మైక్రోసాఫ్ట్ భారీ పెట్టుబడులు

మొదటిపేజీ తరువాయి..

ఉత్తమైన మౌళిక సదుపాయాల్ని కల్పించనున్నట్లు చెప్పారు. సుమారు 17.5 బిలియన్ల డాలర్లు పెట్టుబడి పెడుతున్నట్లు సత్యానాదెళ్ల తెలిపారు. ఆసియా ఖండంలోనే మైక్రోసాఫ్ట్‌కు చెందిన అత్యంత భారీ పెట్టుబడి ఇదేఅని పేర్కొన్నారు. దేశవ్యాప్తంగా క్లౌడ్ ఎ÷-లాట్‌ఫామ్ విస్తృతంగా వ్యాపిస్తున్నట్లు మైక్రోసాఫ్ట్ చైర్మెన్ తెలిపారు. అజూర్ కంప్యూటర్ వ్యవస్థపై వర్క్ చేస్తున్నట్లు చెప్పారు. ప్రపంచవ్యాప్తంగా 70 కన్నా ఎక్కువ సంఖ్యలో డేటా సెంటర్లు ఉన్నాయన్నారు. భారత్‌లోనూ మైక్రోసాఫ్ట్ సెంటర్లు పెరుగుతున్నట్లు ఆయన చెప్పారు. గిట్‌హబ్ లో 2030 నాటికి ఇండియా నెంబర్ వన్‌గా మారుతుందని ఆయన అంచనా వేశారు. భారత్‌లో జియోతోనూ భాగస్వామ్యం ఉందన్నారు. 2026లో కొత్త డేటా సెంటర్ ప్రాంతం ఆపరేషనల్‌గా మారనున్నట్లు నాదెళ్ల చెప్పారు. దక్షిణమధ్య భారతంలో కొత్త డేటా సెంటర్‌ను ఏర్పాటు చేయబోనున్నట్లు నాదెళ్ల పేర్కొన్నారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్‌పై సుమారు రెండు కోట్ల మంది భారతీయులకు నైపుణ్య శిక్షణ ఇవ్వనున్నట్లు నాదెళ్ల తెలిపారు. ప్రభుత్వానికి చెందిన ఈ-శ్రమ్ ప్రోగ్రామ్ ద్వారా అసంఘటిత కార్మికులను ఏఐతో చైతన్యపరచవచ్చు అన్నారు. భారత్‌లోని ప్రతి వ్యక్తిని, ప్రతి సంస్థను బలోపేతం చేయడమే తమ లక్ష్యమని నాదెళ్ల పేర్కొన్నారు.

## హౌస్ ఆఫ్ లార్డ్స్ సభ్యుడిగా ప్రవాస భారతీయుడు

### ఉదయ్ నాగరాజు ఎన్నికపై కెటిఆర్ అభినందనలు

హైదరాబాద్,డిసెంబర్11(ప్రజాజ్యోతి): బ్రిటన్ ఎగువ సభ హౌస్ ఆఫ్ లార్డ్స్ సభ్యుడిగా ప్రవాస భారతీయుడు ఉదయ్ నాగరాజు ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా ఆయనకు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా కేటీఆర్ సోషల్ మీడియా వేదికగా ఆయన ప్రస్థానాన్ని కొనియాడారు. ఇంగ్లండ్ రాజు చేతుల మీదుగా హౌస్ ఆఫ్ లార్డ్స్ సభ్యుడిగా నామినేట్ అయినందుకు ఉదయ్ నాగరాజు మనస్ఫూర్తిగా అభినందనలు తెలుపుతున్నానన్నారు. యూకేలో పబ్లిక్ ఆఫీస్ కోసం పోటీ చేయడం దగ్గరి నుంచి మొదలుకొని.. నేడు ఈ అరుదైన గౌరవం దక్కించుకోవడం వరకు ఆయన ప్రయాణం ఎంతో స్ఫూర్తిదాయకమన్నారు. కొత్త బాధ్యతల్లో మీకు అంతా మంచే జరగాలని, మరిన్ని విజయాలు సాధించాలని కేటీఆర్ ఆకాంక్షించారు. ఉదయ్ నాగరాజు స్వస్థలం సిద్దిపేట జిల్లా కొహెడ మండలం శనిగరం. సామాన్య మధ్య తరగతి కుటుంబంలో హనుమంత రావు-నిర్మలాదేవి దంపతులకు జన్మించారు. ఆయన వరంగల్, హైదరాబాద్‌లో చదువుకున్నారు. బ్రిటన్‌లోని ప్రముఖ యూనివర్సిటీ కాలేజీ ఆఫ్ లండన్‌లో పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్‌లో పీజీ చేశారు. ఆయన ఏఐ ప్రభావాన్ని ముందే పసిగట్టి ఏఐ పాలసీ లాబ్స్ పేరుతో థింక్ ట్యాంక్‌ని నెలకొల్పారు. అలాగే, అంతర్జాతీయ స్థాయిలో వక్తగా పేరుపొందారు. ఇక హౌస్ ఆఫ్ లార్డ్స్‌కు సభ్యులను ప్రధాని సలహా మేరకు ఇంగ్లండ్ రాజు నామినేట్ చేస్తుంటారు. రాజకీయ పార్టీలు, స్వతంత్ర కమిటీ, ప్రజల నుంచి సైతం నామినేషన్లు వస్తుంటాయి. నైపుణ్యం, అనుభవం, దేశానికి చేసిన సేవ ఆధారంగా హౌస్ ఆఫ్ లార్డ్స్‌కి ఎంపిక చేస్తారు. బ్రిటన్ హౌస్ ఆఫ్ లార్డ్స్ పని చట్టాలను రూపొందించడం, ప్రభుత్వాన్ని పర్యవేక్షించడం, తదితర అంశాలపై చర్చించడం వంటి విధులు నిర్వహిస్తుంది.

### తల్లికోసం విదేశం నుంచి తనయుడు రాక

జగిత్యాల,డిసెంబర్11(ప్రజాజ్యోతి): తల్లిని గెలిపించేందుకు ఓ కుమారుడు ఆస్ట్రేలియా నుంచి వచ్చి మరీ ఓటు వేశాడు. కరీంనగర్ జిల్లా కోరుట్ల మండలం సంగెం గ్రామంలో చీటి స్వరూప బిఆర్ఎస్ బలపరిచిన సర్పంచి అభ్యర్థిగా పోటీ చేశారు. ఆమె కుమారుడు ఆస్ట్రేలియాలో సాఫ్ట్‌వేర్ ఉద్యోగం చేస్తున్నాడు. తల్లిని సర్పంచిగా గెలిపించేందుకు ఈ నెల 4 న ఆస్ట్రేలియా నుంచి వచ్చి ప్రచారం చేపట్టి ఈరోజు ఓటు వేశారు. దీంతో గ్రామంలో ఆనందం వెల్లివిరిసింది.

Printed and Published by V. SRINIVAS REDDY on behalf of M/S SAI KRISHNA PUBLICATIONS Owned by M/S SAI KRISHNA PUBLICATIONS Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industrial Estate, IDA, Gandhinagar, Quthbullapur Mandal, Medchal-Malkajgiri Dist, Telangana. Published at H.No. 1-2-79/4/A, Shanthi Nagar, Adilabad, Adilabad Dist, Telangana. Editor: V. SRINIVAS REDDY, RNI No. TELTEL/2008/24799, Ph No: 9440231967